జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శుక్రవారం 27 మార్చి 2026 | సంపుటి: 19 | సంచిక: 18 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , చైత్ర మాసము, తిథి: నవమి - 10:09:19 వరకు నక్షత్రంపునర్వసు - 15:24:46 వరకు కరణంకౌలవ - 10:09:19 వరకు, తైతిల - 21:26:00 వరకు పక్షంశుక్ల యోగంఅతిగణ్డ - 22:09:23 వరకు వారం

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## వినియోగదారులకు షాక్

### పెట్రో, డీజిల్ ధరలు పెంచిన నయారా

న్యూఢిల్లీ,మార్చి26(ప్రజాజ్యోతి): ప్రైవేటురంగ చమురు సంస్థ నయారా ఎనర్జీ వినియోగదారులకు షాకిచ్చింది. పెట్రోల్, డీజిల్ ధరలను పెంచేసింది. లీటరు పెట్రోల్‌పై రూ.5, డీజిల్‌పై రూ.3 చొప్పున పెంచింది. పెరిగిన ధరలు ఇప్పటికే అమల్లోకి వచ్చాయి. ఆయా రాష్ట్రాలు విధించే వ్యాట్ ఆధారంగా ఈ పెంపు మిగతా12లో..

## నేడు రాష్ట్రాల సీఎంలతో ప్రధాని వీడియో కాన్ఫరెన్స్

### పశ్చిమాసియా పరిస్థితులపై రాష్ట్రాలకు వివరించే ఛాన్స్

న్యూఢిల్లీ,మార్చి26(ప్రజాజ్యోతి): పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం మరింత అప్రమత్తమయ్యింది. మిగతా 2లో..

# గత ప్రభుత్వం బకాయిలు కడుతున్నాం

- ఆరోగ్యశ్రీ కింద 600కోట్ల బకాయిలు పెట్టివెళ్లారు
- ఇప్పటివరకు రూ.2,408 కోట్ల బిల్లులు చెల్లించాం
- విద్య, వైద్యానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నాం
- సీఎంఆర్ఎఫ్ నిధులను దుర్వినియోగం చేశారు
- అన్ని బాగోతాలు త్వరలో బయటపెట్టబోతున్నాం
- అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు



హైదరాబాద్,మార్చి26(ప్రజాజ్యోతి): గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పథకానికి రూ.600 కోట్లు బకాయిలు పెట్టి వెళ్తే తాము ప్రతినెలా రూ.89 కోట్లు ఖర్చు పెడుతున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. ఇప్పటివరకు రూ.2,408 కోట్ల బిల్లులు చెల్లించామని అసెంబ్లీ సాక్షిగా తెలిపారు. ఏడో రోజైన గురువారం అసెంబ్లీ సమావేశాల సందర్భంగా సభలో సీఎం రేవంత్ ప్రసంగించారు. ఆరోగ్య శ్రీ కింద ప్రభుత్వాసుపత్రులకు రూ.927 కోట్లు, ప్రైవేట్ ఆస్పత్రులకు రూ.1,480 కోట్లు చెల్లించామని చెప్పుకొచ్చారు. 27 నెలల్లో పేదల వైద్యం కోసం రూ.4,500 కోట్లు చెల్లించామని ఆయన వివరించారు. పేదలకు అన్యాయం జరుగుతోందని విపక్షాలు మిగతా 2లో..

## కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ ఫండ్స్ పెరగాలి

### ఇక్కడ పరిశ్రమలు ఉన్నవారు ఇక్కడే వెచ్చించేలా చూడాలి

- అవసరాలకు అనుగుణంగా ఎంఎంటీఎస్
- స్వీయ ఆదాయ వనరులు పెంచుకోవాలి
- స్టేషన్ల వద్దకు ఆర్టీసీ సర్వీసులు పొడిగించాలి
- శాసనమండలి హాల్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్షా సమావేశం

హైదరాబాద్,మార్చి26(ప్రజాజ్యోతి): తెలంగాణలో కంపెనీ లు,పరిశ్రమలు ఏర్పాటు చేసి సీఎస్ఆర్ ఫండ్స్ వేరే చోట ఖర్చు పెడతానంటే ఎలా అని సిఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. ఇప్పటి వరకు వచ్చిన సీఎస్ ఆర్ ఫండ్స్ మెరుగు గా లేవని అన్నారు. రాష్ట్రానికి మరిన్ని సీఎస్ఆర్ ఫండ్స్ రావాల్సిన అవసరం ఉందన్నారు. సీఎస్ఆర్ ఫండ్స్ మరిన్ని తెలంగాణ లో ఖర్చు పెట్టేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మిగతా 2లో..

## చిన్నారులకు నాణ్యమైన విద్య, పోషకాహారం

### ప్రముఖ ఆర్థికవేత్త కార్తీక్ మురళీధరన్‌తో రేవంత్ రెడ్డి

### సమగ్ర మానవాభివృద్ధి అంశంపై సమీక్ష

హైదరాబాద్, మార్చి26(ప్రజాజ్యోతి): రాష్ట్రంలోని ప్రతి చిన్నారికి నాణ్యమైన విద్య, పోషకాహారం అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి తో ప్రముఖ ఆర్థికవేత్త కార్తీక్ మురళీధరన్ గురువారం భేటీ అయ్యారు. రాష్ట్ర శాసనమండలి హాల్‌లో గురువారం జరిగిన సమావేశంలో పలు అంశాలపై వారు చర్చించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో 0–10 ఏళ్లలోపు మిగతా 2లో..

## ఏప్రిల్ 2నుంచి ఇంటిగ్రేటెడ్ భూభారతి

- ఒకే క్లిక్‌తో సమస్త భూ సమాచారం
- ప్రతి సర్వేనెంబర్‌కు భూధార్ నెంబర్
- 5 మండలాల్లో ప్రయోగాత్మకంగా అమలు
- సర్వే నుంచి రిజిస్ట్రేషన్ వరకు..
- అన్ని శాఖలు అంతా ఒకే గొడుగు కిందకు
- రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి



హైదరాబాద్,మార్చి26(ప్రజాజ్యోతి): తెలంగాణ భూపరిపాలనలో సరికొత్త శకం ఆరంభం కాబోతోందని గత ప్రభుత్వ హయాంలో ధరణి తెచ్చిన చిక్కుముడులను విప్పుతూ, రైతులకు అత్యంత పారదర్శకంగా, సులభతరమైన సేవలు అందించడమే లక్ష్యంగా కొత్తగా రూపొందించిన ఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టల్ ( ఇంటిగ్రేటెడ్ డిజిటల్ ల్యాండ్ రికార్డ్స్ మేనేజిమెంట్ సిస్టమ్) ను ఏప్రిల్ 2వ తేదీ నుంచి ఐదు మండలాల్లో ప్రయోగాత్మకంగా అమలు చేయనున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. గురువారం నాడు సచివాలయంలోని మిగతా 2లో..

## ఇరాన్‌కు మరో ఎదురుదెబ్బ

### ఇజ్రాయిల్ దాడిలో నేవీ చీఫ్ దుర్మరణం

- అబుదాబిపై ఇరాన్ మిస్సైల్ దాడి
- మిస్సైల్ శకలాలు తగిలి ఇద్దరు మృతి
- అందులో ఒకరు భారతీయుడిగా గుర్తింపు

టెహ్రాన్,మార్చి26(ప్రజాజ్యోతి): ఇజ్రాయెల్ దాడిలో ఇరాన్‌కు పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ నేవీ చీఫ్ అలీరెజా తంగ్సిరిని ప్రాణాలు కోల్పోయారు. ఈ మేరకు ఇజ్రాయెల్ ఓ ప్రకటన విడుదల చేసింది. ఇరాన్ తీర ప్రాంత నగరమైన బందర్ అబ్బాస్‌పై జరిపిన దాడుల్లో అలీరెజాతో పాటు మరికొందరు సీనియర్ నౌకాదళ కమాండర్లు మృతి చెందినట్టు ఇజ్రాయెల్ ప్రకటించింది. అయితే ఈ విషయంపై ఇరాన్ ఇప్పటివరకు ఎలాంటి ప్రకటనా చేయలేదు. 2018 నుంచి అలీరెజా ఐఆర్‌జీసీ నేవీ చీఫ్ పదవిలో మిగతా 12లో..



## మార్కాపురం వద్ద ఘోర బస్సు ప్రమాదం

- టిప్పర్‌ను ఢీకొని మంటల్లో బస్సు దగ్ధం
- ఘటనాస్థలంలో 13మంది ప్రయాణికుల మృతి
- ప్రమాదంలో మరో 28 మందికి తీవ్ర గాయాలు



మార్కాపురం,మార్చి26(ప్రజాజ్యోతి): మార్కాపురం జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. రాయవరం సమీపంలో పలకల క్వారీల వద్ద టిప్పర్‌ను ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొట్టింది. దీంతో బస్సుతో పాటు టిప్పర్‌లోనూ మంటలు చెలరేగాయి. ప్రమాదంలో బస్సులోని 13 మంది ప్రయాణికులు సజీవ దహనమయ్యారు. వారి మృతదేహాలను వెలికితీశారు. మరో 28 మందికి గాయాలయ్యాయి. ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ప్రమాదంతో బస్సు, టిప్పర్ పూర్తిగా దగ్ధమయ్యాయి. బస్సును హరికృష్ణ ట్రావెల్స్‌కు చెందినదిగా గుర్తించారు. గురువారం మిగతా 12లో..

## తెరుచుకున్న హర్మూజ్ జలసంధి

- సరుకు రవాణాకు ఇరాన్ అనుమతి
- ఇరాన్‌కు మరోమారు ట్రంప్ వార్నింగ్
- ఆలస్యం చేస్తే పరిస్థితులు మారిపోతాయి
- త్వరగా ఒప్పందానికి రావాలని హెచ్చరిక

టెహ్రాన్,మార్చి26(ప్రజాజ్యోతి): భారత్‌తో సహా మిత్ర దేశాలకు హర్మూజ్ జలసంధిని తెరుస్తున్నట్లు ఇరాన్ ప్రకటించింది. హోర్ముజ్ ద్వారా సరుకు రవాణా నౌకల రాకపోకలకు అనుమతి ఇచ్చినట్లు ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరఘ్చి ప్రకటించారు. మిగతా 12లో..

## భద్రాచలం అభివృద్ధికి రూ.586 కోట్ల నిధులు

- మొదటి దశలో రూ.351 కోట్లతో పనులు ప్రారంభం
- నేటు కళ్యాణోత్సవానికి హాజరవుతున్న సీఎం రేవంత్
- ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

భద్రాచలం,మార్చి26(ప్రజాజ్యోతి): శ్రీ రాముడు నడయాడిన భద్రాచలంలో శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయం అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి పెద్ద మనస్సుతో నిధులు మంజూరు చేశారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. మొదటి దశలో రూ.351 కోట్లతో చేపట్టే పనులకు తెలంగాణ సీఎం శంకుస్థాపన చేస్తారని తెలిపారు. మొత్తం రూ.586 కోట్లతో రామాలయంతో పాటు మిగతా 12లో..




# సంపాదకీయం

## ట్రంప్ మూర్ఖానికి ప్రపంచదేశాలు మూల్యం!

అమెరికా, ఇజ్రాయిల్ దేశాలు ఈ సంవత్సరపు అతిపెద్ద విలన్లుగా ప్రపంచంలో అవతరించారు. తమ యుద్ధ దాహానికి ప్రపంచాన్ని బలి తీసుకున్నారు. ఆయుధ సంపత్తి ఉందికదా అని ఇరాన్‌పై విచ్చలవిగిగా జరిపిన బాంబు దాడిలో ఇప్పటికే ఇరాన్ బాగా దెబ్బతింది. ఇరాన్ దాడుల్లో గల్ఫ్ దేశాలు కూడా దెబ్బిన్నాయి. ఈ క్రమంలో ఏం సాధించారో ట్రంప్ ప్రపంచానికి చెప్పాలి. గతంలో ఇరాక్‌లో ఇలాంటి దడి చేసి సద్దాం హెస్సేన్‌ను ఉరేశారు. ఇక్కడ ఖమేనీని చంపేశారు. వీరి యుద్దాలు ప్రపంచానికి సంకటంగా మారాయి. ట్రంప్ తీరుతో ప్రపంచం కొరివితో తలగోక్కున్నట్లుగా తయారయ్యింది. ఇరాన్‌ను లొంగదీసుకుంటానని ప్రగల్భాలు పలికిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్.. క్రమంగా వెనక్కి జారుకున్నారు. చర్చలు జరుగుతు న్నాయని, ఐదు రోజులపాటు యుద్దానికి విరామం ఇస్తున్నామని ప్రకటించారు. అయితే, ఇరాన్ మాత్రం.. యుద్ధం మొదలైనప్పటి నుంచీ ఇప్పటి వరకూ.. తమకూ అమెరికాకు మధ్య ఎటువంటి చర్చలు జరగలేదని, తాము చర్చలకు సిద్ధంగా లేమని స్పష్టం చేసింది. మీరు దాడులు మొదలు పెట్టి మీరే షరతులు పెడతారా అని నిలదీసింది. మేమూ షరతలు పెడతామని చెప్పింది. మొత్తమ్మీద, ట్రంప్ మాటలకు విశ్వసనీయత లేద ని, రోజుకో మాట మాట్లాడటమే ఆయన తీరని మరోసారి రుజువైంది. ఏదేమైనా.. ట్రంప్ వెనక్కి తగ్గటం మాత్రం కాదనలేని వాస్తవం. ట్రంప్ తీరుపై స్వదేశంలోనూ తీవ్ర వ్యతిరేకత వస్తోంది. ఇజ్రాయిల్ కోల్పోయిందేమీ లేదు క ఆనీ, అమెరికా భారీగా నష్టాన్ని మూటగట్టుకుంది. ఓ రకంగా చెప్పాలంటే యుద్దంలో ఇరాన్ గెలిచిందనే చెప్పాలి. ఇరాన్ మీద కయ్యానికి కాలు దువ్వినప్పుడు అమెరికా-ఇజ్రాయెల్ లకు ఓ స్పష్టమైన లక్ష్యం లేదు. ఖమేనీ సారథ్యంలోని ప్రభుత్వాన్ని పడగొడతామని ఒకసారి, ఇరాన్ అణ్వాయుధాలను తయారు చేయకుండా చూడటం అని మరోసారి, ఇరాన్ నుంచి అమెరికాకు ముప్పు పొంచి ఉందని, ఆ దేశాన్ని లొంగదీసుకుంటామని ఇంకోసారి.. ఇలా పూటకో మాట చెప్పారు ట్రంప్. మరోవైపు, తమ మీద రుద్దిన ఈ యుద్దాన్ని ఎదుర్కొని తమ దేశ సమగ్రతను కాపాడుకునే ఏకైక, స్పష్టమైన లక్ష్యంతో ఇరాన్ యుద్ధంలోకి దిగింది. అంతులేని యుద్దాలకు ముగింపు పలుకుతానని, అమెరికాను మళ్లీ గొప్ప దేశంగా మారుస్తానంటూ రెండోసారి అధికారంలోకి వచ్చిన ట్రంప్.. అమెరికాకు ఏ విధంగానూ అవసరం లేని యుద్ధం చేస్తున్నారన్న భావన అమెరికన్లలో వ్యాపించింది. తాము కట్టిన పన్నుల్ని నెతన్యాహూ కోసం ఎందుకు ఖర్చు చేస్తున్నారని వారు ప్రశ్నిస్తున్నారు. మరోవైపు, అమెరికాలో పెట్రోల్, డీజిల్ ధరలు ఇటీవలి కాలంలో ఎన్నడూ లేనంత పెరిగాయి. స్థిరచిత్తం లేని ట్రంప్ మాటలతో, చేతలతో అమెరికా అధ్యక్ష పదవి ఓ జోకులాగా తయారైంది. స్వయంగా ట్రంప్ మద్దతుదారులు కూడా ఈ యుద్దాన్ని సమర్థించటం లేదు. సర్వేల్లో ట్రంప్ ప్రజాదరణ రోజురోజుకీ దిగజారుతోంది. మరోవైపు, ఈ ఏడాది చివర్లో అమెరికా ప్రతినిధుల సభకు ఎన్నికలు జరగనున్నాయి. అధికారపక్షమైన రిపబ్లికన్ పార్టీకి పరిస్థితులు ఏమాత్రం సానుకూలంగా లేవన్న సంకేతాలు వెలువడుతున్నాయి. ఈ నేపథ్యంలోనే, తాజాగా వెనక్కి తగ్గారన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. వెనెజువెలాలో అధ్యక్షుడు మదురో అధికారిక నివాసంపై దాడి చేసి రాత్రికి రాత్రి కిడ్నాప్ చేసి అమెరికాకు తీసుకొచ్చిన ట్రంప్.. ఇరాన్ మీద కూడా అదే ఎ÷-లాన్ అమలు చేయాలని భావించారు. ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ రాజధాని టెహ్రాన్‌లో సైనిక, పౌర ఉన్నతాధికారులతో సమావేశమైన తరుణంలో వారి మీద అమెరికా, ఇజ్రాయెల్ అకస్మాత్తుగా బాంబులు కురిపించాయి. వారిని హత్య చేసి యుద్ధం ప్రారంభించాయి. ఖమేనీ హత్య తర్వాత.. అప్పటి వరకూ ఉన్న అంతర్గత విభేదాలు, ప్రభుత్వం మీద ఉన్న అసమ్మతిని కూడా పక్కనపెట్టి.. దేశ పరిరక్షణకు యావత్ ఇరాన్ ఒక్కటైంది. ఆ దేశంలోని ప్రతీ పట్టణంలో.. ఓవైపు క్షిపణులు, బాంబులు పడుతున్నా కూడా బెదరకుండా.. రోడ్ల మీదికి పెద్ద సంఖ్యలో వచ్చి ప్రభుత్వానికి మద్దతు ప్రకటిస్తూ ర్యాలీలు జరిపారు. ఇప్పటికీ ఇవి కొనసాగుతున్నాయి. ఇరాన్ బలాబలాలేమిటి అన్నది సమగ్రంగా సమీక్షించకుండానే ట్రంప్ ఈ యుద్ధంలోకి దిగారు. అమెరికా సైన్యాధికారులతో సంప్రదించలేదు. ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు నేతృత్వంలోని శక్తిమంతమైన యూదు లాబీ మాటలువిని ట్రంప్ యుద్ధం నిర్ణయం తీసుకున్నారని స్వయంగా అమెరికా ఉగ్రవాద నిరోధక విభాగం డైరెక్టర్ జో కెంట్ వెల్లడించి నిరసనగా పదవికి రాజీనామా చేశారు. గల్ఫ్ మొత్తానికి యుద్దాన్ని విస్తరిస్తుందని ట్రంప్, నెతన్యాహు ఊహించి ఉ ండరు. ఇక హొర్ముజ్ జలసంధిని అడ్డుకోవటం ద్వారా ఇరాన్ తన వద్ద ఉన్న బ్రహ్మాస్త్రాన్ని ప్రయోగించింది. దీంతో యుద్ధం ప్రభావం యావత్ ప్రపంచం మీద పడింది. దీనికి ట్రంప్ దూకుడే కారణం. ప్రపంచం యావత్తూ గ్యాస్, ఇంధనాల కొరతతో అల్లుడుతోంది. ఆయా దేవాల ఆర్థిక స్థితి దారుణంగా పడిపోయింది. ఇప్పట్లో ఈ నష్టాల నుంచి కోలుకోవడం ఎవరికైనా కష్టమే.

## చిన్నారులకు నాణ్యమైన విద్య, పోషకాహారం

మొదటిపేజీ తరువాయి..

పిల్లల్లో పోషకాహారం లోపం.. విద్యాభ్యాసన స్థాయి సామర్థ్యలోపాలకు సంబంధించి పలు నివేదికలను కార్తీక్ మురళీధరన్ సీఎం దృష్టిక తీసుకువచ్చారు. చిన్న వయస్సులో పోషకాహారం లోపంతో భవిష్యత్‌లో తలెత్తే ఆరోగ్య సమస్యలు.. ప్రాథమిక స్థాయిలో సరైన బోధన లభించకపోతే విద్యార్థి భావి జీవితంలో పడే మానసిక వేదనను ఆయన తెలియజేశారు. వాటిని అధిగమించడానికి తీసుకోవాల్సిన అంశాలను ఆయన సీఎంకు సూచించారు. ఆయా అంశాలపై తాము ఇప్పటికే ప్రత్యేక శ్రద్ధ పెట్టామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంతో పాటు అల్పాహారం పెట్టేందుకు బ్జడెట్ లో కేటాయింపులు చేసినట్లు వివరించారు. అంగన్‌వాడీల్లో కార్యకర్తలు, ఆయాలతో పాటు పోషకాహారం అందజేసేందుకు అదనంగా మరొకరిని నియమించాలని కార్తీక్ మురళీధరన్ సూచించారు. అంగన్‌వాడీల్లో పిల్లలకు పోషకాహారం అందజేసేందుకు పోషణ సఖి పేరుతో మరొకరిని నియమించేందుకు అవకాశం ఉందని అధికారులు తెలియజేశారు. కార్తీక్ మురళీధరన్ సూచించే అంశాలను కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ (క్యూర్) పరిధిలోని 29 స్కూల్ కాంప్లెక్స్‌ల పరిధిలో ప్రయోగాత్మకంగా అమలు చేసేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని సీఎం అధికారులకు సూచించారు.

కార్తీక్ మురళీధరన్‌తో సమన్వయం చేసుకొని ఈ అంశంపై ప్రత్యేక నివేదిక రూపొందించి సమర్పించాలని సీఎం అధికారులను ఆదేశించారు. సమీక్షలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ వి.శేషాద్రి, సీఎం కార్యదర్శి మాణిక్ రాజ్, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా, మహిళా, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, ప్రణాళిక శాఖ కార్యదర్శి డాక్టర్ గౌరవ్ ఉప్పల్, సెర్ప్ సీఈవో దివ్య, డిప్యూటీ సీఎం కార్యదర్శి కృష్ణభాస్కర్, మహిళా, శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ శ్రుతి ఓజా, పాఠశాల విద్యా శాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వం బకాయిలు కడుతున్నాం

మొదటిపేజీ తరువాయి..

అపోహలు సృష్టిస్తున్నాయని.. బీఆర్ఎస్ గత ప్రభుత్వంలో సీఎం రిలీఫ్ ఫండ్ ఎలా దుర్వినియోగం చేశారో అందరికీ తెలుసంటూ విమర్శించారు. ఎవరి పీఏలు సీఎం రిలీఫ్ ఫండ్ కాజేశారో కూడా తెలుసంటూ చురకలు అంటించారు. గత ప్రభుత్వంలో సీఎంఆర్ఎఫ్ నిధులను కొందరు తమ సొంత ఖాతాల్లో వేసుకున్నారని, దీనిపై విచారణ జరుగుతోందన్నారు. త్వరలోనే అన్నీ బయటకు వస్తాయని హెచ్చరించారు. తాము అధికారంలోకి వచ్చాక 27 నెలల్లో రూ.2,046 కోట్ల సీఎంఆర్ఎఫ్ కింద ఇచ్చామని పేర్కొన్నారు. గత ప్రభుత్వం అప్పుల భారాన్ని తమకు వారసత్వంగా ఇచ్చిందని, ఆ బకాయిలను తామే చెల్లిస్తున్నామని రేవంత్ రెడ్డి చెప్పారు. బీఆర్ఎస్ గత ప్రభుత్వం ఆరోగ్యశ్రీ కోసం నెలకు రూ.52 కోట్లు ఖర్చు చేస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం నెలకి రూ.89 కోట్లు ఖర్చు చేస్తోందని తెలిపారు. ఆరోగ్య శ్రీ ఇవ్వకపోవడం వల్ల చికిత్స చేయట్లేదు అనేది అపోహ మాత్రమే అన్నారు. ఇన్ని ఇబ్బందుల్లో కూడా ఆరోగ్య శ్రీ పథకాన్ని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచామని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. విద్యా, వైద్యం విషయంలో కోతలు ఉండవని సీఎం రేవంత్ మరోసారి తేల్చి చెప్పారు. కోతలు పెట్టాల్సి వస్తే వేరే కోతలు పెడతామని అన్నారు. టీచింగ్ కాలేజీల నిర్వహణ గ్రూప్-1 అధికారులకు అప్పగిస్తామని, ప్రతి కుటుంబానికి జీవిత బీమా అందించేందుకు కొత్త పథకం తీసుకు వస్తున్నట్లు సీఎం రేవంత్ తెలిపారు.విద్య, పేదల వైద్యం తమ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యాంశాలని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. వైద్యానికి నిధులు కేటాయించి రాష్ట్రాన్ని రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతామని చెప్పారు. తమ ప్రభుత్వ హయాంలో రూ.2,046 కోట్ల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశామని చెప్పారు. గతంలో ఈ చెక్కుల విషయంలో అవినీతి జరిగిందన్నారు. 27 నెలల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో పేదల వైద్యం కోసం రూ.4,500 కోట్లు చెల్లించామన్నారు. టీచింగ్ కాలేజీలకు రోగులు వెళ్లడం లేదని సీఎం అన్నారు. ఈ కాలేజీల నిర్వహణను గ్రూప్-1 అధికారులకు అప్పగిస్తామని చెప్పారు. ప్రతి కుటుంబానికి జీవిత బీమా అందించేందుకు కొత్త పథకం తీసుకొచ్చామని వివరించారు. విదేశాల్లో నిపుణులైన వైద్యుల సేవలను వినియోగించుకోవాలని ప్రభుత్వం ఆలోచిస్తోందన్నారు. గోషామహల్‌లో 30 ఎకరాల్లో రూ.3వేల కోట్లతో ఉస్మానియా ఆస్పత్రి నిర్మిస్తున్నామన్నారు. ఆ పనులు వేగంగా జరిగేందుకు చర్యలు తీసుకున్నామని వివరించారు. ప్రభుత్వానికి సలహాలు, సూచనలు ఇస్తే స్వీకరిస్తామన్నారు.

## కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటి ఫండ్స్ పెరగాలి

మొదటిపేజీ తరువాయి..

రాష్ట్రంలో సీఎస్ ఆర్ ఫండ్స్ ఎక్కువ ఖర్చు చేసిన వారిని గుర్తించి ప్రభుత్వం తరపున సత్కరించాలన్నారు. సీఎస్ ఆర్ ఫండ్స్ కోసం వెబ్సైట్ ఏర్పాటు చేయాలి..సీఎస్ఆర్ ఫండ్స్ ను పర్యవేక్షించడానికి



ఒక ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేయాలి..ఇతర రాష్ట్రాల్లో సీఎస్ఆర్ ఫండ్స్ కోసం అనుసరిస్తున్న విధానాలను అధ్యయనం చేయాలన్నారు. రాష్ట్రంలో ఉన్న సంస్థలు కనీసం 50 శాతం సీఎస్ఆర్ ఫండ్స్ కచ్చితం గా ఇక్కడే ఖర్చు పెట్టాలని, సీఎస్ఆర్ ఫండ్స్ కోసం ప్రత్యేక కార్యాలయం ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు,స్పెషల్ సీఎస్ సబ్యసాచి ఘోష్, సి ఎం ఓ ముఖ్యకార్యదర్శి శేషాద్రి,సిఎంఓ ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి,సిఎంఓ కార్యదర్శి మాణిక్ రాజ్ ,ఉన్నతాధికారులు హాజరయ్యారు. హైదరాబాద్ కోర్ అర్బన్ ఏరియాలో ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా ఎంఎంటీఎస్ సర్వీసులు ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. ఎంఎంటీఎస్‌లో ఏటికేడు ప్రయాణికుల తగ్గుముఖంపై ముఖ్యమంత్రి ఆరా తీశారు. ఎంఎంటీఎస్ సర్వీసులపై శాసనసమండలి హాల్‌లో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి గురువారం సమీక్ష నిర్వహించారు. కార్యాలయాల సమయాల్లో ఎంఎంటీఎస్‌ల సంఖ్య పెంచడంతో పాటు క్రమంతప్పకుండా సమయ పాలన పాటిస్తూ సర్వీసులు నడపాలని సీఎం ఆదేశించారు. ఎంఎంటీఎస్ స్టేషన్ల వద్దకు ఆర్టీసీ బస్సులు వెళ్లేందుకు అవకాశం లేకపోవడం, స్టేషన్లు లోపలికి ఉన్నందున అక్కడకు రాకపోకలు సాగించేందుకు వీలుగా మినీ బస్సులు నడిపే అంశాన్ని పరిశీలించాలని సీఎం ఆదేశించారు. ఎంఎంటీఎస్ స్టేషన్లలో ప్రయాణికులకు అవసరమైన అన్ని వసతులు ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. మెరుగైన వసతులు ఉన్నప్పుడే ప్రయాణికులు ఎంఎంటీఎస్ వైపు మొగ్గు చూపుతారని సీఎం తెలిపారు. స్వీయ ఆదాయ వనరులు పెంచుకునేందుకు ప్రయత్నించాలని అధికారులకు సీఎం సూచించారు. లాస్ట్ మైల్ కనెక్టివిటీ పెంపుతో పాటు ప్రయాణికుల సంఖ్య పెంపు.. వసతులు మెరుగుకు ఉన్న అవకాశాలపై అధ్యయనం చేసి నివేదిక సమర్పించాలని అధికారులను సీఎం ఆదేశించారు. సమీక్షలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, ఎంఏయూడీ స్పెషల్ సెక్రటరీ జయేష్ రంజన్, ఆర్ అండ్ బీ వికాస్ రాజ్, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, సీఎం కార్యదర్శి మాణిక్‌రాజ్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి.కర్ణన్, హెచ్‌యూఎంటీఏ ఎండీ జీవన్ బాబు, దక్షిణ మధ్య రైల్వే డీసీఎం చరణ్ నాయక్ పాల్గొన్నారు.

## ఏప్రిల్ 2నుంచి ఇంటిగ్రేటెడ్ భూభారతి

మొదటిపేజీ తరువాయి..

తన కార్యాలయంలో రెవెన్యూ, సర్వే, స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ , ఎన్ఐసి అధికారులతో మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి ఆలోచన మేరకు తెలంగాణ ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా భూపరిపాలన సేవలను మరింత వేగవంతంగా అందించడానికి రెవెన్యూ. స్టాంప్స్/ రిజిస్ట్రేషన్ , సర్వే విభాగాలను ఒకే గొడుగు కిందకు తెస్తూ భూభారతి పోర్టల్‌ను అభివృద్ధి చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి భూలావాదేవీ వివరాలు కనిపించేలా పారదర్శకంగా ఈ పోర్టల్‌ను రూపొందించినట్లు వెల్లడించారు. ఈ ఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టల్ ను నారాయణపేట జిల్లా కొస్గి, రంగారెడ్డి జిల్లా అమన్‌గల్, సంగారెడ్డి జిల్లా వట్‌పల్లి, ఖమ్మం జిల్లా కుసుమంచి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండలాల్లో వచ్చేనెల 2వ తేదీ నుంచి ప్రయోగాత్మకంగా అమలు చేస్తామని తెలిపారు. ఈ పైలట్ మండలాల్లో మెరిట్-డీమెరిట్ లను క్షుణ్ణంగా పరిశీలించి వాటికి అవసరమైన మార్పులు చేర్పులు చేసి రెండవ దశలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో అమలు చేస్తామని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామని అలాగే ధరణి పోర్టల్‌ను బంగాళాఖాతంలో కలిపి భూభారతి పోర్టల్‌ను కూడా తీసుకురావడం జరిగిందన్నారు. భూభారతి చట్టంలో పేర్కొన్నవిధంగా వ్?వసాయ భూములకు సంబంధించి క్రయ విక్రయదారులకు ఇబ్బంది లేకుండా రిజిస్ట్రేషన్ సమయంలో సర్వే మ్యాపును జతపరచే నిబంధనను ఈ ఐదు మండలాల్లో అమలు చేస్తున్నట్లు వెల్లడించారు.తద్వారా రాష్ట్రంలో భూవివాదాలకు పరిష్కారం లభిస్తుందన్నారు. ఈ ఐదు మండలాల్లో ప్రతి సర్వే నెంబరుకు ఆధార్ నెంబర్ మాదిరిగానే భూధార్ నెంబర్‌ను కూడా ఇస్తామని తెలిపారు. ఇప్పటికే ప్రయోగాత్మకంగా నక్షాలేని ఐదు గ్రామాల్లో రీసర్వే నిర్వహించి భూధార్ నెంబర్‌ను కేటాయించడం జరిగిందన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్నాకూడా ప్రజా కోణంలోనే ఉంటుందన్నారు. ఒక క్లిక్ తో రైతులకు సంబంధించిన భూముల పూర్తి సమాచారం లభించేలా చాలా సులువుగా, సులభతరంగా ఉండేలా ఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టల్‌ను రూపొందించామని ఆధార్ నెంబర్‌తో అనుసంధానమైన మొబైల్ నెంబర్ ద్వారా లాగిన్ అయిన వెంటనే కావలసిన సమాచారం లభిస్తుందన్నారు. అదేవిధంగా ఈ పోర్టల్‌లో ప్రధానంగా సమాచారం సేవలు, సర్వే సేవలు, కరెక్షన్ సేవలు, అప్పీల్ సేవలు, రిజిస్ట్రేషన్ సేవలతోపాటు సిటిజన్ డాష్ బోర్డు సేవలకు సంబంధించి మైల్యాండ్

పోర్ట్‌ఫోలియో, నాలా ఆర్డర్స్, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ వివరాలు, ఫీడ్‌బ్యాక్, సంబంధిత అధికారుల వివరాలు, ఆర్వోఆర్, భూధార్ నెంబర్, దరఖాస్తు వివరాలు, మ్యూటేషన్, ఈసీ, మార్కెట్ విలువ, విలేజ్ మ్యాప్, ప్రతి సర్వేనెంబర్‌కు మ్యాప్, ఆర్వోఆర్, గ్రామాల నక్షా, పాస్ బుక్ కరెక్షన్, వంటి పూర్తి సమాచారం, సేవలు లభించేలా మూడు విభాగాలను అనుసంధానం చేస్తూ భూభారతి పోర్టల్ ను పూర్తి స్దాయిలో ప్రజలకు చేరువ చేయబోతున్నామని తెలిపారు. రిజిస్ట్రేషన్, ఇతర భూసేవలకు సంబంధించి దరఖాస్తు చేసుకున్నప్పటి నుంచి ఆ పక్రియ పూర్తయ్యేవరకు ప్రతి స్టేజ్ లో దాని వివరాలను తెలియజేస్తూ ఎస్.ఎమ్.ఎస్ ద్వారా ఖాతాదారునికి సమాచారం కూడా అందుతుందన్నారు. ధరణి పోర్టల్‌లో 36 మాడ్యూల్స్ ఉండగా భూభారతి పోర్టల్‌లో ఒకే ఛాప్టర్ కింద తీసుకువచ్చామన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్, స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ ఐజీ రాజీవ్ గాంధీ హనుమంతు, ఎన్ఐసి అధికారులు పాల్గొన్నారు.

## వినియోగదారులకు షాక్

మొదటిపేజీ తరువాయి..

వర్తిస్తుంది. కొన్ని రాష్ట్రాల్లో ఈ పెంపు గరిష్ఠంగా రూ.5.30 వరకు ఉంటుంది. దేశవ్యాప్తంగా లక్షకు పైగా పెట్రోల్ పంపులు ఉండగా.. రష్యా చమురు సంస్థ అయిన రాస్‌నెఫ్ట్‌కు చెందిన నయారా ఎనర్జీ 6,967 పెట్రోల్ పంపులను ఆపరేట్ చేస్తోంది. అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధరలు పెరిగిన నేపథ్యంలో పెట్రోల్, డీజిల్ ధరలను సవరించినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. మరో ప్రముఖ ప్రైవేటురంగ చమురు సంస్థ రిలయన్స్-బీపీ మాత్రం పెట్రోల్, డీజిల్ ధరల్లో ఎలాంటి మార్పూ చేయలేదు. దేశవ్యాప్తంగా 2,185 ఔట్‌లెట్లను జియో-బీపీ నిర్వహిస్తోంది. సుమారు 90 శాతం మార్కెట్ వాటా కలిగిన ప్రభుత్వరంగ చమురు కంపెనీలైన ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ , బీపీసీఎల్, హెచ్‌పీసీఎల్ మాత్రం సాధారణ పెట్రోల్, డీజల్ ధరల్లో ఎలాంటి మార్పూ చేయలేదు. ప్రీమియం పెట్రోల్ ధరను మాత్రం రూ.2.30 మేరకు ఇటీవల సవరించాయి. ఇండస్ట్రియల్ డీజిల్‌ను లీటరుకు రూ.22 చొప్పున పెంచాయి.

## నేడు రాష్ట్రాల సీఎంలతో ప్రధాని వీడియో కాన్ఫరెన్స్

మొదటిపేజీ తరువాయి..

ఈ క్రమంలో అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో ప్రధాని మోదీ శుక్రవారం వర్చువల్‌గా సమావేశం కానున్నారు. శుక్రవారం సాయంత్రం 6.30గంటలకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వారితో మాట్లాడనున్న ఆయన.. పశ్చిమాసియాలో పరిస్థితులు, భారత్ అనుసరిస్తున్న విధానాలను వివరించనున్నట్లు సమాచారం. అదేవిధంగా ఆయా రాష్ట్రాల సన్నద్ధత, సహకారంపై చర్చించనున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. వచ్చే నెలలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న రాష్ట్రాల ముఖ్యమంత్రులు మాత్రం ఈ సమావేశానికి దూరంగా ఉండనున్నట్లు తెలిసింది. అయితే, ఆయా రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులతో కేబినెట్ సెక్రటరీ ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. ప్రధాని-సీఎంల వీడియో కాన్ఫరెన్స్‌లో తీసుకున్న వివరాలను సీఎస్‌లకు వెల్లడించి.. ఆయా రాష్ట్రాల్లో అమలు చేసేలా కేబినెట్ సెక్రటరీ సూచించనున్నట్లు సమాచారం. ఇటీవల పార్లమెంటు ఉభయసభల్లో మాట్లాడిన ప్రధాని మోదీ.. యుద్ధం వల్ల ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న సంక్లిష్ట పరిస్థితులు దీర్ఘకాలం కొనసాగే అవకాశాలు ఉన్నాయన్నారు. ఇది పరీక్షా సమయమేనని తెలిపారు. సంక్షోభం నుంచి బయటపడటంలో రాష్ట్రాలన్నీ కేంద్రంతో కలిసి టీమ్ ఇండియాలా పనిచేయాలని పిలుపునిచ్చారు.

## పద్దులపై చర్చలకు బదులు గొప్పలా?

### మిషన్ భగీరథ పేరుతో డబ్బు దుబారా
### దీనిపై ఎక్కడికైనా వెళ్లి పరిశీలిద్దామా
### సభలో బిఆర్ఎస్ సభ్యుల తీరుపై మండిపడ్డ భట్టి

హైదరాబాద్,మార్చి26(ప్రజాజ్యోతి): బీఆర్ఎస్ శాసనసభ్యులు పద్దులపై చర్చను పక్కనపెట్టి, గత పదేళ్ల కేసీఆర్ ప్రభుత్వ పాలన గురించి గొప్పలు చెప్పుకోవడమే లక్ష్యంగా మాట్లాడుతున్నారని డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క చురకలంటించారు.. ప్రజా సమస్యలపై చర్చించాల్సింది పోయి గత ప్రభుత్వం గొప్పలు చేసిందని చెప్పడానికి ప్రాధాన్యం ఇవ్వడం సిగ్గుచేటన్నారు. అసెంబ్లీలో మహిళా శిశు సంక్షేమం పంచాయతీరాజ్ పద్దులపై జరుగుతున్న చర్చ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడారు. పెళ్లయి బిడ్డ సంకలోకి వచ్చినా కల్యాణ లక్ష్మి చెక్కు అందలేదు' అని ఎమ్మెల్యే సునీత చేసిన వ్యాఖ్యలు వాస్తవమైతే, ఆ ఆలస్యానికి గల కారణాలను ప్రభుత్వం ఖచ్చితంగా పరిశీలిస్తుందన్నారు. సాధారణంగా కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీలో ప్రభుత్వం వైపు నుంచి ఎలాంటి జాప్యం జరగడం లేదు. ఒకవేళ ఎక్కడైనా ఆలస్యం జరిగితే అది ఎమ్మెల్యే సంతకం లేకపోవడం వల్లో, దరఖాస్తు చేయడంలో జాప్యం వల్లో లేదా సంబంధిత అధికారుల నిర్లక్ష్యం వల్లో జరిగి ఉండవచ్చు. దీనిపై పూర్తి వివరాలను సభ ముందు ఉంచుతాం అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం మిషన్ భగీరథ పథకాన్ని ప్రజలకు నీళ్లు ఇవ్వడం కోసం తెచ్చిందా? లేక పైపుల కంపెనీల ప్రయోజనం కోసం తెచ్చిందా అని అన్నారు. ఈ పథకం కోసం దాదాపు రూ. 40 వేల కోట్లకు పైగా నిధులు ఖర్చు చేసి, లక్షా 23 వేల కిలోమీటర్ల మేర పైపులు వేశామని లెక్కలు చెప్పారు. కానీ ఎక్కడో దూరం నుంచి నీళ్లు తెచ్చి, ఫిల్టర్ చేసి పంపిణీ చేసే విధానం క్షేత్రస్థాయిలో ఎక్కడా సక్రమంగా అమలు కాలేదన్నారు. తెలంగాణలోని ఏ జిల్లాలో కూడా మిషన్ భగీరథ సక్రమంగా పనిచేయడం లేదు. ఎక్కడ చూసినా పైపుల లీకేజీలు, పగిలిన పైపులతో నీరు వృథా అవుతోంది కానీ ప్రజలకు మాత్రం అందడం లేదన్నారు. ఖమ్మం జిల్లా కొణిజర్ల నుంచి ఎర్రుపాలెం వరకు వేసిన పైప్‌లైన్ ద్వారా సరిగ్గా నీరు అందిన పరిస్థితి లేదు. కేవలం లీకేజీలు, మరమ్మతులతోనే కాలం



గడుస్తోంది.

కొత్త పథకం పేరుతో స్థానిక నీటి వనరులను నిర్లక్ష్యం చేయడమే కాకుండా, అప్పటికే పనిచేస్తున్న పాత నీటి పథకాలకు తాళాలు వేసి ప్రజలను ఇబ్బందులకు గురిచేశారని మండిపడ్డారు. మిషన్ భగీరథ పనితీరుపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సిద్ధమైతే ఒక కమిటీ వేద్దాం. ఊరూరా తిరిగి నీటి పంపిణీ ఎలా జరుగుతుందో, క్షేత్రస్థాయి వాస్తవాలు ఏంటో ప్రత్యక్షంగా పరిశీలిద్దాం అన్నారు. ప్రతిపక్ష నేతలు సభను, ముఖ్యమంత్రిని మరియు మంత్రులను గౌరవించి మాట్లాడాలి. సభా మర్యాదలను పాటిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించడం అవసరం అని గుర్తు చేశారు.

# సరండి పాఠశాల దుస్థితి...





## సదుపాయాలు లేక చిన్నారుల అవస్థలు

**కొమురం భీం జిల్లా ప్రతినిధి మార్చి 26 ప్రజాజ్యోతి :** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం సరండి గ్రామపంచాయతీ పరిధిలోని ప్రాథమిక పాఠశాల ప్రస్తుతం కనీస మౌలిక సదుపాయాల కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చదువుకోవడానికి వెళ్లే చిన్నారులు సౌకర్యాల లేక నిత్యం కష్టాలను ఎదుర్కొంటూ ప్రభుత్వ పాఠశాల గ్రామీణ విద్యకు దూరం కావాల్సిన పరిస్థితి ఈ సమయంలో, ఇలాంటి దుస్థితి ఉండటం బాధాకరమని పలువురు అభిప్రాయపడుతున్నారు.పాఠశాల ఆవరణలో ప్రమాదపు ఓ నీటి గుంత పాఠశాలలో విద్యార్థులకు పెద్ద సమస్యగా మారింది. చిన్నపిల్లలు దాహంతో ఇబ్బందిపడుతూ కొన్నిసార్లు దూరం వెళ్లి నీరు తెచ్చుకోవాల్సి వస్తుందని తల్లిదండ్రులు చెబుతున్నారు. మరుగుదొడ్ల సౌకర్యం సరిగా లేకపోవడం వల్ల ముఖ్యంగా బాలికలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని, ఇది వారి విద్యపై కూడా ప్రభావం చూపుతోందని అంటున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో పిల్లలు పాఠశాలకు రావాలనే ఆసక్తి కోల్పోతున్నారని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాల ఆవరణలో నెలల తరబడి ఉన్న నీటి గుంత మరింత ప్రమాదాన్ని సృష్టిస్తోంది. చిన్నారులు ఆటల సమయంలో ఆ గుంతలో పడిపోతారేమో నన్న భయం తల్లిదండ్రులను వెంటాడుతోంది. ఎప్పుడైనా ప్రమాదం సంభవించే అవకాశం ఉన్నప్పటికీ, ఇప్పటివరకు ఎవరూ దానిని పూడ్చేందుకు ముందుకు రాకపోవడం బాధాకరమని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పిల్లల భద్రతను కాపాడాల్సిన పాఠశాల ప్రాంగణమే ప్రమాదకరంగా మారడం విచారకరం.పాఠశాలకు ప్రత్యేకంగా చేతిపంపు బోరింగ్ ఉందా లేదా అన్నది స్పష్టతా తెలియకపోవడం పరిస్థితి ఎంత నిర్లక్ష్యంగా ఉందో తెలియజేస్తోంది. ఉన్న సదుపాయాలు పనిచేయడం లేదా పూర్తిగా లేనట్టుగా ఉండటం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో విద్యార్థులు ఆరోగ్యపరమైన సమస్యలు ఎదుర్కొనే ప్రమాదం ఉందని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

**పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడి వ్యవహార శైలిపై సంతృప్తి వ్యక్తం చేసిన గ్రామస్తులు :** పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడి వ్యవహార శైలి వివాదాస్పదంగా మారింది. సమయపాలన పాటించడం లేదని, పాఠశాలకు ఆలస్యంగా రావడం లేదా కొన్ని సందర్భాల్లో గైర్హాజరవడం జరుగుతోందని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు స్థానికులు ప్రశ్నిస్తే సరైన సమాధానాలు ఇవ్వకుండా పొంతనలేని వివరణలు ఇస్తూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని చెబుతున్నారు. కొంతమంది పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దాల్సిన ఉపాధ్యాయుడే ఇలాంటి మాటలు మాట్లాడటం బాధాకరమని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఉపాధ్యాయుడు మారితేనే పాఠశాల పరిస్థితి మారుతుందని భావిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పాఠశాలలో తక్షణమే మౌలిక వసతులు కల్పించాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. మరుగుదొడ్లు, భద్రతా చర్యలు, శుభ్రత వంటి అంశాలను అత్యవసరంగా పరిష్కరించాలని కోరుతున్నారు. పాఠశాల ఆవరణలో ఉన్న నీటి గుంతను వెంటనే పూడ్చి పిల్లల భద్రతను కాపాడాలని సూచిస్తున్నారు.

అదేవిధంగ పాఠశాల నిర్వహణపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ప్రధాన ఉపాధ్యాయుడు సమయపాలన పాటించేలా కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థుల పట్ల సానుకూల వైఖరి కలిగి ఉండేలా మార్పు చెందాలని డిమాండ్ చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలలే పేద, మధ్యతరగతి కుటుంబాల పిల్లలకు ఆశ్రయం. అలాంటి పాఠశాలల్లో సదుపాయాల కొరత ఉంటే విద్యార్థుల భవిష్యత్తే ప్రమాదంలో పడుతుంది.

సరండి గ్రామంలోని ఈ పరిస్థితి అధికారులు కళ్లకు కట్టినట్టుగా కనిపిస్తున్నా, ఇప్పటికీ చర్యలు తీసుకోకపోవడం ప్రశ్నార్థకంగా మారింది. పిల్లలు మంచి విద్య పొందాలి కనీస సదుపాయాలు ఉండాలి భయపడకుండా పాఠశాలకు వెళ్లాలి అనే తల్లిదండ్రుల ఆశలు నెరవేరే రోజు ఎప్పుడో అని గ్రామస్థులు ఎదురు చూస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సరండి పాఠశాల పరిస్థితిని మెరుగుపరచాలని చిన్నారుల భవిష్యత్తును కాపాడాలని కోరిన స్థానికులు

## ఆసిఫాబాద్‌లో 99 రోజుల కార్యక్రమం ప్రత్యేక డ్రైవ్ నిర్వహణ

- 15వ వార్డులో మున్సిపల్ చైర్మన్ మెంగ్రే ఆకాష్‌కు ఘన సన్మానం
- కౌన్సిలర్ అబ్దుల్లా ఆధ్వర్యంలో శాలువాతో సత్కారం




**ఆసిఫాబాద్ టౌన్ మార్చి 26 ప్రజాజ్యోతి :** ఆసిఫాబాద్ పట్టణంలో మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డులో ప్రభుత్వం చేపట్టిన "99 రోజుల కార్యక్రమం"లో భాగంగా ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ఆసిఫాబాద్ మున్సిపాలిటీ చైర్మన్ శ్రీ మెంగ్రే ఆకాష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా 15వ వార్డు కౌన్సిలర్ శ్రీ అబ్దుల్లా గారు చైర్మన్ మెంగ్రే ఆకాష్ గారిని శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపాలిటీకి చెందిన ఇతర కౌన్సిలర్లు కూడా పాల్గొన్నారు. అలాగే ఆసిఫాబాద్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీ తారక్ బిన్ యహియ గారు, పార్టీ కార్యకర్తలు మరియు కాలనీ వాసులు ఈ ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమంలో పాల్గొని తమ మద్దతును తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన ఈ 99 రోజుల కార్యక్రమం ప్రజలకు చేరువ కావడంలో భాగంగా ఇలాంటి ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించడం అభినందనీయమని పాల్గొన్న వారు పేర్కొన్నారు

## వాంకిడి కేంద్రంలో ఉచిత ట్యూషన్‌తో విద్యార్థులకు గురుకుల సీట్లు




**ఆసిఫాబాద్ మార్చి 26 ప్రజా జ్యోతి :** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలోని వాంకిడి మండల కేంద్రంలోని జేత్వన్ బుద్ధ విహారంలో సమతా సైనిక్ దళ్ జిల్లా సంఘటకులు మార్షల్ దుర్గం సందీప్ ఆధ్వర్యంలో గత ఐదు నెలలుగా ఉచిత ట్యూషన్ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది. ఈ ఉచిత ట్యూషన్ ద్వారా గురుకుల 5వ తరగతి ప్రవేశ పరీక్షలకు 9 మంది విద్యార్థులకు శిక్షణ అందించగా, అందులో 6 మంది విద్యార్థులు గురుకుల పాఠశాలల్లో సీట్లు సాధించడం విశేషంగా నిలిచింది. సీట్లు సాధించిన విద్యార్థుల్లో రామ్‌టెంకి తపశ్వి (టూెఔ=నా రెబ్బెనా), ఉప్రే హర్షిణి, దుర్గం సహస్ర, చునార్కర్ వర్షిణి, వడై కార్తిక (ఎంఎజేపీ ఆసిఫాబాద్ పాఠశాలలు), బి గాడ్లీ (టూెఔ=జీజ ఆసిఫాబాద్) ఉన్నారు. ఈ సందర్భంగా మార్షల్ దుర్గం సందీప్ మాట్లాడుతూ, ప్రతి రోజు సాయంత్రం 6 గంటల నుంచి 7.30 గంటల వరకు ఉచితంగా ట్యూషన్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇందులో గురుకుల, నవోదయ కోచింగ్‌తో పాటు చదవడం, రాయడం, గణిత నైపుణ్యాలను విద్యార్థులకు అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు. విద్యార్థులు ఈ ఉచిత అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని విద్యలో ముందంజలో నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి సహకారం అందిస్తున్న అంబేద్కర్ యువజన సంఘం వాంకిడికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## జిల్లా సహకార కేంద్ర బ్యాంకు అభివృద్ధికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలి

- జిల్లా కలెక్టర్, బ్యాంకు పర్సన్ ఇంచార్జీ రాజర్షి షా




**ఆదిలాబాద్ బ్యూరో,మార్చి 26, (ప్రజా జ్యోతి) :** జిల్లా సహకార కేంద్ర బ్యాంకు అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలనీ జిల్లా కలెక్టర్, బ్యాంకు పర్సన్ ఇన్చార్జ్ రాజ ర్షిషా అన్నారు. గురువారం స్థానిక సినిమారోడ్ లోని జిల్లా సహకార కేంద్ర ప్రధాన కార్యా లయంలో 98వ మహాజన స భ కలెక్టర్ అధ్యక్షతన ఘనం గా నిర్వహించారు. ఈ సంద ర్భంగా బ్యాంకు ఆర్థిక స్థితిగతులు, బడ్జెట్ అంచనాలు, ఉ ద్యోగుల వేతన సవరణ ఒ ప్పందాలపై సుదీర్ఘంగా చర్చిం చారు. అనంతరం కలెక్టర్ మా ట్లాడుతూ, బ్యాంకు నిర్వహణ లో పారదర్శకతను పెంచేందు కు ఆధునిక సాంకేతికతను విని యోగించుకోవాలని అధి కారులకు సూచించారు. ము ఖ్యంగా బ్యాంకు వ్యయ ని యంత్రణ పై ప్రత్యేక దృష్టి సా రించాలని ఆదేశించారు. బ్యాంకు ఖర్చులను తగ్గించి, లాభాల బాటలో నడిపించేం దుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను దిశానిర్దేశం చేశారు. ప్యాక్స్ పరిధిలో రుణాల రికవరీ ఆ శించిన స్థాయిలో లేని చోట ప్రత్యేక శ్రద్ధ వహించాలని, రి కవరీ రేటును పెంచడం ద్వా రానే బ్యాంకు బలోపేతం అవు తుందని స్పష్టం చేశారు. ఉ మ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని రైతులకు పెట్టుబడి సాయం అందించడంలో డీసీసీబీ కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. సహకార సంఘాల బలోపేతం ద్వారానే గ్రామీణ ఆర్థిక వ్యవ స్థ పురోగతి సాధిస్తుందని వి వరించారు. నానో యూరియా స్టాక్ ను అధిక మొత్తంలో ని ల్వ ఉంచుకోవాలని సూచిం చారు. ఈ సమీక్షా సమావేశం లో సీఈఓ రవి కుమార్, జిఎం సూర్య ప్రకాష్, డిఆర్ ఓఎస్డి సింహచలం, సీనియర్ అధికా రులు, పిఏసిఎస్ పిఐసి చైర్మ న్ లు, నాబార్డ్, బ్యాంకు అధి కారులు, సిబ్బంది, తదితరు లు పాల్గొన్నారు.

## నేరడిగొండ కేజీబీవీలో వైద్య శిబిరం



**నేరడిగొండ, మార్చి 26 (ప్రజాజ్యోతి) :** మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో గురువారం విద్యార్థినులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. నేరడిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పిహెచ్‌సి) ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరంలో ఆర్‌బీఎస్‌కే మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్వప్న పాల్గొని విద్యార్థినులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ స్వప్న మాట్లాడుతూ విద్యార్థినులు చదువుతో పాటు ఆరోగ్యంపై కూడా శ్రద్ధ వహించాలని, పోషకాహారం తీసుకోవడం ద్వారా సీజనల్ వ్యాధుల నుండి రక్షణ పొందవచ్చని సూచించారు. అనంతరం విద్యార్థినులకు అవసరమైన మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ (హెచ్ ఈ ఓ) పవార్ రవీందర్, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ ఎల్. రాజీత, హెల్త్ సూపర్వైజర్ సంతోష్, ఫార్మసిస్ట్ ఓం ప్రకాష్, హాస్టల్ ఏఎన్ఎం నాగలక్ష్మి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## రామగుండం కమిషనరేట్‌లో

# ఇంధన కొరత లేదు

- అవసరానికి మించి నిల్వ చేయొద్దు
- సీపీ అంబర్ కిషోర్ ఝా




**మంచిర్యాల, మార్చి 27 (ప్రజా జ్యోతి) :** రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో పెట్రోల్, డీజిల్‌కు ఎలాంటి కొరత లేదని, సరిపడా ఇంధన నిల్వలు అందుబాటులో ఉన్నాయని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా స్పష్టం చేశారు. గురువారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన ఈ విషయాన్ని తెలిపారు. ఇటీవల సోషల్ మీడియాలో వస్తున్న వదంతుల కారణంగా ప్రజలు ఆందోళనకు గురై పెద్ద ఎత్తున పెట్రోల్ బంకుల వద్దకు చేరుతున్నారని ఆయన అ న్నారు. వాహనాల్లో ఫుల్ ట్యాంక్‌తో పాటు క్యాన్లు, వాటర్ టిన్‌లలో కూడా ఇంధనం నిల్వ చేసుకుంటున్నారని తెలిపారు. దీనివల్ల అనవసర రద్దీ ఏర్పడి, సరఫరా వ్యవస్థకు అంతరాయం కలుగుతున్నదన్నారు. కమిషనరేట్ పరిధిలోని అన్ని పెట్రోల్ బంకుల్లో తగినంత ఇంధన నిల్వలు ఉన్నాయని, సరఫరా నిరంతరంగా కొనసాగుతున్నదని సీపీ స్పష్టం చేశారు. ఎటువంటి కొరత పరిస్థితి లేదని మరోసారి హామీ ఇచ్చారు. ప్రజలు అవసరానికి మించి ఇంధనం నిల్వ చేయవద్దని, అలా చేయడం వల్ల ఇతరులకు ఇబ్బందులు కలుగుతాయని సూచించారు. సోషల్ మీడియాలో వచ్చే అసత్య ప్రచారాలను నమ్మకూడదని, నిర్ధారించని సమాచారాన్ని పంచుకోవద్దని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా, కమిషనరేట్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసులు అప్రమత్తంగా ఉన్నారని తెలిపారు. వదంతులు వ్యాప్తి చేయడం లేదా ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని సీపీ అంబర్ కిషోర్ ఝా హెచ్చరించారు.

## సింగరేణిలో యూనియన్ ఎన్నికలపై

# కేంద్ర కార్మిక శాఖ కీలక ఆదేశాలు

- సింగరేణిలో గుర్తింపు ఎన్నికలు జరిపే అంశంపై అడుగులు..?



**మంచిర్యాల, 26, మార్చి (ప్రజాజ్యోతి) :** సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్ సి సి ఎల్)లో ట్రేడ్ యూనియన్ ఎన్నికల నిర్వహణపై కేంద్ర కార్మిక & ఉపాధి మంత్రిత్వ శాఖ కీలకంగా స్పందించింది. డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ (సెంట్రల్) కార్యాలయం, విద్యానగర్ (ఎన్ఎస్ టి ఐ క్యాంపస్), హైదరాబాద్ నుంచి సింగరేణి యాజమాన్యానికి లేఖ జారీ చేసి, యూనియన్ ఎన్నికల ప్రక్రియపై స్పష్టమైన నివేదిక ఇవ్వాలని తాజాగా ఆదేశాలను జారీ చేయడం జరిగింది. ఈ లేఖను సింగరేణి సంస్థ డైరెక్టర్ (పర్సనల్, అడ్మినిస్ట్రేషన్ & వెల్ఫేర్) మరియు జనరల్ మేనేజర్ పర్సనల్ (ఐఆర్ & పీఎం), కార్పొ రేట్ కార్యాలయం, కొత్తగూడెంకు పంపించారు. లేఖలో పేర్కొన్న ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. సింగరేణి సంస్థలో పనిచేస్తున్న పలు ట్రేడ్ యూని యన్ల నుండి కేంద్ర కార్మిక శాఖకు ప్రాతినిధ్యాలు అందాయి. యూనియన్లు సింగరేణి సంస్థ లో ట్రేడ్ యూనియన్ ఎన్నికలను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశాయి. గడచిన ఎన్నికలు 27 డిసెంబర్ 2023న నిర్వహించబడినట్లు గుర్తు చేశారు. ప్రాతి నిధ్యాలు సమర్పించిన యూనియన్లలో ఏపీ సింగరేణి మైనర్స్ అండ్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్, గోదావరి లోయ బొగ్గు గని కార్మిక యూనియన్, శ్రామిక శక్తి గోదావరిలోయ బొగ్గుగని కార్మిక సంగం, తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సం గం ఉన్నాయి. ఈ యూనియన్లు మరో ముఖ్యమైన అంశాన్ని కూడా లేఖలో ప్రస్తావించాయి. కొత్త ఎన్నికలు పూర్తయ్యే వరకు ఉద్యోగులను ప్రభావితం చేసే విధాన నిర్ణయాలను జబీసీఐ ప్రతినిధి యూనియన్ల సమ్మతితో మాత్రమే చర్చించి ఖరారు చేయాలని కోరాయి. అదేవిధంగా, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) అధ్యక్షుడు కూడా



ప్రత్యేక ప్రాతినిధ్యం సమర్పించి, 27 డిసెంబర్ 2023న జరిగిన ఎన్నికల నుంచి రెండేళ్లలోపు యూనియన్ ఎన్నికలు నిర్వహించాలని కోరారు. ఇలా వివిధ అన్ని యూనియన్ల నుంచి వచ్చిన ప్రాతినిధ్యాల ప్రతులను సింగరేణి యాజమాన్యానికి పంపిన డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ (సెంట్రల్) బిస్వ భూషణ్ ప్రూస్తి, ఈ అంశంపై సంస్థ తమ స్పష్టమైన అభిప్రాయాలను 10 రోజులలోపు కార్యాలయానికి తెలియజేయాలని సూచించారు. తాజాగా లేఖ రాశారు. ఈ లేఖ ప్రతులను సంబంధిత యూనియన్ల జనరల్ సెక్రటరీలు, రాష్ట్ర అధ్యక్షులకు కూడా పంపినట్లు సమాచారం.

## గురుకులాల్లో సీటు సంపాదించిన మన్నూర్ ఎంపీ పీఎస్ ఎస్సీ కాలనీ విద్యార్థినిలు






**గుడి హత్నూర్, మార్చి 26, (ప్రజా జ్యోతి) :** ఆదిలాబాద్ జిల్లా గుడి హ త్నూర్ మండల పరిధిలోని మన్నూరు ప్రాథమిక పాఠశాల ఎస్సీ కాలనీ విద్యార్థి నీలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ని ర్వహించిన తెలంగాణ గురు కుల పాఠశాలల్లో ప్రవేశాలకు -- 2026 కామన్ ఎంట్రన్స్ టెస్ట్‌లో అద్భుత విజయాన్ని సాధించారు. పాఠశాల నుండి ప రీక్షకు హాజరైన 4 విద్యార్థులలో 4 గురికీ గురుకులంలో మొదటి విడతలోనే సీట్లు రా వడంపాఠశాలకు, గ్రామానికి గర్వకారణంగా నిలిచింది. గురుకుల పాఠశాలల్లో సీటు సాధించిన విదార్థినీలు గజ్జెల స్నేహిత, సూర్యవంశీ, దిశ, నమిలేటి సాద్విక, ఆవునూరి శాలినిలు ఈ విజయానికి వి ద్యార్థుల పట్టుదలతో పాటు పాఠశాల ఉపాధ్యాయులని రంతర మార్గనిర్దేశం కారణ మని పేర్కొన్నారు. ముఖ్యంగా పాఠశాల ప్రధానోపాధ్యా యులు ఎన్.చంద్రమణి ఆధ్వ ర్యంలో సహోపాధ్యాయులు ఎస్.శరత్ కుమార్, బి.గీతా, శిరీషలు విద్యార్థుల పై ప్రత్యే క శ్రద్ధ చూపి, పరీక్షకు సమ గ్రంగా సిద్ధం చేయడంలో అం కితభావంతో పనిచేశారు.ఈ సందర్భంగా విద్యార్థుల తల్లి దండ్రులు సూర్యవంశీ వినోద్ కుమార్, గజ్జల వెంకటేష్, నమ్లేటి కిరణ్ కుమార్, అవు నూరి శివాజీలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపా ధ్యాయులను కలిసి ధన్యావా దాలు తెలిపారు.

ఈ విజయం పాఠశాల ప్రతిష్టను మరింత పెంచిందని గ్రామస్థులు పేర్కొన్నారు.

## గురుకుల ప్రవేశ పరీక్షలో శాన్విక ప్రతిభ



**నేరడిగొండ, మార్చి 26 (ప్రజాజ్యోతి) :** మండలంలోని కుమారి గ్రామానికి చెందిన ఆడెపు రవి-సంజన దంపతుల కుమార్తె శాన్విక ఇటీవల విడుదలైన గురుకుల ఎంట్రెన్స్ ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరిచింది. శాన్విక సాధించిన ఈ విజయం పట్ల గోల్డెన్ లీఫ్ ఇచ్చోడా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, రాథోడ్ అనిల్-మౌనిక ఉపాధ్యాయులు మరియు కుమారి గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం మరియు గ్రామ ప్రముఖులు శాన్విక ను ప్రత్యేకంగా అభినందించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు పట్టుదలతో చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. తన విజయంలో సహకరించిన తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు శాన్విక కృతజ్ఞతలు తెలిపింది.

# ప్రభుత్వ, ప్రైవేటు ఆశ్రమాలు

## బాలసదనాల పిల్లలకు వైద్య పరీక్షలు





**మంచిర్యాల, 26,మార్చి (ప్రజా జ్యోతి) :** మంచిర్యాల జిల్లాలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ఆరోగ్య కార్యక్రమంలో భాగంగా వైద్య ఆరోగ్యశాఖ, ఐసిడిఎస్ జిల్లా సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో ప్రభుత్వ, ప్రైవేటు ఆశ్రమాలు, బాలసదనాలలో ఉన్న పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ ఎస్. అనిత, జిల్లా సంక్షేమ అధికారి రఫియుద్దీన్, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నుంచి వచ్చిన చిన్నపిల్లల వైద్య నిపుణురాలు డాక్టర్ సాహితి పాల్గొన్నారు. మంచిర్యాల పురపాలక పరిధిలోని ఏకలవ్య ఆశ్రమం, బాలసదన్ ఆనంద్ కేంద్రాలలో పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన చికిత్సలు అందించారు. అలాగే ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ఆశ్రమ పాఠశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఆర్‌బీఎస్‌కే వైద్యుల ద్వారా సుమారు 12 వేల పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. వీటిలో కంటి సమస్యలతో బాధపడుతున్న 152 మంది పిల్లలకు కంటి అద్దాలు పంపిణీ చేయగా, మరో 382 మందికి ఇతర కంటి వ్యాధులను గుర్తించి చికిత్సలు అందించారు. అదేవిధంగా రక్తహీనత పరీక్షలు నిర్వహించి సుమారు 120 మంది పిల్లలను గుర్తించి వారికి తగు చికిత్సలు అందిస్తున్నారు. అసంక్రమణ వ్యాధుల నివారణకు ముందస్తు చర్యలు తీసుకుంటూ, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వైద్య శిబిరాల ద్వారా బాలసదనాలు, వృద్ధాప్య ఆశ్రమాలు, ఏకలవ్య ఫౌండేషన్ పరిధిలోని పిల్లలకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ అశోక్, ఆర్‌బీఎస్‌కే వైద్యులు డాక్టర్ రాము, డాక్టర్ రజిత, బాలసదనం అధికారి రంజిత, ఏకలవ్య ఫౌండేషన్ మేనేజర్ శ్రీనివాస్ గోపాల్ రావు, ఐసిడిఎస్ సత్తయ్య తదితరులు పాల్గొన్నారు. ఇక ఎండలు పెరుగుతున్న నేపథ్యంలో వడదెబ్బ నివారణపై జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మానసిక ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూ, టెలిమానస్ ద్వారా ఉచిత కౌన్సిలింగ్ కోసం 14416 టోల్ ఫ్రీ నంబర్ అందుబాటులో ఉందని తెలిపారు. జీవనశైలిలో మార్పుల ద్వారా వచ్చే వ్యాధులను నివారించేందుకు యోగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అలాగే క్షయ వ్యాధి నియంత్రణలో భాగంగా 14 సంవత్సరాల పైబడిన వారికి పరీక్షలు నిర్వహిస్తూ, వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటున్నారని పేర్కొన్నారు. "నేటి బాలలే రేపటి పౌరులు" అన్న దృష్టితో పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ, విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

# బస్ స్టాండ్ ఎదుట షెడ్ పనులపై అదనపు కలెక్టర్ దృష్టి

- పనుల వేగం పెంచాలని, పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆదేశాలు

మహబూబ్‌నగర్, మార్చి 26 ( ప్రజా జ్యోతి బ్యూరో ) మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని బస్ స్టాండ్‌కు ఎదురుగా కొనసాగుతున్న షెడ్ నిర్మాణ పనులను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్



మధుసూదన్ నాయక్ గురువారం ప్రత్యక్షంగా పరిశీలించారు. పనుల ప్రస్తుత స్థితిని సమీక్షిస్తూ, పనులు నిర్దిష్ట గడువులో పూర్తి అయ్యేలా వేగవంతం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. పనులు చేపట్టిన ప్రదేశంలో పరిశుభ్రతను కచ్చితంగా పాటించాలని, నిర్మాణ సామగ్రిని సక్రమంగా నిల్వ చేయాలని ఆయన ఆదేశించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని, భద్రతా ప్రమాణాలను ఖచ్చితంగా అమలు చేయాలని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా అధికారులు పనుల పురోగతిపై వివరాలు తెలియజేశారు.

# సదరం శిబిరం ఏర్పాట్లపై అదనపు కలెక్టర్ సమీక్ష

- వికలాంగుల సేవలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని సూచనలు

మహబూబ్‌నగర్, మార్చి 26 ( ప్రజా జ్యోతి బ్యూరో ) మహబూబ్ నగర్ ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో నిర్వహిస్తున్న సదరం శిబిరాన్ని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్



గురువారం సందర్శించారు. శిబిరంలో జరుగుతున్న ఏర్పాట్లను సమీక్షిస్తూ, సేవలు సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.
వికలాంగులకు అవసరమైన పరీక్షలు వేగవంతంగా నిర్వహించాలని, వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన సౌకర్యాలు కల్పించాలని సూచించారు. శిబిరానికి వచ్చే లబ్ధిదారులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించడం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని పేర్కొన్నారు.
ఈ సందర్భంగా అధికారులు శిబిరం నిర్వహణ, నమోదు ప్రక్రియ మరియు అందిస్తున్న సేవలపై వివరాలు తెలియజేశారు.

# మెప్మా కార్యక్రమాల పురోగతిపై సమీక్ష సమావేశం

- సమగ్ర అభివృద్ధికి సమన్వయం పెంచాలని అదనపు కలెక్టర్ సూచనలు

మహబూబ్‌నగర్, మార్చి 26 ( ప్రజా జ్యోతి బ్యూరో ) మహబూబ్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ హాల్లో గురువారం నిర్వహించిన సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ మెప్మా ద్వారా చేపట్టిన కార్యక్రమాలు మరియు వాటి సమగ్ర పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా పథకాల అమలు, లబ్ధిదారుల ఎంపిక, ఆర్థిక సహాయం వినియోగం వంటి అంశాలపై సమగ్రంగా చర్చించారు. కార్యక్రమాలు లక్ష్యాలకు



అనుగుణంగా ముందుకు సాగేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజలకు అందుతున్న సేవలను మరింత మెరుగుపరచాలని, పథకాల లబ్ధి నిజమైన అర్హులకు చేరేలా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో పీడీ, ఏఎంసీ, డీఎంసీ, కమ్యూనిటీ ఆర్గనైజర్లు మరియు అన్ని డివిజన్ రిసోర్స్ పర్సన్స్ పాల్గొన్నారు.

# ఆస్తి పన్ను బకాయిల చెల్లించని వారిపై చట్టపరమైన చర్యలు తప్పవు

మహబూబ్‌నగర్, మార్చి 26 ( ప్రజా జ్యోతి బ్యూరో ) మహబూబ్ నగర్ పట్టణంలో ఆస్తి పన్ను వసూళ్లపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ గురువారం ప్రత్యేక దృష్టి సారించారు. మున్సిపల్ కమిషనర్‌తో కలిసి అమర్ హాస్పిటల్ సహా పలు వాణిజ్య సంస్థల్లో ప్రత్యక్షంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పన్ను బకాయిల వివరాలను పరిశీలించిన ఆయన, బకాయిలను నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే చెల్లించాలని సంబంధిత యాజమాన్యాలకు స్పష్టమైన సూచనలు జారీ చేశారు. పన్నుల వసూళ్లు పట్టణాభివృద్ధికి



కీలకమని, ఆలస్యం చేసిన వారిపై అవసరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పన్నుల వసూళ్లలో పారదర్శకతతో పాటు కట్టుదిట్టమైన అమలు ఉండాలని అధికారులకు సూచించారు. ప్రజా సౌకర్యాల మెరుగుదలకు ఆదాయ వనరులను సమర్థవంతంగా వినియోగించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

# ప్రణాళికాబద్ధంగా చదివితేనే విజయాలు సాధ్యం:కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

ఇటిక్యాల మార్చి 26(ప్రజా జ్యోతి ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లా ఇటిక్యాల మండల కేంద్రంలో గురువారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ విస్తృతంగా పర్యటించి పలు ప్రభుత్వ కార్యాలయాలు,విద్యాసంస్థలు,ఆసుపత్రులను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల విద్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్,పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడారు.ప్రణాళికాబద్ధంగా చదివితేనే పబ్లిక్ పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించవచ్చని సూచించారు.ఇప్పటికే చదివిన పాఠ్యాంశాలను పునశ్చరణ చేయాలని,ప్రశ్నాపత్రం పూర్తిగా చదివి బాగా తెలిసిన ప్రశ్నలకు ముందుగా సమాధానాలు రాయాలని విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు.గురుకుల వంటగదిని పరిశీలించిన కలెక్టర్,విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం వడ్డించాలని ఆదేశించారు.వసతి గదుల్లో అపరిశుభ్రత గమనించి సిబ్బందిపై అసంతృప్తి వ్యక్తం చేశారు.భవనాలు,మరుగుదొడ్లు శుభ్రంగా ఉంచాలని, అవసరమైన మరమ్మతులు,పెయింటింగ్ పనులు చేపట్టాలని సూచించారు.
విద్యార్థుల సంక్షేమంలో నిర్లక్ష్యం సహించబోదని హెచ్చరించారు.అనంతరం తహసిల్దార్ కార్యాలయం,ఎంపీడీవో కార్యాలయాలను సందర్శించి ప్రజా సేవలపై సమీక్ష నిర్వహించారు.మీసేవ దరఖాస్తులను నిర్దిష్ట కాలంలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.కార్యాలయాల్లో పరిశుభ్రత పాటించాలని సూచించారు.ఇటిక్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్,రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు.గర్భిణీ స్త్రీలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, అవసరమైన పరీక్షలు,మందులు సమయానికి అందించాలని ఆదేశించారు.ఆసుపత్రి



పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి ఔషధ మొక్కలను పెంచాలని సూచించారు.చివరగా పంటల సర్వే పనుల పురోగతిపై అధికారులతో సమీక్షించి,ఖచ్చితమైన వివరాలు నమోదు చేయాలని,రైతులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

# ఎస్‌సి యాక్షన్ ప్లాన్ కింద స్వయం ఉపాధి పథకాలు ప్రారంభం

- ఎలక్ట్రిక్ వాహనాలు, సోలార్ యూనిట్లకు భారీ సబ్సిడీలు... ఏప్రిల్ 2 వరకు దరఖాస్తులకు అవకాశం

మహబూబ్‌నగర్, మార్చి 26 ( ప్రజా జ్యోతి బ్యూరో ) మహబూబ్ నగర్ జిల్లాలోని షెడ్యూల్డు కులాలకు చెందిన నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించి ఆర్థిక పురోగతిని పెంపొందించాలనే లక్ష్యంతో జిల్లా షెడ్యూల్డ్ కులాల సేవా సహకార అభివృద్ధి సంఘం లిమిటెడ్ ఆధ్వర్యంలో "ఎస్.సి. యాక్షన్ ప్లాన్ 2025-26" కింద పలు పథకాలు అమలు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్/చైర్మన్ వెల్లడించారు. ఈ పథకంలో భాగంగా రూ.1 లక్ష వరకు విలువ గల ఎలక్ట్రికల్ ద్విచక్ర వాహనాలకు 90 శాతం సబ్సిడీ, రూ.3 లక్షల విలువ గల త్రిచక్ర ఎలక్ట్రిక్ ఆటోలు (ప్యాసింజర్/గూడ్స్)కు 70 శాతం సబ్సిడీ అందించనున్నారు. అదేవిధంగా రూ.3 లక్షల నుండి రూ.7 లక్షల వరకు విలువ గల సోలార్ యూనివర్సల్ పంప్ కంట్రోల్ యూనిట్లు, వ్యవసాయ అనుబంధ, పశుసంవర్ధక, పట్టు పురుగుల పెంపకం, ఉద్యానవన, చిన్న నీటి పారుదల, విద్యుదీకరణ యూనిట్లకు రూ.5 లక్షల వరకు 60 శాతం సబ్సిడీ కల్పించనున్నారు. అభ్యర్థులు ఆన్లైన్ ద్వారా https://tgobmmsnew.cgg.gov.in పోర్టల్‌లో దరఖాస్తులు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఉపాధి హామీ పథకాల కోసం 21 నుండి 50 సంవత్సరాల మధ్య వయస్సు, భూసంబంధ/వ్యవసాయ మరియు ఇతర యూనిట్ల కోసం 21 నుండి 60 సంవత్సరాల మధ్య వయస్సు ఉండాలి. గ్రామీణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రూ.1.50 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో రూ.2 లక్షలు మించరాదు. దరఖాస్తుదారులు మీ-సేవ ద్వారా పొందిన కుల ధృవపత్రం, ఏడాది లోపు ఆదాయ ధృవపత్రం, ఆధార్ కార్డు, ఫుడ్ సెక్యూరిటీ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి. బీపీఎల్‌కు చెందిన అర్హులే దరఖాస్తు చేసుకోవచ్చని స్పష్టం చేశారు. ఆన్లైన్ దరఖాస్తుల నమోదు ప్రక్రియ మార్చి 26 నుండి ఏప్రిల్ 2 వరకు కొనసాగుతుందని, దరఖాస్తు చేసిన వారు అవసరమైన పత్రాల జిరాక్స్ కాపీలను ఎస్.సి. కార్పొరేషన్ కార్యాలయం, సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం, మహబూబ్ నగర్‌లో సమర్పించాలని సూచించారు. ఇతర వివరాల కోసం 9849905996 నంబర్‌ను సంప్రదించవచ్చని తెలిపారు.

# విద్యార్థిని పై లైంగిక దాడికి పాల్పడ్డ స్వామి అనే ఉపాధ్యాయుడు ను సస్పెండ్ చేయాలి. నిద్రలో జిల్లా ఉన్నత విద్యాశాఖ అధికారులు ?

PDSU మాజీ జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎస్. సాయికుమార్

నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి మార్చ్ 26 (ప్రజా జ్యోతి)
విద్యార్థిని పై లైంగిక దాడికి పాల్పడ్డ స్వామి అనే ఉపాధ్యాయుడు ను వెంటనే సస్పెండ్ చేయాలని పిడిఎస్ యు మాజీ జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎస్. సాయికుమార్ అన్నారు.
నారాయణపేట జిల్లా, మద్దూర్ మండలంలోని మోమినాపూర్ ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో తెలుగు ఉపాధ్యాయుడైనటువంటి స్వామి అనే టీచర్ తన కూతురు లాంటి విద్యార్థి తో అసభ్యకరంగా ప్రవర్తించడం అనేది సమాజం సిగ్గుతో తలదించుకోవాల్సిన పరిస్థితి. పాఠశాల తరగతులల్లో విద్య బుద్ధులు నేర్పించాల్సిన టీచర్స్ అమ్మాయిలపై వేధింపులకు, అగైత్యాలకు పాలపడడం అనేది ఉపాధ్యాయ వృత్తికే సిగ్గుచేటు. ఇంత జరుగుతున్న నారాయణపేట జిల్లా విద్యాశాఖ అధికారులు నిద్ర లో ఉండడం రాజకీయా నాయకులు చెప్పినట్టు నడుచుకోవడం సిగ్గుచేటు సమాజంలో అడుగడుగునా ఏదో ఒకరకంగా ఆడపిల్లలు హింసకు గురై ప్రాణాలు కోల్పోతున్న పరిస్థితి ఉన్నది. ఇట్లాంటి పరిస్థితుల్లో విద్య బుద్ధులతో పాటు సమాజంపై




అవగాహన కల్పించాల్సినటువంటి ఉపాధ్యాయుడు ఇలాంటి దుర్మార్గున్ని వెంటనే విధులనుండి సస్పెండ్ చేయాలి. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వాయిస్తున్న కానిస్టెన్సీలో విద్యార్థినిపై లైంగిక దాడికి పాల్పడిన టీచర్ ను కాపాడడానికి రాజకీయ నాయకులు ఇన్వాల్వ్మెంట్ తో 15 రోజుల కింద జరిగిన ఈ సంఘటన ఆలస్యంగా వెలుగులోకి రావడం అనేది జరిగింది. మండల జిల్లా విద్యాశాఖ అధికారుల దృష్టికి వచ్చిన నేటికీ తగు చర్యలు తీసుకోవడం లేదంటే విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యం కూడా స్పష్టంగా కనిపిస్తా ఉన్నది. విద్యార్థులకు తల్లిదండ్రుల తర్వాత తల్లిదండ్రులుగా విద్య ,బుద్ధులు , మంచి చెడులు నేర్పి సమాజ మార్పుకు పునాదులేయాల్సిన ఉపాధ్యాయుడు స్వామి టీచర్ గారు ఈ దుర్మార్గానికి వడి కట్టడం సిగ్గుచేటు వెంటనే జిల్లా కలెక్టర్ గారు స్పందించి ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేయాలని, ఈ సంఘటనపై నిర్లక్ష్య పూరితంగా వ్యవహరించిన మండల, జిల్లా విద్యాశాఖ అధికారులైన ఎంఈఓ ,డిఈఓపై తగు చర్యలు తీసుకోవాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్ యు ) గా డిమాండ్ చేస్తున్నాం. లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేయబడతామని హెచ్చరించారు.

# కోఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ బడ్జెట్‌కు ఆమోదం

- రైతు సంఘాలు, మహిళా సమాఖ్యలకు రుణాలపై కీలక నిర్ణయాలు

మహబూబ్‌నగర్, మార్చి 26 ( ప్రజా జ్యోతి బ్యూరో ) తెలంగాణ రాష్ట్ర కోఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ లిమిటెడ్ సర్వ సభ్య సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. మహబూబ్ నగర్ జిల్లా నుండి జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ పర్సన్ ఇంచార్జిగా జిల్లా కలెక్టర్



ఖుష్బూ గుప్తా, సీఈఓ రవికాంత్ రెడ్డి కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి వర్చువల్ విధానం ద్వారా ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశానికి రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్ అధ్యక్షత వహించారు. ఉమ్మడి జిల్లాల కేంద్ర సహకార బ్యాంక్ పర్సన్ ఇంచార్జులు, సభ్యులతో కలిసి వివిధ అంశాలపై విస్తృతంగా చర్చించారు. సమావేశంలో తెలంగాణ రాష్ట్ర కోఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ బడ్జెట్‌కు ఆమోదం తెలుపుతూ, సిబ్బంది సర్వీస్ రూల్స్‌లో మార్పులు చేయాలని నిర్ణయించారు. అలాగే రైతు ఉత్పత్తి సంఘాల ఏర్పాటు, సహకార బ్యాంకుల ద్వారా ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమాల నిర్వహణ, మహిళా సంఘాలకు రుణాల ప్రోత్సాహం, డిపాజిట్ సేకరణ పెంపు వంటి అంశాలపై చర్చించి పలు సూచనలు చేశారు.

# జనగణన-2027ను కచ్చితంగా నిర్వహించాలి:అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ

గద్వాల మార్చి 26(ప్రజా జ్యోతి ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లా ఐడిఓసీ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో గురువారం నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ అధికారులకు జనగణన-2027పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,జనగణనకు సంబంధించిన నియమాలు, విధానాలను పూర్తిగా అవగాహన చేసుకుని క్షేత్రస్థాయిలో ఖచ్చితంగా అమలు చేయాలని




సూచించారు.జిల్లాలో రెండు దశల్లో నిర్వహించనున్న జనగణన ప్రక్రియను సమర్థవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు.మే 11 నుంచి ప్రారంభమయ్యే మొదటి దశలో హౌస్ లిస్టింగ్,హౌస్ ఎన్యూమరేషన్ ప్రక్రియ జూన్ 9 వరకు కొనసాగుతుందని తెలిపారు.రెండో దశ జనగణన 2027 ఫిబ్రవరి 9 నుంచి ప్రారంభమవుతుందని పేర్కొన్నారు.ఈసారి దేశంలో తొలిసారిగా డిజిటల్ విధానంలో జనగణన నిర్వహించనున్నట్లు,మొబైల్ యాప్‌లు,వెబ్ పోర్టల్‌ల ద్వారా డేటా సేకరణ జరుగుతుందని వివరించారు.మొదటి దశలో 33 ప్రశ్నల వివరాలను ఎన్యుమరేటర్లు ఇంటింటికి వెళ్లి సేకరించాలని,ఒక్కరినీ వదలకుండా,ఎలాంటి డూప్లికేషన్ లేకుండా ఖచ్చితమైన సమాచారాన్ని నమోదు చేయాలని ఆదేశించారు.మండల,మున్సిపల్ స్థాయిలో పనులకు సహకరించేందుకు ఛార్జ్ క్లర్క్‌లు,టెక్నికల్ అసిస్టెంట్‌లు తప్పనిసరిగా ఉండాలని సూచించారు.మార్చి 30, 31,ఏప్రిల్ 1 తేదీల్లో ఛార్జ్ క్లర్క్‌లు, టెక్నికల్ అసిస్టెంట్‌లకు క్షేత్రస్థాయి శిక్షణ నిర్వహించి జనగణన పనులకు సిద్ధం చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ డైరెక్టరేట్ స్టాటిస్టికల్ ఇన్వెస్టిగేటర్ సుల్తాన్ అలీ,జాయింట్ డైరెక్టర్ లాగర్,సీపీఓ పాపయ్య,ఛార్జ్ క్లర్క్‌లు, టెక్నికల్ అసిస్టెంట్‌లు తదితరులు పాల్గొన్నారు.

# అరైవ్ అలైవ్' ప్రోగ్రామ్.. రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమము నారాయణపేట రూరల్ ఎస్సై గాయత్రి

నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి మార్చ్ 26 (ప్రజా జ్యోతి)
నారాయణపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజాపూర్ లో నారాయణపేట రూరల్ ఎస్సై గాయత్రి అరైవ్ అలైవ్' ప్రోగ్రామ్.. రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమము తప్పనిసరిగా పెరగాలని సూచించారు. మద్యం సేవించి వాహనం నడపడం, రాంగ్‌సైడ్ డ్రైవింగ్, సిగ్నల్ జంపింగ్ వంటి నిర్లక్ష్యపు చర్యలే ఈ ప్రమాదాలకు ప్రధాన కారణాలని చెప్పారు. ట్రాఫిక్ నియమాలు పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలీసులు కట్టుబడి ఉన్నారని స్పష్టంచేశారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో, యువతలో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడమే కాకుండా, ట్రాఫిక్ నియమాలను పాటించాల్సిన అవసరాన్ని కూడా స్పష్టంగా తెలియజేశారు. విద్యార్థులకు వ్యాసరచన పోటీలను





నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో రూరల్ ఎస్సై గాయత్రి మాట్లాడుతూఅరైవ్ అలైవ్' రోడ్డు ప్రమాదాల నివారణ కార్యక్రమం నిర్వహించారు. అరైవ్ అలైవ్' కార్యక్రమం రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంగా తీసుకున్న ముఖ్యమైన చర్యగా పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాలతో కుటుంబాలు దెబ్బతింటున్నాయని, ప్రతిరోజూ జరుగుతున్న ప్రమాదాలను గుర్తుపెట్టుకొని ప్రజల్లో భద్రతపై అవగాహన వర్షాలు, ఎండలు, విపత్తులు.. ఏ పరిస్థితుల్లోనైనా పోలీసులు ప్రజల కోసం అంకిత భావంతో పనిచేస్తున్నారని గుర్తుచేశారు. పడినచోట ప్రమాదాన్ని చూసిన వెంటనే సహాయం చేసే వారికి పోలీసులు గౌరవం అందిస్తున్నారని, ప్రజా సహకారం రోడ్డు భద్రతలో కీలకమని తెలిపారు. 'అర్రివ్ అలైవ్' కార్యక్రమాన్ని ప్రతి ఇంటికి, ప్రతి వ్యక్తికి చేరవేసి ప్రమాదరహిత జిల్లాగా నిర్మించేందుకు నిర్వహించడం జరిగింది ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులను ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు భారతి. పాఠశాల సిబ్బంది హెచ్ భాను ప్రకాష్ లక్ష్మణ్ మధుసూదన్ నర్సింలు హెడ్ కానిస్టేబుల్ వెంకటేష్ పోలీస్ కానిస్టేబుల్స్ స్వాతి రాజు ఆనంద్ సాయికుమార్ మరియు మరో విద్యార్థులు పాల్గొన్నారు

# మానసిక వైకల్యం గల వ్యక్తులపట్ల గౌరవంగా మెలగాలి

నాగర్ కర్నూల్ : మార్చ్ 26 (ప్రజా జ్యోతి) రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్ ఆదేశాలమేరకు గురువారం నాగర్ కర్నూల్ పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాల యందు నిర్వహించిన నాల్సా లీగల్ సర్వీసెస్ పర్సన్స్ విత్ మెంటల్ ఇల్నెస్ అండ్ పర్సన్స్ విత్ ఇంటలెక్చువల్ డిజబులిటీస్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ శ్రీరామ్ ఆర్య హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానసిక వైఫల్యం చెందిన వ్యక్తులపట్ల సహృద్భావంతో మెలిగి వారికి అన్ని రకాలుగా సహాయపడాలి అన్నారు.మన భారతదేశంలో వికలాంగుల హక్కుల చట్టం 2016 ను భారత పార్లమెంట్ ఆమోదించి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చట్టంలోని
అన్ని హక్కులను అమలు చేయడం వారి యొక్క బాధ్యత అని అన్నారు.వ్యక్తిగత హోదా,గౌరవం, స్వేచ్ఛ సొంత నిర్ణయాలు కల్పించడానికి ఎలాంటి వివక్ష చూపరాదని వ్యక్తులలో ఉండే తేడాలను వైకల్యాన్ని మనుషుల మధ్య ఉన్న తేడాను మానవతాపరంగా ఉండే వైవిధ్యంలో భాగంగా చూసి అంగీకరించి గౌరవించాలన్నారు.వైకల్యం గల వ్యక్తులను హింసించిన,క్రూరంగా ప్రవర్తించిన, అసహ్యంగా మాట్లాడిన,అగౌరవపరిచిన వారికి జైలు శిక్ష ఉంటుందన్నారు.ప్రకృతి వైపరీత్యాల నుండి అనుకోని ప్రమాదాల నుండి వైకల్యం గల వ్యక్తులకు ఇతర వ్యక్తులతో సమానంగా రక్షణ, భద్రత కల్పించాలని అన్నారు.వారికి ఓటు హక్కు ఉంటుంది సంతాన ఉత్పత్తి కుటుంబ నియంత్రణ విషయంలో తగిన సమాచారంపై, అవగాహన కల్పించాలని వికలాంగులు తమ సమస్యలపై ఉచిత టోల్ ఫ్రీ నెంబర్ 14416 కు ఫోన్ చేసి సహాయం పొందాలని,మరే ఇతర సమస్యలు, సందేహాలు ఉన్నా న్యాయ సలహాలు సూచనల గురించి టోల్ ఫ్రీ నెంబర్ 15100 కు ఫోన్ చేసి సహాయం పొందాలని అన్నారు.ఈ కార్యక్రమంలో



పాఠశాల ప్రధానోపాధ్యాయుడు,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ప్రణాళికబద్ధంగా చదివితే లక్ష్యాన్ని చేరుకోవచ్చు

- వీసీ ఆచార్య వెలుదండ నిత్యానందరావు
- పీఠాధిపతి డాక్టర్ గడ్డం వెంకన్న అధ్యక్షతన సమావేశం




**హనుమకొండ, మార్చి 26 (ప్రజా జ్యోతి) :** విద్యార్థులు ప్రణాళికబద్ధంగా చదివితే తమ లక్ష్యాలను సులభంగా చేరుకోవచ్చని ఆచార్య వెలుదండ నిత్యానందరావు పేర్కొన్నారు. అలాగే చరిత్రను భవిష్యత్ తరాలకు అందించేందుకు విషయసేకరణ చేసి భద్రపరచాల్సిన అవసరం ఉందన్నారు.గురువారం హంటర్ రోడ్డులోని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం జానపద గిరిజన విజ్ఞానపీఠాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పీఠాధిపతి డాక్టర్ గడ్డం వెంకన్న అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ సమావేశంలో కె.యూ. బన్న అయిలయ్య (కాకతీయ విశ్వవిద్యాలయం విశ్రాంత ఆచార్యులు) కూడా పాల్గొన్నారు.వీసీ ఆచార్య నిత్యానందరావు మాట్లాడుతూ, గతంలో పీఠంలో నిర్వహించిన పరిశోధనలను డిజిటలైజేషన్ చేయడానికి తాను సహకరిస్తానని తెలిపారు. అలాగే ఈ విద్యాసంవత్సరానికి కొత్త కోర్సులను ప్రవేశపెట్టేందుకు సానుకూలంగా ఉన్నట్లు వెల్లడించారు.ఆచార్య బన్న అయిలయ్య మాట్లాడుతూ, పీఠంతో తన అనుబంధాన్ని వివరించి, విద్యార్థులకు భాషా ప్రావీణ్యం మరియు సాహిత్యంపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు.పీఠాధిపతి డాక్టర్ గడ్డం వెంకన్న మాట్లాడుతూ, వీసీ నిత్యానందరావు విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా సదుపాయాలు కల్పిస్తున్నారని, మరిన్ని కొత్త కోర్సులను ప్రారంభించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది, పరిశోధకులు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పరకాల బార్ అసోసియేషన్ ఎన్నికలు

- అధ్యక్షుడిగా కూకట్ల శ్రీనివాస్,
- ప్రధాన కార్యదర్శిగా పెద్దబోయిన వేణు



**పరకాల, మార్చి 26, (ప్రజా జ్యోతి) :** పరకాలలో న్యాయవాదుల బార్ అసోసియేషన్ ఎన్నికలు కోర్టు ప్రాంగణంలో శుక్రవారం నిర్వహించబడ్డాయి. ఈ ఎన్నికల్లో అధ్యక్ష పదవికి పోటీ చేసిన అడ్వకేట్ కూకట్ల శ్రీనివాస్, ప్రత్యర్థి మెరుగు శ్రీనివాస్ పై విజయం సాధించారు. ప్రధాన కార్యదర్శిగా అడ్వకేట్ పెద్దబోయిన వేణు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ప్రస్తుత బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పెండెల భద్రయ్య , జనరల్ సెక్రటరీ మేకల శ్రావణ్ కుమార్, అడ్వకేట్లు జి. జగదీశ్వర్, వి. చంద్రమౌళి, లక్కం శంకర్, పి. వెంకటరమణ, డి. రమేష్, జి. రాహుల్ విక్రమ్, సుజయ్ రణదేవ్, తడక సురేష్, పవన్ కళ్యాణ్, డి. సాయి కుమార్ తదితరులు నూతనంగా ఎన్నికైన వారికి శుభాకాంక్షలు తెలిపారు.

## కల్యాణోత్సవం.. కక్షల వేదికగా మారిందా..?

- సంప్రదాయం పేరిట రాజకీయాలు జరుగుతున్నాయా..?
- పూజారి ప్రాణం తీసేంత ఒత్తిడి ఎవరిది..?



**పర్వతగిరి, మార్చి 26 (ప్రజాజ్యోతి) :** వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని ఏనుగల్లు గ్రామంలో శ్రీరామనవమి సీతారాముల కల్యాణోత్సవం చుట్టూ నెలకొన్న వివాదం ఇప్పుడు సామాన్య ఘర్షణ స్థాయిని దాటి, కక్షలు,రాజకీయాల ముసుగులో ముదురుతోందా అన్న అనుమానాలకు తావిస్తోంది. మూడు దశాబ్దాలుగా కొనసాగుతున్న సంప్రదాయాన్ని ఒక్కసారిగా మార్చే ప్రయత్నం వెనుక అసలు ఉద్దేశ్యం ఏమిటన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. గుట్టపై జరుగుతున్న కల్యాణోత్సవాన్ని గ్రామంలోకి మార్చడం, అదే సమయంలో పాత పూజారిని పక్కన పెట్టి కొత్త పూజారిని రంగంలోకి దించడం యాదృచ్ఛికమా? లేక పథకం ప్రకారమా? అన్నది గ్రామంలో చర్చనీయాంశంగా మారింది. "సౌకర్యం కోసం మార్పు" అని ఒక వర్గం చెబుతుండగా, "సంప్రదాయాన్ని బలి తీసుకున్న నిర్ణయం" అని మరో వర్గం మండిపడుతోంది. ఈ పరిణామాల మధ్యలోనే పూజారి వెంకటాచార్యులు మనస్తాపానికి గురై ఆత్మహత్యాయత్నానికి పాల్పడటం పరిస్థితి తీవ్రతను బహిర్గతం చేసింది. "ఒక నిర్ణయం... ఒక ప్రకటన... ఒక సోషల్ మీడియా పోస్టు... చివరకు ఒక ప్రాణం అంచున" అనేలా ఘటన మారింది. పూజారిని ముందస్తుగా సమాచారం ఇవ్వకుండా పక్కన పెట్టారా? గ్రామ సభ నిజంగా జరిగిందా? లేక పేరు మాత్రమేనా?ఉత్సవం పేరుతో ఆధిపత్య పోరు జరుగుతోందా? అని గ్రామంలో వినిపిస్తున్న ఆరోపణలు మరింత తీవ్రంగా ఉన్నాయి. ఇక సర్పంచ్ తొర్రి పద్మ మాత్రం ఈ ఆరోపణలను ఖండిస్తూ, గ్రామస్తుల సమక్షంలో తీసుకున్న నిర్ణయమేనని చెబుతున్నారు. దన్ మెట్టు ప్రాంతం పరిధి మార్పుతో వేదిక మార్పు అవసరమైందని వివరణ ఇచ్చారు. అయితే, గ్రామంలో మాత్రం ప్రశ్నలు తగ్గడం లేదు. ఒక పూజారి ప్రాణం పణంగా పెట్టేంత ఒత్తిడి ఎలా వచ్చింది? సంప్రదాయాన్ని కాపాడాలనే పేరుతో, వ్యక్తిగత విభేదాలు బయటపడుతున్నాయా? ఈ ఘటనతో ఏనుగల్లు గ్రామం రెండు వర్గాలుగా చీలిపోయిన పరిస్థితి కనిపిస్తోంది. పూజారి ఆరోగ్యం విషమంగా ఉండటంతో ఉద్రిక్తత మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయి. పరిస్థితి అదుపు తప్పకముందే ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని నిజానిజాలు బయటపెట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. కల్యాణోత్సవం ఆనందానికి ప్రతీక... కానీ ఏనుగల్లులో అది ఇప్పుడు వివాదానికి కేంద్రబిందువైంది.



## మరో స్వరం మూగబోయింది..
# దివికేగిన చుక్క అంజయ్య

- గుండెపోటుతో వ్యవసాయ బావి వద్ద కన్నుమూత
- ఒగ్గు కథ కళాసామ్రాట్ చుక్క సత్తయ్య కుమారుడు చుక్క అంజయ్య మృతి





**లింగాల గణపురం(జనగామ), మార్చి 26 (ప్రజాజ్యోతి) :** మరో స్వరం మూగబోయింది. ప్రఖ్యాతి గాంచిన ఒగ్గు కళాకారుడి గొంతు ఒక్కసారిగా ఆగిపోయింది. తెల్లారిన వెంటనే గుండెపోటు రూపంలో తన ఆశలపై నీళ్ళు జల్లుతూ బ్రతుకును చీకటిలోకి నెట్టింది. ఎన్నో కథలకు తనదైన రూపంలో జీవం పోసిన చౌదర్పల్లి సత్తయ్య మనలో ఇక లేరన్న వార్త జీర్ణించుకోలేని పరిస్థితి.. తన బంధువులను శోకసంద్రంలో ముంచింది. జనగామ జిల్లా లింగాల గణపురం మండలంలోని మాణిక్యపురం గ్రామానికి చెందిన ఒగ్గు కళాకారుడు పద్మశ్రీ అవార్డు గ్రహీత స్వర్గీయ చుక్క సత్తయ్య (చౌదర్పల్లి సత్తయ్య) పెద్ద కుమారుడు చుక్క అంజయ్య (చౌదర్పల్లి అంజయ్య) (55 )గురువారం వ్యవసాయ బావి వద్ద గుండె నొప్పితో కుప్పకూలిపోయాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు హుటాహుటిన ఆసుపత్రికి తరలించగా వైద్యులు మరణించాడని నిర్ధారించారు. మృతుడు అంజయ్యకు భార్య లక్ష్మి, ముగ్గురు కుమార్తెలు పిల్లల పేర్లు పెద్ద కుమార్తె బండిక కవిత, రెండవ కుమార్తె కృష్ణవేణి, మూడవ కుమార్తె సరిత ఉన్నారు. అంజయ్య తండ్రి చుక్క సత్తయ్య కళాబృందంలో కీలక పాత్ర పోషించేవాడు. అంజయ్య ఒగ్గు కథలు చెబుతూ జీవనం కొనసాగించేవాడని, తండ్రి సుక్క సత్తయ్య నుండి కలను అందిపిచ్చుకున్న అంజయ్య తండ్రి ఆశయాలను కొనసాగించాలనే సంకల్పంతో ఒగ్గుకలను పోషించారు. తండ్రి చుక్క సత్తయ్య దేశంలోనే ఒగ్గు కథను పరిచయం చేసిన వ్యక్తిగా పద్మశ్రీ అవార్డుతో పాటు ఎన్నో అవార్డులు, రివార్డులు అందుకున్న వ్యక్తిగా మారుమూల గ్రామంలో జన్మించి దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన వ్యక్తి కాగా, వారి అడుగుజాడల్లో వారి కుమారులు మేము ఒగ్గు కథ నే నమ్ముకుని జీవనం కొనసాగిస్తున్నామని అంజయ్య మృతి ఒగ్గు కథకు మా కుటుంబానికి తీరని లోటని చుక్క సత్తయ్య రెండవ కుమారుడు చుక్క శ్రీశైలం విలపించాడు చౌదరిపల్లి అంజయ్య (చుక్క) మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. చౌదరిపల్లి అంజయ్య పార్థిక దేవానికి స్టేషన్ ఘన్ పూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. చౌదరిపల్లి అంజయ్య మృతికి ప్రముఖులు, బంధువులు, తదితరులు ప్రగాఢ సానుభూతి తెలిపి నివాళులర్పించారు.

## రుద్రేశ్వర స్వామి దేవాలయంలో శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ బ్రహ్మోత్సవాలు

### సీతారామచంద్రులకు నాగవల్లి పత్రాలతో పూజ



**హనుమకొండ, మార్చి 26 (ప్రజా జ్యోతి) :** చారిత్రక రుద్రేశ్వర స్వామి వేయి స్తంభాల దేవాలయం లో శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ బ్రహ్మోత్సవాలు ఎనిమిదవ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా గురువారం ఉదయం నిత్యాన్నిక కార్యక్రమాలు నిర్వహించి, స్వామివారికి నాగవల్లి పత్రాలతో (తమలపాకులు) ప్రత్యేక పూజలు నిర్వహించారు.శ్రీరామ సేవకుడైన ఆంజనేయ స్వామి కు ఇష్టమైన నాగవల్లి పత్రాలతో మన్యసూక్త, పంచసూక్త విధానాలతో పూజలు చేశారు.అనంతరం శ్రీరామ అష్టోత్తరంతో స్వామివారిని అలంకరించి కళ్యాణ రామునిగా తీర్చిదిద్దారు. ధూప, దీప, నైవేద్యాలు సమర్పించి నీరాజనం, మంత్రపుష్పం అనంతరం భక్తులకు దర్శనం కల్పించారు.రేపు శుక్రవారం జరిగే శ్రీరామనవమి పురస్కరించుకొని స్వామివారి కళ్యాణోత్సవానికి ముందు ఎదుర్కోలు కార్యక్రమాన్ని భక్తుల కోలాహలాల మధ్య ఘనంగా నిర్వహించారు. "జై శ్రీరామ్" నినాదాలతో ఆలయం మార్మోగింది. యాగశాలలో నవగ్రహ, అష్టదిక్పాలక పూజలతో పాటు హయగ్రీవ మూలమంత్రంతో మహా సుదర్శన హోమం నిర్వహించారు. శ్రీరాముడు ధర్మానికి ప్రతీకగా నిలిచిన సత్పురుషుడని, ఆయన చరిత్ర భక్తులకు మార్గదర్శకమని పండితులు పేర్కొన్నారు.అలాగే రామ రక్షా స్తోత్రం మహిమను వివరించారు. ఈ స్తోత్రాన్ని నిత్యం పారాయణం చేస్తే దీర్ఘాయుష్షు, సుఖసంపదలు, విజయాలు లభిస్తాయని విశ్వాసం ఉందన్నారు.గురువారం పూజా కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు కల్యాణోత్సవ క్రతువు ప్రారంభమవుతుందని తెలిపారు. తొమ్మిది రోజులుగా కొనసాగుతున్న సుదర్శన హోమానికి పూర్ణాహుతి అనంతరం కళ్యాణోత్సవం నిర్వహించనున్నారు.కళ్యాణోత్సవంలో పాల్గొనదలచిన భక్తులు రూ.1116 చెల్లించి రసీదు పొందవచ్చని, వారికి తలంబ్రాలు, శేషవస్త్రాలు, ప్రసాదం అందజేయబడుతాయని ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డి. అనిల్ కుమార్ తెలిపారు.ఈరోజు వైదిక కార్యక్రమాలను ఆలయ ప్రధాన అర్చకులు గంగు ఉపేందర్ శర్మ నిర్వహించారు.

## నీరు--లింగ సమానత్వంపై విజ్ఞాన సదస్సు






**హసన్‌పర్తి, మార్చి 26(ప్రజాజ్యోతి) :** వరంగల్ కాకతీయ కిట్స్ లో విద్యుత్--విద్యుదీకరణ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ నీటి దినోత్సవాన్ని పురస్కరించుకొని "నీరు మరియు లింగం" అంశంపై విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఇంజినీర్ల సంస్థ వరంగల్ కేంద్రంతో సంయుక్తంగా నిర్వహించినట్లు కళాశాల ప్రధానాచార్యులు ఆచార్య కె.అశోక రెడ్డి తెలిపారు. సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన జాతీయ సాంకేతిక విద్యాసంస్థ వరంగల్ సివిల్ ఇంజినీరింగ్ విభాగానికి చెందిన ఆచార్య ఎన్.వి. ఉమామహేష్ మాట్లాడారు. నీరు, మహిళలు, లింగ సమానత్వం మధ్య ఉన్న అనుబంధాన్ని వివరించారు. సుస్థిర నీటి వినియోగం, సమగ్ర నది నిర్వహణ, సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధన అత్యవసరమని పేర్కొన్నారు. నీరు జీవనాధారమని, సమాజ ప్రయోజనం దృష్ట్యా నదులను శాస్త్రీయ పద్ధతుల్లో పరిరక్షించాల్సిన అవసరం ఉందన్నారు. సురక్షిత తాగునీటి ద్వారా సమాజానికి మేలు చేకూర్చుతూ, లింగ సమానత్వ సాధనకు నీటిని సాధనంగా మలచాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రధానాచార్యులు అధ్యక్ష ప్రసంగం చేశారు. విద్యార్థులు చర్చల్లో చురుకుగా పాల్గొని సందేహాలు నివృత్తి చేసుకోవడంతో కార్యక్రమం విజ్ఞానదాయకంగా సాగింది. కళాశాల యాజమాన్యం తరపున మాజీ రాజ్యసభ సభ్యుడు, కళాశాల అధ్యక్షుడు కెప్టెన్ వి.లక్ష్మీకాంతరావు, ఖజాంచి పి.నారాయణరెడ్డి, అదనపు కార్యదర్శి వొడితల సతీష్‌కుమార్ తదితరులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన విభాగాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో జాతీయ సాంకేతిక విద్యాసంస్థ ఆచార్యులు, ఇంజినీర్ల సంస్థ ప్రతినిధులు, విభాగాధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది, రెండువందల మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థుల రేపటి భవిష్యత్తు కోసం
# రెండు కీలక పథకాలు

### పోషకాహారంతో విద్యకు బలమైన పునాది



**ఏటూర్ నాగారం మార్చి 26 ప్రజా జ్యోతి :** విద్యార్థుల ఆరోగ్యం, చదువు సామర్థ్యాన్ని పెంపొందించడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం 2026-27 విద్యా సంవత్సరం నుంచి రెండు ముఖ్యమైన పోషకాహార పథకాలను ప్రవేశపెట్టేందుకు నిర్ణయం తీసుకుంది. నేటి బాలలే రేపటి భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడం జరుగుతుందనీ ఏటూరు నాగారం కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు చిటమట రఘు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొత్త గా విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని 2 గొప్ప పథకాలు ప్రవేశ పెట్టడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రీ-ప్రైమరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న విద్యార్థులకు "బ్రేక్‌ఫాస్ట్ పథకం", అలాగే ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో చదువుతున్న ఇంటర్ విద్యార్థులకు "మధ్యాహ్న భోజన పథకం"ను విస్తరించనుంది.

**బ్రేక్‌ఫాస్ట్ పథకం రోజుకు శక్తివంతమైన ప్రారంభం :** ఈ పథకం కింద ప్రతి విద్యార్థికి ప్రతిరోజూ అల్పాహారం అందించబడుతుంది. వారానికి మూడు రోజులు పాలు, మిగతా మూడు రోజులు రాగి జావ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ చర్యతో పాఠశాలలకు ఖాళీ కడుపుతో వచ్చే పిల్లల సంఖ్య తగ్గి, వారి దృష్టి చదువుపై కేంద్రీకృతమవుతుందని అన్నారు.

**ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం :** ఇప్పటివరకు పాఠశాల స్థాయిలో మాత్రమే ఉన్న మధ్యాహ్న భోజన పథకాన్ని ఇప్పుడు ప్రభుత్వ జూనియర్ కళాశాలల వరకు విస్తరించనున్నారు. ఇంటర్మీడియట్ విద్యార్థులు ఎక్కువ సమయం కాలేజీల్లో గడుపుతుండటంతో, వారికి సమయానికి పోషకాహారం అందించడం ద్వారా చదువు సామర్థ్యం పెరుగుతుందని ప్రభుత్వం విశ్వసిస్తోంది.

**రెండు పథకాలు? :** విద్యార్థులు ఆకలితో తరగతుల్లో ఉండకుండా చూడటం, పేద, మధ్య తరగతి కుటుంబాలపై ఆర్థిక భారం తగ్గించడం, పోషకాహార లోపం నివారించడం, చదువుపై దృష్టి పెంపొందించడం, డ్రాప్‌అవుట్ రేటును తగ్గించడం, విద్యార్థులకు కలిగే ప్రయోజనాలు, శారీరక ఆరోగ్యం మెరుగవుతుంది. మెదడు అభివృద్ధి, జ్ఞాపకశక్తి పెరుగుతుంది. తరగతిలో చురుకుదనం పెరుగుతుంది. పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించే అవకాశం, దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు తగ్గే అవకాశం ప్రభుత్వ అభిప్రాయం "ఈ వయసులో తీసుకునే పోషకాహారం విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయిస్తుంది. అందుకే మానవత కోణంలో ఈ రెండు పథకాలను ప్రవేశపెడుతున్నాం. విద్యార్థుల ఆరోగ్యం, విద్య రెండింటికీ సమాన ప్రాధాన్యం ఇస్తున్నాం" అని ప్రభుత్వం స్పష్టం చేసింది., ఈ రెండు పథకాలు తెలంగాణలో విద్యా రంగానికి కొత్త దిశను చూపించనున్నాయి. పోషకాహారం మంచి చదువు అనే లక్ష్యంతో ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం, భవిష్యత్ తరాలకు బలమైన పునాది వేస్తుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు చిటమట రఘు అభిప్రాయపడుతున్నారు.

## ఎర్రబెల్లి స్వర్ణను కలిసిన జర్నలిస్టులు



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, మార్చి 26, (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా నియామకం అనంతరం ఎర్రబెల్లి స్వర్ణ నివాసంలో ఫోటో అండ్ వీడియో జర్నలిస్టుల సొసైటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు అభినందనలు తెలియజేసి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు గోపరాపు శ్యామ్ అధ్యక్షులు సంపేట సుధాకర్, కార్యదర్శి బొల్లా అమర్ మరియు కార్యవర్గ సభ్యులు బొడిగె శ్రీను, తోట తిరుమల్, చేతి శ్రీనివాస్, నామాని రమేష్ లు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయిల కాంగ్రెస్ కమిటీల రద్దు

– డిసిసి అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి



**హనుమకొండ జిల్లా ప్రతి నిధి, మార్చి 26, (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ నూతన మార్గదర్శకాలకు అనుగుణంగా, పార్టీ సంస్థాగత పునర్నిర్మాణంలో భాగంగా హనుమకొండ జిల్లాలోని ప్రస్తుత కమిటీలను రద్దు చేస్తున్నట్లు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి తెలిపారు.రాష్ట్ర పార్టీ ఇంచార్జీ మీనాక్షీ నటరాజన్, టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మరియు ఇంచార్జీ సెక్రటరీ విశ్వనాథన్ పెరుమాళ్ ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ ఆదేశాల ప్రకారం హనుమకొండ జిల్లా పరిధిలోని జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యవర్గం, బ్లాక్ కాంగ్రెస్ కమిటీలు, మండల కాంగ్రెస్ కమిటీలు, డివిజన్ కమిటీలు, గ్రామ కమిటీలు, బూత్ స్థాయి కమిటీలు, మున్సిపాలిటీలలోని వార్డు కమిటీలు తక్షణమే రద్దు చేయబడ్డాయని పేర్కొ న్నారు. పార్టీని క్షేత్రస్థాయి నుంచి మరింత బలోపేతం చేసేందుకు, కార్యకర్తలకు ప్రాధాన్యత కల్పిస్తూ త్వరలోనే నూతన కమిటీలను ప్రకటించనున్నట్లు ఇనగాల వెంక ట్రామ్ రెడ్డి తెలిపారు. పార్టీ క్రమశిక్షణకు కట్టుబడి, కొత్త కమిటీల ఏర్పాటుకు అందరూ సహకరించాలని కోరారు.

## నిర్భయ నిధులతో మహిళల భద్రతకు పెద్దపీట

### ములుగు జిల్లా కలెక్టర్ దివాకర



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి) :** నిర్భయ నిధులతో మహిళల భద్రతకు పెద్దపీట వేయడం జరుగుతుందని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ దివాకర మహిళలు, బాలికల రక్షణే ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నిర్భయ నిధి పథకం ద్వారా ములుగు జిల్లాలో "ఇన్‌క్లూ జివ్ సిటీస్ ఫర్ ఉమెన్ అండ్ గర్ల్స్" పైలట్ ప్రాజెక్టను సమర్థవంతంగా అమలు చేసేందుకు జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని కలెక్టర్ ఛాంబర్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..ములుగు జిల్లాలో మహిళల భద్రతా ప్రమాణాలను పెంచడంపై సంబంధిత అధికారులకు అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. ములుగు జిల్లాలోని మహిళలు,బాలికలు మరింత సురక్షితమైన సౌకర్యవంతమైన అవకాశాలను కలిగి ఉండేందుకుగాను పింక్ ఆటోస్ సౌకర్యాలను కల్పించడం,జన సమూహ కూడలిలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు.అదే విధంగా వివిధ వృత్తులలో పనిచేస్తున్న బాలింత మహిళలు,వారి శిశువుల భద్రత పరిరక్షణకై పని ప్రదేశాలలో ప్రత్యేక క్రెష్ సెంటర్ల ఏర్పాటు,డే కేర్ సెంటర్లను ఏర్పాటు చేయడానికి,జిల్లాలోని ప్రధాన పర్యాటక ప్రదేశాలైన మేడారం,లక్నవరం,రామప్ప, బోగత,మల్లూరు,దేవాదుల మొదలైన పర్యాటక కేంద్రాల వద్ద అన్ని సౌకర్యాలతో కూడిన ప్రత్యేక సెంటర్లను ఏర్పాటు చేయడానికి సంబంధించి ప్రతిపాదనలను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ అంశాలతో కూడిన సమగ్ర ప్రాజెక్ట్ రిపోర్ట్ కేంద్ర ప్రభుత్వానికి సమర్పించాల్సి ఉండగా వెంటనే ప్రతిపాదనలను చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సంపత్ రావు,డిడబ్ల్యుఓ ప్రేమలత,మున్సిపల్ కమిషనర్ టి.రమేష్,ఆర్డీఓ శ్రీనివాస్,డిఎంసి రమ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# 6 గ్యారెంటీలకు చట్టబద్ధత కల్పించాలి

## దుర్మార్గం, నయవంచనతో కొనసాగుతున్న రేవంత్ పాలన

**కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల్లో తీవ్ర అసంతృప్తి**

**అన్నారంలో బిఆర్ఎస్ శ్రేణుల నిరసన**

తుంగతుర్తి, మార్చి 26(ప్రజాజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నరేండ్లు కావస్తున్నా.. సీఎం రేవంత్‌రెడ్డి తొలి సంతకం చేసిన ఆరు గ్యారెంటీల అమలుకే దిక్కులేకుండా పోయిందని బిఆర్ఎస్ పార్టీ తుంగతుర్తి మండల కమిటీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య విమర్శించారు. ఆరు గ్యారెంటీల అమలుకు చట్టబద్ధత కల్పించాలని బిఆర్ఎస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల పరిధిలోని అన్నారం



గ్రామంలో పార్టీ శ్రేణులతో కలిసి గురువారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల కమిటీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య మాట్లాడుతూ...ఆరు గ్యారెంటీలను అమలు చేయలేకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని పేర్కొన్నారు.రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి పాలన దుర్మార్గం, నయవంచనతో కొనసాగుతుందని విమర్శించారు. కాంగ్రెస్ వైఫల్యాలతో ప్రజలు ఏమాత్రం సంతోషంగా లేరని పేర్కొన్నారు. ఎన్నికల హామీలు అమలుచేయకుండా ప్రభుత్వం ప్రజలను మభ్యపెట్టే ఎత్తులు వేస్తున్నదని ఆరోపించారు. ఎన్నికల ముందు మహిళలకు 2500 వందలు, వికలాంగులకు 6 వేలు, వృద్ధులకు 4 వేలు రైతులకు 15వేలు, నిరుద్యోగ భృతి విద్యార్థులకు విద్యా భరోసా కార్డు రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని మోసపూరిత హామీలు చెప్పి అధికారంలోకి వచ్చి రెండున్నర ఏండ్లు అవుతున్న ఒక్కటి నెరవేర్చలేదని అన్నారు.హామీలను అమలుచేయాలనే నిబద్ధత లేకుండా మాటల గారడీతో ప్రభుత్వాన్ని నడిపేందుకు ప్రయత్నిస్తే అభాసుపాలవ్వడం తప్ప మరోటి ఉండదని తెలిపారు. ఇచ్చిన హామీలను మర్చిపోయిన ప్రభుత్వానికి ప్రతిపక్ష హోదాలో అసెంబ్లీలో ప్రవేశపెట్టబోయే ప్రైవేట్ బిల్లుకు ప్రభుత్వం మద్దతు ఇవ్వాలని అన్నారు. ఏప్రిల్ నెల ఆఖరి వరకు ఎస్సారెస్పీ కాల్వకు నీళ్లు ఇచ్చి రైతులను ఆదుకోవాలని కోరారు. రైతు భరోసా వాయిదా పద్ధతుల్లో కాకుండా ఎకరానికి 6000 చొప్పున యాసంగి పంట డబ్బులను ఒకేసారి జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కుంచాల శ్రీనివాస్ రెడ్డి,జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, దొంగరి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ సోమశేఖర్,మట్టిపల్లి వెంకట్, మన్నూరు పోతరాజు, ఇసాకర్, సతీష్, బెడద రాములు, సైదులు, సరిత, బింగి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలి

నడిగూడెం, మార్చి 26 ,ప్రజా జ్యోతి: రాబోయే వానకాల పంటలకు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందుకు చర్యలు చేపట్టాలని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ కోరారు గురువారం మండల కేంద్రంలో కోపరేటివ్ బ్యాంక్ సహకార సంఘం



వారి ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వసభ సమావేశంలో పాల్గొని వారు మాట్లాడుతూ రాబోయే వానాకాలం పంటలకు యూరియాతోపాటు సొసైటీ ఆధ్వర్యంలో రైతులుకి అందించే దుక్కిమందు జింకు వ్యవసాయ పనిముట్లను రైతులకు అందుబాటులో ఉండే విధంగా ముందస్తు ప్రణాళికలతో నివేదికను ప్రభుత్వానికి అందించాలన్నారు. ఏకకాలంలో రైతులకు రుణమాఫీ చేసి సన్న వడ్లకు 500 రూపాయలు బోనస్ తో పాటు రైతుల పంటకు పెట్టుబడి అందిస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వందే అన్నారు కేంద్ర ప్రభుత్వం ముందు చూపు లేకపోవడం వల్ల రాష్ట్రంలో యూరియా కొరత ఏర్పడిందన్నారు మోడీ ప్రభుత్వం కుబేరులకు కొమ్ముకాస్తూ దేశంలో రైతులను అణచివేస్తుందన్నారు. కార్యక్రమంలో సీఈవో కిరణ్ కుమార్ రెడ్డి, పర్సనల్ ఆఫీసర్ చంద్రకళ, కార్యాలయ సిబ్బంది శీను, ఉపేందర్, బీరవెల్లి సుధాకర్ రెడ్డి, సైదులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతా రామచంద్ర స్వామి దేవస్థానానికి నూతన చైర్మన్‌గా పులగం వెంకట్ రెడ్డి ఏకగ్రీవ ఎన్నిక

మోత్కూరు మార్చి 26 (ప్రజాజ్యోతి): యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండల పరిధిలోని పాలడుగు గ్రామంలో ప్రసిద్ధి చెందిన శ్రీ సీతా రామచంద్ర స్వామి వారి దేవస్థాన నూతన కమిటీ ఏర్పాటులో భాగంగా చైర్మన్‌గా శ్రీ పులగం వెంకట్ రెడ్డి



ని గ్రామ పెద్దలు, కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని పెద్దలు, భక్తులు, యువత కలిసి నిర్వహించిన సమావేశంలో దేవాలయ అభివృద్ధి, భక్తులకు మెరుగైన సదుపాయాల కల్పన, పండుగల నిర్వహణను మరింత వైభవంగా చేపట్టడం వంటి అంశాలపై చర్చించారు. అనంతరం అందరి సమ్మతితో పులగం వెంకట్ రెడ్డి ని చైర్మన్‌గా ఎంపిక చేశారు. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన చైర్మన్ పులగం వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, దేవాలయ అభివృద్ధి కోసం సమష్టిగా కృషి చేస్తానని, గ్రామ ప్రజల సహకారంతో దేవస్థానాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తానని తెలిపారు. అలాగే భక్తులకు అన్ని విధాల సౌకర్యాలు కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ ఎన్నిక సందర్భంగా గ్రామ ప్రజలు, భక్తులు హర్షం వ్యక్తం చేస్తూ, కొత్త కమిటీకి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కమిటీ సభ్యులు, యువకులు మరియు భక్తులు పాల్గొన్నారు.

## ప్రజల సహకారంతో గ్రామాన్ని తీర్చిదిద్దుతాం

అనంతగిరి మార్చి 26 (ప్రజాజ్యోతి): మండలంలోని శాంతినగర్ గ్రామపంచాయతీలో గ్రామసభ నిర్వహించారు.ఈ గ్రామసభకు గ్రామ సర్పంచ్ వాడకుప్పల ఉమా లింగయ్య యాదవ్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ వాడకుప్పల ఉమా లింగయ్య యాదవ్ మాట్లాడుతూ గ్రామంలో అపరి





ష్కృతంగా ఉన్న సమస్యలను ప్రాధాన్యతల వారీగా పరిష్కరిస్తామని తెలిపారు.ప్రధానంగా ఎండాకాలం నీటి ఎద్దడి తలెత్తకుండా పాలకవర్గ సహకారంతో ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని అన్నారు.తాగునీరు,మురుగు కాల్వల నిర్మాణం,వీధి దీపాల ఏర్పాట్లకు కృషి చేస్తామని సర్పంచ్ పేర్కొన్నారు.గ్రామంలో ఉన్న అన్ని సమస్యలను క్రమంగా పరిష్కరించి గ్రామాన్ని ఆదర్శ గ్రామపంచాయతీగా ప్రజల సహకారంతో తీర్చిదిద్దుతామని తెలిపారు.ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి సంక్షేమ పథకం అర్హులైన పేదలకే అందేలా కృషి చేస్తామని తెలిపారు.నూతన పాలకవర్గం ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ గ్రామాభివృద్ధి కోసం నిత్యం ప్రజా మౌలిక సమస్యలపై పని చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పంచాయతి కార్యదర్శి సతీష్,ఉప సర్పంచ్ గరిడేపల్లి స్వాతి చంద్రయ్య,వార్డు సభ్యులు విష్ణు,అక్బర్,సుగుణ,లక్ష్మి ,వెంకటేశ్వర్లు,నరేష్,గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ భద్దం కృష్ణా రెడ్డి,రాఘవరెడ్డి,ఖాజబీ,హనుమా రెడ్డి,రవి, శెట్టి నారాయణ,నీలం కృష్ణా,భాషా తదితరులు పాల్గొన్నారు.

# గంగమ్మ తల్లికి పూజలు

### ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం .. రైతు కష్టం తెలిసిన నాయకుడు ఐలన్న

ఆలేరు మార్చి 26 ప్రజా జ్యోతి: గంధమల్ల రిజర్వాయర్ నుండి బిక్కేరు వాగులోకి విడుదల చేసిన సాగునీరు మందనపల్లి శివారు నల్లపోచమ్మ ఆలయం వద్ద వాగులో గంగమ్మ తల్లికి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో పూజల నిర్వహించారు. అనంతరం ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ చిరుమర్తి రేణుక నరసయ్య హాజరై మాట్లాడుతూ ఆలేరు అభివృద్ధి అన్ని రంగాల్లో లక్ష్యంగా ఆలేరు పరిసర ప్రాంతాలను సాగునీటితో తడిపి శ్యామలం చేయడమే లక్ష్యం రైతుల కళ్ళల్లో ఆనందం చూడడమే వారి ధ్యేయంగా పని చేశారన్నారు. ఆలేరు ప్రజలకు ప్రతిక్షణం ఏది కావాలన్నా అడగకుండా చేసి పెట్టే మంచి మనసున్న మహారాజు ప్రభుత్వ విప్ ఐలయ్య అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలనుండి రైతుల కష్టం తెలిసిన నాయకుడు కాబట్టి ఎవరి పంట పొలాలు ఎండిపోవద్దని ఉద్దేశంతో ప్రతి ఏటా బికేరు వాగు నుండి అశ్వరావు పల్లి రిజర్వాయర్ నుండి దేవాదుల ప్రాజెక్టు తపాస్ పల్లి



కాలువల ద్వారా ఆలేరు నియోజకవర్గాన్ని మూడు పువ్వులు ఆరుకాయలుగా పరిపాలన సాగిస్తున్న ప్రభుత్వ విప్ ఐలయ్యకి శతకోటి వందనాలు గ్రామస్తుల తరుపున తెలుపుతున్నామని వివరించారు. మాటలు చెప్పే నాయకులం కాదు పనులు చేసే నాయకులను ప్రజల తరుపున పోరాడే నాయకులను అభివృద్ధి చేసే నాయకులను కోరుకున్నందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. పార్టీలకు అతీతంగా పనిచేసి చూపిస్తున్నారని హర్ష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు వెంకటేష్, యువజన విభాగం మండల అధ్యక్షుడు ఉట్కూరి సురేష్, వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ టీచర్లు సమాజానికి పునాది వేస్తున్నారు

### తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

ఆలేరు మార్చి 26 ప్రజా జ్యోతి: అంగన్వాడి విభాగంలో సుమారు 70 వేల మంది టీచర్లు, హెల్పర్లు గత 40–50 సంవత్సరాలుగా నిరంతరం సేవలు అందిస్తున్నారు అని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. గురువారం వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో చిన్నారుల భవిష్యత్‌ను నిర్మించడంలో అంగన్వాడి అక్కచెల్లెలు కీలక పాత్ర పోషిస్తున్నారు.పోషకాహారం అందించడం, గర్భిణీ స్త్రీలను సంరక్షించడం వంటి బాధ్యతలతో వారు సమాజానికి బలమైన పునాది వేస్తున్నారు అన్నారు.అంగన్వాడి సిబ్బంది 2014 నుండి 2023 వరకు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తమ జీవన స్థితి మెరుగవుతుందని, వేతనాలు పెరుగుతాయని ఆశించారు.కానీ వాస్తవానికి పని భారం పెరిగినప్పటికీ, వేతనాల్లో పెరుగుదల కనిపించలేదు అన్నారూ. గతంలో అంగన్వాడి సిబ్బంది



తమ సమస్యల పరిష్కారం కోసం కొద్దిరోజులు సమ్మె కూడా నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తమ సమస్యలు పరిష్కారమవుతాయని అంగన్వాడి సిబ్బంది ఆశాభావం వ్యక్తం చేశారు. అందువల్ల, అంగన్వాడి సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తున్నాము కోరారు. మ్యానిఫెస్టోలో హామీ ఇచ్చిన విధంగా అంగన్వాడి సిబ్బందికి నెలకు ₹18,000 వేతనం ఇవ్వాలని కోరుతున్నాము..PF సౌకర్యం కల్పించాలి,ఖాళీగా ఉన్న అంగన్వాడి పోస్టులను భర్తీ చేయాలి, పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలి,రిటైర్మెంట్ అనంతరం పెన్షన్ సదుపాయం కల్పించాలి, అంగన్వాడి అక్కచెల్లెలు చేస్తున్న సేవలను గుర్తించి, వారికి తగిన గౌరవం, భద్రత, సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు.

## మహనీయుల జయంతి జ్ఞాన,పాదయాత్రను జయప్రదం చేయండి

భువనగిరి(ప్రజాజ్యోతి): ఏప్రిల్ మాసంలో మహనీయుల జయంతి ఉత్సవాలలో భాగంగా యాదాద్రి,



భువనగిరి జిల్లా తెలంగాణ మలిదశ ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన ఉద్యమ కెరటం శ్రీకాంత,చారి స్వస్థలం పొడిచేడు గ్రామం నుండి 22 గ్రామాల,మీదుగా యాదాద్రి భువనగిరి,జిల్లా కేంద్రం వరకు పాదయాత్ర నడుస్తుందని ముగింపు,భువనగిరిలో అంబేద్కర్ విగ్రహం వద్ద ముగుస్తుంది,సుమారు, 72,కిలో కిలోమీటర్ల ,మహా జ్ఞాన పాదయాత్ర చేపడుతు న్న కార్యక్రమానికి అందరూ భాగస్వాములు కావాలని, ఏప్రిల్ (10, 11 ,12 ,13,14,వరకు మహనీయుల,జ్ఞాన పాదయాత్రను తెలంగాణ పొలిటికల్ యువజన సమితి,ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది.కావున యువత మేధావులు అందరూ కలిసి ఇట్టి కార్యక్ర మాన్ని విజయవంతం చేసి యువత ప్రభావం ఈ సమాజానికి తెలిసేలా చేయాలని కోరారు.అలాగే భువనగిరి మున్సిపాలిటీ వైస్ చైర్మన్ పోతంశెట్టి



మంజుల వెంకటేశ్వర్లు గ్రంథాలయ,చైర్మన్ అవేస్ చిస్తి మాజీ,మున్సిపల్ చైర్మన్ బర్రె జాంగిర్ లకు,కరపత్రాలు ఇచ్చి ఆహ్వానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు తంగళ్ళపల్లి గిరిధరాచారి,జిల్లా కార్యవర్గ సభ్యులు అసెంబ్లీ అధ్యక్షులు నమోజ్ రాజు చారి,కొంగరీ మహేష్,తౌర్రి సురేష్ పడిగం శ్రీనివాస్ కుంచం రాజు తదితరులు పాల్గొన్నారు.

## పాడి పశువులను అపహరించిన దుండగులు

నాంపల్లి, మార్చి,26(ప్రజా జ్యోతి): మండల కేంద్రంలో నివసించే రైతులు కొత్తగొల్ల శంకరయ్య పశువుల కొట్టంలో ఒక ఆవు, కోడె అదేవిధంగా పెరుమాండ్ల శ్రీనయ్య పశువుల కొట్టంలో ఒక ఆవుపెయ్య ను పశువుల పాకలో కట్టేసి ఉన్న పశువులను బుధవారం అర్ధరాత్రి కొంత మంది గుర్తుతెలియని దుండగులు పశువులను అపహరించి ఆటోలో అక్రమ రవాణాకు పాల్పడుతున్నారు. పాడిపశువులే టార్గెట్ చేస్తున్నారు. దీనిపై బాధిత రైతులు పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. అపహరణకు గురైన పశువుల విలువ దాదాపు రూ.2లక్షలు ఉంటుంది. రైతులు పొలం దగ్గర పశువుల పాకలో కట్టేసి ఉన్న పశువులకు తగిన జాగ్రత్తలు వహించాలని ఎస్సై కే లింగారెడ్డి తెలిపారు.



## ప్రవేశ పరీక్ష ఏదైనా... వెంపటి ప్రాథమిక పాఠశాల ప్రభంజనం

**35 మందిలో 28 మంది అర్హత – అద్భుత ఫలితాలు**

**గురుకుల ప్రవేశ పరీక్షలో వెంపటి విద్యార్థుల సత్తా**

**పల్లె పాఠశాల నుంచి ప్రతిభావిస్ఫోటనం**

**విద్యార్థుల విజయంతో గ్రామంలో ఆనంద వాతావరణం**

**ఉపాధ్యాయుల కృషికి ఘన ఫలితం**

తుంగతుర్తి, మార్చి 26,(ప్రజా జ్యోతి): ప్రవేశ పరీక్ష ఏదైనా వెంపటి గ్రామ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ప్రతి సంవత్సరం ప్రభంజనం సృష్టిస్తున్నారు. తాజాగా తెలంగాణ రాష్ట్ర గురుకుల పాఠశాలల్లో 5 వ తరగతి ప్రవేశాల కోసం నిర్వహించిన పరీక్ష ఫలితాల్లో వెంపటి ప్రాథమిక పాఠశాల నుండి 35 మంది విద్యార్థులు హాజరై పరీక్ష రాయగా ,వారిలో 28 మంది విద్యార్థులు అర్హత సాధించి జిల్లాలోని ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నారు.ఇది పాఠశాల ఉపాధ్యాయుల కృషి,విద్యార్థుల పట్టుదల,తల్లిదండ్రుల సహకారం కలిసి సాధించిన



విజయం. ఈ మేరకు గురువారం పాఠశాలలో అభినందన కార్యక్రమం నిర్వహించి విద్యార్థులను అభినందించారు. సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చిత్తలూరి వెంకట్రామనరసమ్మ మాట్లాడుతూ... మా పాఠశాల విద్యార్థులు సాధించిన ఈ విజయము మాకు మా పాఠశాలకు ఎంతో గర్వకారణమని అన్నారు.గ్రామీణ ప్రాంతంలో ఉన్నప్పటికీ పిల్లలు ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొని ఉన్నత లక్ష్యాలను చేరగలరని మరోసారి నిరూపించారని తెలిపారు. ఉపాధ్యాయులు ప్రతీ విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, నిరంతర సాధనతో ఈ ఫలితాలను సాధించినట్లు తెలిపారు.తల్లిదండ్రులు కూడా పిల్లల విద్యపై ఆసక్తి చూపడం వల్లే ఈ ఈ విజయం సాధ్యమైందన్నారు. భవిష్యత్తులో ఇంకా మంచి ఫలితాలు సాధించేందుకు పాఠశాల తరపున అన్ని విధాల కృషి చేస్తామని అన్నారు.ఉపాధ్యాయులు మాట్లాడుతూ... విద్యార్థులకు పునాది స్థాయి నుంచే సరైన మార్గదర్శనం,సాధన,పరీక్షలపై అవగాహన కల్పించడం ద్వారా ఈ ఫలితాలు సాధించగలిగామని తెలిపారు. విజయం సాధించిన విద్యార్థుల తల్లిదండ్రులు కూడా పాఠశాల ఉపాధ్యాయ బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.గ్రామ పెద్దలు ఈ విజయాన్ని ప్రశంసిస్తూ పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. ఈ విజయంతో వెంపటి పాఠశాల జిల్లా స్థాయిలో ఒక ఆదర్శ పాఠశాలగా నిలిచిందని అందరూ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భీవనపల్లి శ్రీనివాస్,మల్లెపాక రవీందర్, గుండ్ల ఆంజనేయులు,గట్టు మాధవి, నిమ్మరబోయిన నవీన, బండారు భవాని, జీడి అనిల్ కుమార్, మిట్టగడుపుల విక్రమ్, మాలోతు కృష్ణ,రామణ బోయిన మౌనిక, అబ్బగాని మంజుల,శీలోజు రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## నాడు యూరియా కోసం.. నేడు గ్యాస్ కోసం పడిగాపులు

నడిగూడెం, మార్చి 26, ప్రజా జ్యోతి: గతంలో యూరియా కోసం సోసైటీ కార్యాలయం వద్ద ఎదురుచూసిన అన్నదాతల తరహాలోనే, ఇప్పుడు గ్యాస్



వినియోగదారులు గోడౌన్ల వద్ద పడిగాపులు కాస్తున్నారు. గ్యాస్ బుక్ చేసి 10 రోజులు గడుస్తున్నా ఓటీపీ రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్యాస్ కొరత కారణంగా గంటల తరబడి లైన్ లో వేచి చూడాల్సి వస్తోందని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం స్పందించి గ్యాస్ సరఫరాను క్రమబద్ధీకరించాలని ప్రజలు కోరుతున్నారు.

# కమ్మర్‌పల్లి మార్కెట్ కమిటీ సమావేశం



**కమ్మర్‌పల్లి మార్చ్ 26,ప్రజా జ్యోతి.** వ్యవసాయ మార్కెట్ కమిటీ కమ్మరి పల్లి కార్యాలయంలో చైర్మన్ పాలెపు నర్సయ్య అధ్యక్షతన సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించరు. సమావేశంలో పలు అంశాలపై చర్చించి సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదించి తీర్మానాలు చేయడం జరిగింది. గత 3 నెలలకు సంబంధించిన ఆదాయ వ్యయం లను ఆమోదిస్తూ తీర్మాణం,రాబోయే 2026-27 కి కావాల్సిన బడ్జెట్ అంచనాలను ఆమోదిస్తూ తీర్మాణం,యార్డులో చేపట్టాల్సిన అభివృద్ధి పనుల కోసం ప్రతిపాదనలను ప్రభుత్వం ఆమోదించి 1.57 కోట్లు మంజూరు చేసింది.ఇట్టి పనుల మంజూరుకు కృషి చేసిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి, ముత్యాల సునీల్ కుమార్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపడం జరిగింది..సమావేశంలో వైస్ చైర్మన్ సుంకెట బుచ్చన్న, డైరెక్టర్ లు మహిపాల్, లింగారెడ్డి, నవీద్, శ్రీనివాస్, జీవన్, ముత్తెన్న కార్యదర్శి మెర్సి, సూపర్ వైజర్ రాజు లు పాల్గొన్నారు.

# ఐస్క్రీం బండ్లకు ప్రవేశం లేదు







**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి ) మార్చ్.26** సిర్నాపల్లి గ్రామంలో గ్రామ పెద్దలు గ్రామస్తులు ఒక మంచి నిర్ణయాన్ని తీసుకున్నారు. గ్రామంలోకి ఐస్ క్రీమ్ కుల్ఫీ బండ్లను రానివ్వకుండా నిర్ణయాన్ని తీసుకున్నారు. అపరిశుద్ధ వాతావరణంలో తయారయ్యే ఐస్ క్రీమ్ అనారోగ్య పాలవుతున్నారని ఈమెకు తీర్మానం తీసుకున్నారు గ్రామ సర్పంచ్ పోగుల అనిత ఆధ్వర్యంలో గ్రామ ప్రవేశం ద్వారం వద్ద ప్రత్యేక వాల్ పోస్టర్లు ఏర్పాటు చేశారు నిబంధనలు అతిక్రమిస్తే భారీ జరిమానా విధిస్తామని హెచ్చరించారు. గ్రామంలోని ఎలాంటి షాపుల యజమానులైనా ఎంతటి వారైనా జరిమానా తప్పదని గ్రామ సర్పంచ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నాయకులు వీడీసీ సభ్యులు పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

### రోడ్డు భద్రత కోసం
# 'అరైవ్ అలైవ్' కార్యక్రమం ప్రారంభం





**మెండోరా: మార్చ్ /26 (ప్రజా జ్యోతి)** మెండోరా మండల కేంద్రంలోని కోడిచెర్ల గ్రామంలో రోడ్డు భద్రతను మెరుగుపరచడం లక్ష్యంగా నిర్వహిస్తున్న "అరైవ్- అలైవ్ " కార్యక్రమాన్ని మెండోరా ఎస్సై జాదవ్ సుహాసిని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ప్రత్యేక చర్యలు చేపట్టారు. గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, గ్రామ పెద్దలతో కలిసి గ్రామంలోని రహదారులపై ఉన్న గుంతలను పూడ్చే కార్యక్రమం నిర్వహించారు. గుంతల కారణంగా వాహనదారులు ఎదుర్కొనే ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఈ చర్యలు చేపట్టినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా రోడ్డు ప్రమాదాలను తగ్గించడం ముఖ్య లక్ష్యమని, రహదారులు సురక్షితంగా ఉండేలా చర్యలు కొనసాగిస్తామని పేర్కొన్నారు. గ్రామ ప్రజలు ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ, ఇలాంటి పనులు నిరంతరం కొనసాగించాలని కోరారు. రోడ్లు సురక్షితంగా ఉంటే ప్రమాదాలు తగ్గి, ప్రజలు తమ గమ్యస్థానాలకు సురక్షితంగా చేరుకుంటారని గ్రామ పెద్దలు అభిప్రాయం వ్యక్తం చేశారు.

### పార్టీలకతీతంగా
# నిధులు కేటాయించాలి: కోణాల గంగారెడ్డి



**బాన్సువాడ ఆర్ సి మార్చ్ 26(ప్రజా జ్యోతి)** భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో బాన్సువాడ సబ్ కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించి ఏవో మేడం వసంత కి వినతిపత్రం ఇవ్వడం ఇచ్చారు. ఈ సందర్భంగా నెమిలి సర్పంచ్ సింగిరెడ్డి రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఎం జి ఎన్ ఆర్ జి ఎస్ నిధులు కేంద్రం విడుదల చేయడం జరిగింది దీనిలో భాగంగా నిధుల కేటాయింపులో నెమలి గ్రామానికి నిధులు కేటాయించకపోవడం బాధాకరం కేవలం బిజెపి సర్పంచ్ అయినందుకే ఉద్దేశపూర్వకంగా నిధులు కేటాయించలేదు దీని విషయంలో ఉన్నత అధికారులు తొందరగా స్పందించి నెమలి గ్రామానికి నిధులు కేటాయించాలని కోరుతున్నాము బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి బాన్సువాడ నియోజకవర్గం నసురుల్లాబాద్ మండలం నెమలి గ్రామ ప్రజలు ఓట్లు వేయలేదా మీ నిరంకుశ వైఖరి మానుకొని నిధులు కేటాయించాలని కోరుతున్నాము లేనియెడల పోచారం శ్రీనివాస్ రెడ్డి ఇదే కక్ష సాధింపు కొనసాగిస్తే బాన్సువాడ నియోజకవర్గంలో ఎక్కడ కూడా తిరుగనీయకుండా అడ్డుకుంటామని బి జె పి నాయకులు హెచ్చరిస్తున్నారు ఈ ఈ కార్యక్రమంలో బాన్సువాడ టౌన్ ప్రెసిడెంట్ కోనాల గంగారెడ్డి, జిల్లా కార్యదర్శి శంకర్ గౌడ్ నసరుల్లాబాద్ మండల అధ్యక్షుడు చందూరి హనుమాన్లు. బిజెపి మున్సిపల్ కౌన్సిలర్ గజ్జల మహేష్ జిల్లా కౌన్సిలింగ్ నెంబర్ తృప్తి ప్రసాద్, మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు పైడిమాల్ లక్ష్మి నారాయణ మాజీ అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ బీజేపీ నాయకులు శ్యామల శ్రీకాంత్ మహేందర్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

### సమగ్ర సర్వే సిబ్బందికి
# ఏడాది దాటినా జీతాలు బకాయి

– వేలాది కుటుంబాల జీవనం – సంక్షోభంలో హామీలు మాటల్లోనే?
– తక్షణమే నిధులు విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి గట్టి విజ్ఞప్తి

**కామారెడ్డి రూరల్, మార్చి 26 (ప్రజా జ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర సర్వే కార్యక్రమం ద్వారా ప్రజల సామాజిక, ఆర్థిక పరిస్థితులపై సమగ్ర సమాచారం సేకరించినప్పటికీ, ఆ కార్యక్రమంలో కీలక పాత్ర పోషించిన సిబ్బందికి ఇప్పటికీ జీతభత్యాలు అందకపోవడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. సర్వేలు పూర్తయి ఏడాది దాటినా పారితోషికం చెల్లించకపోవడం వల్ల వేలాది మంది సిబ్బంది, వారి కుటుంబాలు తీవ్రమైన ఆర్థిక కష్టాల్లో చిక్కుకున్నాయి. ఈ సమగ్ర సర్వే కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా గ్రామాలు, పట్టణాల్లో విస్తృతంగా నిర్వహించబడింది. ప్రతి ఇంటిని సందర్శించి కుటుంబ వివరాలు, ఆదాయం, ఉపాధి, విద్య, ఆరోగ్యం, ప్రభుత్వ పథకాల లబ్ధి వంటి అనేక అంశాలపై సమాచారం సేకరించడం జరిగింది. ఈ ప్రక్రియలో సిబ్బంది రోజుకు గంటల తరబడి కష్టపడి, అనేక సవాళ్లను ఎదుర్కొంటూ తమ విధులను నిర్వర్తించారు.

**కష్టానికి గౌరవం ఎక్కడ?**

సర్వే సిబ్బంది చేసిన పని కేవలం డేటా సేకరణ మాత్రమే కాదు, ప్రభుత్వానికి భవిష్యత్ సంక్షేమ విధానాల రూపకల్పనకు పునాది వేసే ప్రక్రియగా నిలిచింది. అయితే, ఇంత కీలక బాధ్యత నిర్వర్తించిన సిబ్బందికి ఇప్పటికీ పారితోషికం అందకపోవడం వారి కష్టానికి గౌరవం ఇవ్వనట్టేనని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**హామీలు -- అమలు మధ్య వ్యత్యాసం**

సర్వే ప్రారంభ సమయంలోనే ప్రభుత్వం "త్వరలోనే జీతాలు చెల్లిస్తాం" అని హామీ ఇచ్చింది. ఆ హామీలపై నమ్మకంతో సిబ్బంది ఎటువంటి సందేహం లేకుండా విధులు నిర్వహించారు. కానీ ఆ తరువాత నెలలు గడుస్తున్నా చెల్లింపులు జరగకపోవడం పట్ల వారు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అధికారులను పలుమార్లు సంప్రదించినప్పటికీ "ప్రాసెస్‌లో ఉంది", "నిధులు విడుదల అవుతాయి" అనే మాటలకే పరిమితమవుతున్నారని వాపోతున్నారు.

**ఆర్థికంగా కుదేలైన కుటుంబాలు**

జీతాలు రాకపోవడంతో చాలా మంది సిబ్బంది అప్పులపాలు అయ్యారు. కొందరు రోజువారీ ఖర్చులు తీర్చుకోవడానికి సైతం అప్పులు తీసుకుంటుండగా, మరికొందరు పిల్లల చదువులు ఆపాల్సిన పరిస్థితి ఏర్పడిందని చెబుతున్నారు. వైద్య ఖర్చులు నిర్వహించలేక కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయి.

కొన్ని కుటుంబాల్లో ఈ పరిస్థితి తీవ్ర ప్రభావం చూపుతోంది. ఆదాయం లేకపోవడంతో కుటుంబాల్లో ఉద్రిక్తతలు పెరుగుతున్నాయని, మానసిక ఒత్తిడి కూడా అధికమవుతోందని సిబ్బంది చెబుతున్నారు.

**మహిళలపై మరింత భారం**

సర్వేల్లో పాల్గొన్న మహిళా సిబ్బంది పరిస్థితి మరింత దయనీయంగా ఉంది. వారు కుటుంబ బాధ్యతలతో పాటు సర్వే పనులు నిర్వహించినప్పటికీ, ఇప్పటికీ పారితోషికం అందకపోవడం వల్ల కుటుంబ నిర్వహణ కష్టసాధ్యమైంది. మహిళల ఆర్థిక స్వావలంబనకు ఇది దెబ్బతీస్తోందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

**శాఖల మధ్య సమన్వయం లోపం -- ప్రధాన కారణమా?**

సిబ్బంది ఆరోపణల ప్రకారం, ఈ జాప్యానికి ప్రధాన కారణం పరిపాలనా నిర్లక్ష్యం, శాఖల మధ్య సమన్వయం లోపం. ఫైళ్లు ఒక కార్యాలయం నుండి మరొక కార్యాలయానికి మారుతూ ఉండటం వల్ల చెల్లింపులు నిలిచిపోయాయని వారు చెబుతున్నారు.

**పలుమార్లు వినతులు -- స్పందన మాత్రం శూన్యం**

ఇప్పటికే బాధిత సిబ్బంది పలుమార్లు అధికారులను కలసి తమ సమస్యను వివరించారు. వినతిపత్రాలు సమర్పించినప్పటికీ సమస్య పరిష్కారానికి స్పష్టమైన చర్యలు కనిపించడం లేదని వారు చెబుతున్నారు.

**ఆందోళన దిశగా అడుగులు**

ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపట్టాలని సిబ్బంది నిర్ణయించుకుంటున్నారు. జిల్లాల వారీగా సమావేశాలు నిర్వహిస్తూ తమ సమస్యను ప్రజల దృష్టికి తీసుకెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. అవసరమైతే పెద్ద ఎత్తున ర్యాలీలు, ధర్నాలు, నిరసనలు చేపట్టే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. ప్రజల మద్దతు పెరుగుతోంది సర్వే సిబ్బందికి జీతాలు చెల్లించాలనే డిమాండ్‌కు ప్రజల మద్దతు కూడా పెరుగుతోంది. "ప్రభుత్వ పథకాల అమలుకు పునాది వేసిన వారిని నిర్లక్ష్యం చేయడం సరైంది కాదు" అని పలువురు అభిప్రాయపడుతున్నారు.ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలిసమగ్ర సర్వేలు ప్రభుత్వానికి ఎంత ముఖ్యమో, ఆ పనులు చేసిన సిబ్బందికి న్యాయం చేయడం కూడా అంతే ముఖ్యమని నిపుణులు చెబుతున్నారు. పెండింగ్‌లో ఉన్న జీతభత్యాలను తక్షణమే విడుదల చేసి, భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని వారు సూచిస్తున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సిబ్బందికి రావలసిన బకాయిలను వెంటనే చెల్లించాలని, వారి ఆర్థిక సమస్యలకు పరిష్కారం చూపాలని సర్వే సిబ్బంది, ప్రజలు గట్టిగా కోరుతున్నారు. లేకపోతే ఈ సమస్య పెద్ద ఉద్యమంగా మారి ప్రభుత్వానికి సవాలుగా మారే అవకాశాలు ఉన్నాయని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.

### రవాణా శాఖ మంత్రి
# పొన్నం ప్రభాకర్‌తో పోచారం భేటి



**బాన్సువాడ ఆర్ సి మార్చ్ 26 (ప్రజా జ్యోతి)** తెలంగాణ శాసన సభ భవనంలోని కమిటీ హాల్ లో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో భేటీ అయిన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం భేటీ అయి ఈ సందర్భంగా మంత్రి పొన్నం తో మాట్లాడుతూ ప్రతిరోజూ వేయిల మంది ప్రయాణికులతో రాకపోకలు సాగించే నియోజకవర్గ కేంద్రమైన బాన్సువాడ ఆర్ టి సి బస్టాండ్ శిథిలావస్థకు చేరి ప్రమాద భరితంగా తయారవడంతో వెంటనే బాన్సువాడ బస్టాండ్ మరమత్తు పనులు చేయించాలని రవాణా శాఖ మంత్రిని పోచారం కోరారు వెంటనే మంత్రి పోచారం వినతిపై సానుకూలంగా స్పందించి త్వరలోనే బస్టాండ్ మరమ్మత్తు పనులు కొనసాగేలా చేస్తానని హామీ ఇచ్చారు ఈ సమావేశంలో రవాణా శాఖ ప్రిన్సిపుల్ సెక్రటరీ వికాస్ రాజ్ , ఆర్టీసీ ఎం డి వై నాగి రెడ్డి ,ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కమ్మర్‌పల్లిలో రోడ్డు భద్రత చర్యలు





**కమ్మర్‌పల్లి మార్చ్, ప్రజా జ్యోతి.** ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా గురువారం రోజున కమ్మర్ పల్లి మండలంలోని ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని, రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టడం జరిగింది. మండలంలోని అన్ని గ్రామాల రహదారులలో మూల మలుపుల వద్ద పెరిగిన పొదలు (బుషెస్) వాహనదారులకు స్పష్టమైన దృశ్యం అందకుండా అడ్డంకిగా మారుతున్నాయని కమ్మర్పల్లి ఎస్ ఐ +.అనిల్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాల రోడ్లలో మూల మలుపుల వద్ద ఉన్న పొదలను తొలగించడం జరిగింది. ఈ చర్యల ద్వారా వాహనదారులకు ముందున్న మార్గం స్పష్టంగా కనిపించి, ప్రమాదాలు తగ్గే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది మరియు ప్రజలు చురుకుగా పాల్గొని, సమయానికి పనులు పూర్తి చేశారు. ప్రజలు కూడా రోడ్డు భద్రత నియమాలను పాటించి, జాగ్రత్తగా వాహనాలు నడపాలని కోరడమైనది.

### బీకాంలో ఏఇడిపి కోర్సు,
# బిఎస్ఎఫ్ఎల్ ప్రారంభమవుతుంది



**ధర్పల్లి:మార్చ్/ 26(ప్రజా జ్యోతి)**ప్రభుత్వ డిగ్రీ కళాశాల ధర్పల్లిలో పేరెంట్స్ ఉ టీచర్స్ మీటింగ్ ఈరోజు నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం అధ్యక్షురాలు అయిన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్ జ్యోతి మాట్లాడుతూ కళాశాలలో అనుభవజ్ఞులైన అధ్యాపకులు తోపాటు డిజిటల్ క్లాస్ రూమ్స్, ల్యాబ్స్, ఎన్ఎస్ఎస్ విభాగం స్పోర్ట్స్ విభాగం మొదలైన సౌకర్యాలు ఉ న్నాయని వివరించారు వచ్చే విద్యా సంవత్సరం నుండి బీకాంలో ఏఇడిపి కోర్సు, బిఎస్ఎఫ్ఎల్ ప్రారంభమవుతుందని కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ సమావేశానికి విచ్చేసిన తల్లిదండ్రులు మాట్లాడుతూ స్థానికంగా ఉన్న ఈ కళాశాలలో అనుభవం గల అధ్యాపకులచే సేవలు తీసుకోబడుతున్నాయని ఈ అవకాశాన్ని అందరూ ఉపయోగించుకోవాలని కోరారు. ఈ సమావేశంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జి.శ్రీరామ్, డాక్టర్ బి ప్రభాకర్, డాక్టర్ జి శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ పి రవిరాజ్, డాక్టర్ ఎం కుమారస్వామి, డాక్టర్ డాక్టర్ సిహెచ్ రాజేందర్ తో పాటు అధ్యాపకులు పాల్గొన్నారు

# కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణి




**కమ్మర్‌పల్లి మార్చ్ 26,ప్రజా జ్యోతి.** కమ్మర్‌పల్లి మండలం కొనసముందర్ గ్రామ సచివాలయంలో గురువారం రోజున కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణి చేశారు. ముగ్గురు లబ్ధిదారులకు కళ్యాణ్ లక్ష్మి చెక్కుల పంపిణీచేశారు.కార్యక్రమం లో తహసీల్దార్ ప్రసాద్, సర్పంచ్ బెజ్జరం రాకేష్,, అర్ ఐ శరత్, ఉప సర్పంచ్ శంకర్, జీపీ ఓ శ్యామల, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

### ఈ నెల 29 మహా
# ధర్నాను విజయవంతం చేయాలి

– జిల్లా అధ్యక్షుడు అల్లావుద్దీన్

**కామారెడ్డి ప్రతినిధి మార్చి 26. (ప్రజాజ్యోతి)** జిల్లాలోని ప్రతి డిపార్ట్మెంట్ నుండి ప్రతి ఔట్సోర్సింగ్ ఉద్యోగి ఈనెల 29న జరగబోయే మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ జేఏసీ అధ్యక్షుడు మహమ్మద్ అల్లావుద్దీన్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా కలెక్టరేట్ కార్యాలయంలో మహాధర్నా సంబంధించిన పోస్టర్ లను ఆవిష్కరించారు. రాష్ట్ర ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ జేఏసీ ఉ పాధ్యక్షుడు అరుణ్ కుమార్ , జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ అల్లావుద్దీన్ మాట్లాడుతూ మన హక్కుల కోసం ఛలో హైదరాబాద్ ధర్నాను పెద్ద ఎత్తున తరలి రావాలని అన్నారు. అలాగే ఏజెన్సీ విదానాన్ని రద్దు చేసి కార్పోరేషన్ ద్వారా ""సమాన పనికి సమాన వేతనం" ప్రతినెల 5వ తేదీ లోపు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ప్రతి ఉద్యోగికి ఆరోగ్య భద్రత ఇస్తూ హెల్త్ కార్డు మంజూరు చేయాలన్నారు . అలాగే బిస్వాల్ కమిటీ ప్రకారం ప్రతి సంవత్సరం ఉద్యోగికి వెయ్యి రూపాయలు ఇంక్రిమెంట్ కల్పించాలని కోరారు. ఉద్యోగి సర్వీస్లో మరణించిన లేదా రిటైర్మెంట్ అయిన వారి కుటుంబ సభ్యులకు 10 లక్షల ఆర్థిక సహాయం అందచేసి చనిపోయినవారి కుంటుంబంలో ఒకరికి ఉద్యోగశీ కలిపించాలి.అలాగే మహిళ ఉద్యోగులకు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు మంజూరు చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్, ఉప అధ్యక్షులు అనసూయ,మునీర్,ఇక్రమ్, సంయుక్త కార్యదర్శి నగేష్ , మహిళ సంయుక్త కార్యదర్శి అనిత జేఏసీ కార్యవర్గ సభ్యులు మహేష్, పరమేశ్వరి, తదితర జేఏసీ సభ్యులు పాల్గొన్నారు.

# అంతరిక్ష విజ్ఞాన యాత్రకు ఎంపికైన విద్యార్థులు

– శ్రీహరికోట సందర్శించనున్న మామిడాల సృజన, అచ్యుత్ గౌడ్, భువన కృతిక








**బీబీపేట్ ప్రజా జ్యోతి మార్చి 26** బీబీపేట మండల కేంద్రంలో గల జడ్.పి.హెచ్.ఎస్ బాయ్స్ హై స్కూల్ విద్యార్థులు అంతరిక్ష విజ్ఞానంపై విద్యార్థుల్లో అవగాహన పెంచేందుకు చేపట్టిన ప్రతిష్టాత్మక కార్యక్రమం ' హర్ ఇండియన్ కా మూన్‌షాట్ -- శ్రీహరికోట విజిట్ 2026 ' కు స్థానిక తిమ్మయ్యగారి సుశీల నారాయణరెడ్డి జిల్లా పరిషత్ ఉ న్నత పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. అగస్త్య ఇంటర్నేషనల్ ఫౌండేషన్, ప్లానెటరీ సొసైటీ ఇండియా సంయుక్తంగా, తెలంగాణ రాజజు= సహకారంతో ఈ విద్యా పర్యటనను నిర్వహిస్తున్నాయి. ఇటీవల నిర్వహించిన ఆన్‌లైన్ ఓరియంటేషన్ అనంతరం నిర్వహించిన వ్యాసరచన మరియు చిత్రలేఖనం పోటీల్లో ఈ పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థులు మామిడాల సృజన, అచ్యుత్ గౌడ్ మరియు భువన కృతిక అసాధారణ ప్రతిభను కనబరిచారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు పాల్గొన్న ఈ పోటీలో అత్యుత్తమ ప్రదర్శనతో వీరు శ్రీహరికోట సందర్శనకు అర్హత సాధించారు. ఈ విద్యార్థులు మార్చి 26వ తేదీన ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు జిల్లాలో ఉన్న సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ (ాణజా-ాానా=) ను సందర్శించనున్నారు. రాకెట్ ప్రయోగ వేదికలను, అంతరిక్ష మ్యూజియాన్ని నేరుగా వీక్షించే అరుదైన అవకాశం వీరికి లభించింది. ఈ సందర్భంగా తిమ్మయ్య గారి సుశీల నారాయణరెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ మూల రవీంద్రారెడ్డి మాట్లాడుతూ.. "ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఇస్రో (ఝా=ా) వంటి అంతర్జాతీయ స్థాయి అంతరిక్ష పరిశోధనా కేంద్రాన్ని సందర్శించడం గర్వకారణం. ఈ పర్యటన విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంచుతుందని, భవిష్యత్తులో వీరు గొప్ప అంతరిక్ష శాస్త్రవేత్తలుగా ఎదిగి దేశానికి పేరు తీసుకురావాలని" ఆకాంక్షించారు. విద్యార్థుల ఎంపిక పట్ల పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఇలాంటి వేదికలపై తమ సత్తా చాటడం పట్ల అందరూ అభినందనలు తెలిపారు.

# సిద్దిపేటలో కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ఖాయం



**సిద్ధిపేట, మార్చి 26 ,(ప్రజాజ్యోతి):** వచ్చే ఎన్నికల్లో సిద్ధిపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం ఖాయమని, బీఆర్ఎస్‌కు ప్రజలు తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని సిద్ధిపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు.గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గత ఎన్నికల్లో ఎమ్మెల్యే హరీష్ రావు లక్ష మెజారిటీని గణనీయంగా తగ్గించామని, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఘన విజయం సాధిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్ధిపేట నుంచి పోటీ చేస్తారని హరీష్ రావు వ్యాఖ్యానించడం విడ్డూరమని, సమయం వచ్చినప్పుడు సీఎం రేవంత్ రెడ్డి పోటీ చేసి విజయం సాధిస్తారన్నారు. సిద్ధిపేట ప్రజలు కల్వకుంట్ల కుటుంబ పాలనతో విసిగిపోయారని, త్వరలోనే ఆ కుటుంబానికి గుణపాఠం చెబుతారని అన్నారు.బీఆర్ఎస్ నాయకులు రాజకీయ ఉనికి కోసం విమర్శలు చేస్తున్నారని, ప్రజలు ఇక ఆ పార్టీని నమ్మే పరిస్థితిలో లేరని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేసి ప్రజల విశ్వాసాన్ని గెలుచుకున్నామని తెలిపారు.తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని ప్రజలు నమ్ముతున్నారని, రాబోయే ఎన్నికల్లో సిద్ధిపేటలో కాంగ్రెస్ అభ్యర్థి గెలిచి మంత్రి పదవి పొందడం కూడా ఖాయమని అన్నారు.రాష్ట్రంలో మరింత అభివృద్ధి కోసం మరో పది సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండేలా ప్రజలు ఆశీర్వదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్యాదరి మధు, గయాసుద్దీన్, అర్షద్, నజ్జు, విజయ్ డానియల్, బాబా ఫరీద్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులకు 18 గంటల
# కరెంట్ ఇవ్వాలి: వంటేరు ప్రతాపరెడ్డి



**కొండపాక మార్చి 26( ప్రజా జ్యోతి):-** కుకునూరు పల్లి మండలం మెదనీపూర్ సబ్‌స్టేషన్ వద్ద రైతులకు 18 గంటల నాణ్యమైన కరెంట్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ దేవి రవీందర్ ఆధ్వర్యంలో రైతులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ వంటేరు ప్రతాపరెడ్డి మాట్లాడుతూ... ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చలేదని విమర్శించారు. ప్రస్తుతం ఇస్తున్న 12 గంటల కరెంట్ సరిపోవడం లేదని, పంటలు ఎండిపోతున్నాయని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో రైతులకు 18 గంటల ఉచిత నాణ్యమైన కరెంట్, రైతు బంధు, రైతు బీమా వంటి పథకాలతో రైతులను ఆదుకున్నారని గుర్తుచేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతుల సమస్యలు పట్టించుకుని 18 గంటల కరెంట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. తర్వాత డీఈకి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో దేవి రవీందర్, ఆకుల భద్రప్ప, సర్పంచులు, బీఆర్ఎస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# పోలీసుల నిఘాలో చేర్యాల

- చోరీలకు,గొడవలకు ఇక చెక్!
- పట్టణంలో 26 సీసీ కెమెరాల ఏర్పాటు
- నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు అత్యవసరం
- సిద్దిపేట సిపి రష్మీ పెరుమాళ్








**చేర్యాల, మార్చి 26(ప్రజాజ్యోతి):** నేరాల నియంత్రణలో మరియు శాంతిభద్రతల పరిరక్షణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని సిద్ధిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్ సూచించారు.గురువారం చేర్యాల పట్టణంలోని పోలీస్ స్టేషన్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల కంట్రోల్ రూమ్‌ను ప్రారంభించారు. పట్టణంలోని వివిధ ప్రధాన కూడళ్లలో పోలీసు యంత్రాంగం మరియు స్థానిక వ్యాపారుల సహకారంతో మొత్తం 26 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సిపి మాట్లాడుతూ.. చోరీలు, గొడవలు మరియు రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు నిందితుల కదలికలను సీసీ ఫుటేజ్ ద్వారా గుర్తించి, కేసులను వేగంగా ఛేదించే అవకాశం ఉంటుందని తెలిపారు. నేరగాళ్లలో భయం పెంపొందించడానికి, అసాంఘిక కార్యకలాపాలను అరికట్టడానికి ఈ 'నిఘా నేత్రాలు' ఎంతో దోహదపడతాయని వివరించారు. పట్టణంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన వ్యాపార,వాణిజ్య సంస్థల సభ్యులను శాలువాతో సత్కరించి అభినందించారు.కేవలం ప్రధాన కూడళ్లలోనే కాకుండా, ప్రతి ఒక్కరూ బాధ్యతగా తమ ఇళ్ల ముందు కూడా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో చేర్యాల సీఐ బానోతు రమేష్ నాయక్ ,చేర్యాల ఎస్సై అపూర్వ రెడ్డి ,కొమరవెల్లి ఎస్సై తోట మహేష్,మద్దూరు ఎస్ఐ ఆసిఫ్,పోలీస్ సిబ్బందితో పాటు పట్టణంలోని ప్రముఖ వ్యాపారవేత్తలు, వాణిజ్య సంస్థల ప్రతినిధులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

- రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు



**చిన్నకోడూరు, మార్చి 26,(ప్రజా జ్యోతి):-** తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేయాలని అల్లిపూర్ సర్పంచ్ కుంబాల మణెమ్మ కోరారు. గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పరీక్ష అట్టలను పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన కప్పెర రమేష్ రెడ్డి విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష అట్టలను పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ప్రముఖ వ్యాపారవేత్త వంగ రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో అల్లిపూర్ గ్రామంలో పలు సేవా కార్యక్రమాలు చేయడం సంతోషంగా ఉందన్నారు. రాబోయే విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను పెద్ద మొత్తంలో చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి పెద్దపీట వేసిందని అందులో భాగంగానే ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు యూనిఫామ్, పుస్తకాలు, విశాలమైన తరగతి గదులను నిర్మించి నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని అందిస్తుందన్నారు. కార్యక్రమంలో పంచాయతీ పాలకవర్గ సభ్యులు, ఉపాధ్యాయులు తదితరులున్నారు.

# నిర్బంధాలతో ఉద్యమాలను ఆపలేరు

- ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మండిపాటు
- చేర్యాల జేఏసీ నేతల అరెస్టును తీవ్రంగా ఖండించిన జనగామ ఎమ్మెల్యే
- అమరవీరుల సాక్షిగా ప్రజా గొంతుకను నొక్కేయడం అప్రజాస్వామికం



**చేర్యాల,మార్చి 26 (ప్రజాజ్యోతి):** చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధన కోసం శాంతియుతంగా పోరాడుతున్న జేఏసీ నాయకులను, విద్యార్థులను అక్రమంగా అరెస్టు చేయడంపై జనగామ శాసనసభ్యులు డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం హైదరాబాద్‌లోని గన్ పార్క్ వద్ద నిరసన తెలుపుతున్న ఉద్యమకారులను పోలీసులు అదుపులోకి తీసుకోవడాన్ని తీవ్రంగా ఖండించారు. తెలంగాణ అస్తిత్వానికి ప్రతీక అయిన అమరవీరుల స్తూపం సాక్షిగా ప్రభుత్వం నిర్బంధకాండను కొనసాగించడం అప్రజాస్వామికమని ఆయన ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో కొమురవెల్లి మల్లన్న సాక్షిగా ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఇచ్చిన హామీలను గుర్తు చేశారు. "కాంగ్రెస్ అధికారంలోకి రాగానే చేర్యాలను రెవెన్యూ డివిజన్ చేస్తామని నాడు పీసీసీ అధ్యక్షుడి హోదాలో మాట ఇచ్చి, నేడు ఆ హామీని గాలికొదిలేయడం చేర్యాల ప్రజలను వంచించడమే" అని విమర్శించారు. చేర్యాల ప్రాంతానికి ఉన్న అన్ని అర్హతలను పరిగణనలోకి తీసుకుని డివిజన్ ఏర్పాటు చేయాలని అసెంబ్లీలో నాలుగు సార్లు విన్నవించినా ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజాస్వామ్య పద్ధతిలో తమ ఆవేదనను వెళ్లబోసుకునే హక్కు ప్రజలకు లేదా? అని ఆయన ప్రశ్నించారు. గన్ పార్క్ వద్ద అరెస్టు చేసిన జేఏసీ నేతలను, విద్యార్థులను ఎటువంటి నిబంధనలు లేకుండా తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తన మొండి వైఖరిని వీడి చేర్యాల ప్రజల ఆకాంక్షను నెరవేర్చే వరకు బాధితుల పక్షాన అసెంబ్లీ లోపల, బయట తన పోరాటం కొనసాగుతుందని పల్లా రాజేశ్వర్ రెడ్డి స్పష్టం చేశారు.

## నేరాల నియంత్రణకు
# సీసీ కెమెరాలు ఉపయోగపడుతాయి

- ఐపీఎస్ ఆయేషా పాతిమా
- తొగుట మండలం ఘనపురంలో సీసీ కెమెరాల ఏర్పాటు





**తొగుట, మార్చి 26(ప్రజాజ్యోతి):** గ్రామాల్లో అసాంఘిక కార్యక్రమాలు జరుగకుండా నియంత్రించడానికి సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని ఐపీఎస్ ఆయేషా పాతిమా తెలిపారు. తొగుట మండలం ఘనపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను గురువారం తొగుట సిఐ ఎస్.కే లతీఫ్ తో కలిసి ఐపీఎస్ ఆయేషా పాతిమా ప్రారంభించారు. సిద్దిపేట సీపీ ఉత్తర్వుల మేరకు సిద్దిపేట సురక్ష నేత్ర ప్రోగ్రాం లో భాగంగా తొగుట మండలం లోని ఘనపూర్ గ్రామం లో తొగుట సిఐ లాతీఫ్, ఎస్సై రవికాంత్ రావు ల ప్రోద్భలంతో ఏర్పాటు చేసిన ఐదు నూతన సీసీ కెమెరాలని ఐపీఎస్ అయేషా ఫాతిమా ప్రారంభించిన అనంతరం ఏర్పాటు చేసిన సమావేశం ఆమె మాట్లాడుతూ నేర నిర్ధారణ, నేర నివారణ లో వాటి పాత్ర ఎంతగానో ఉంటుందని, గ్రామం లో అసాంఘిక కార్యక్రమాలు వంటివి జరగకుండా ఈ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. సిద్దిపేట సీపీ ఎంతో ప్రతిష్టత్మాకంగా తీసుకున్న ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు అయి తమ వంతు సహాయంగా కెమెరా ల ఏర్పాటుకు సహకరించాలని సూచించారు. గ్రామం లో కెమెరాల ఏర్పాట కు సహకరించిన గ్రామ సర్పంచ్ గంగసాని రాజి రెడ్డి, పుల్లగూర్ల రాజిరెడ్డి లను శాలువాతో సన్మానించారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేసిన గ్రామ పోలీస్ అధికారి రాజేందర్ రెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ మాధవి, గ్రామ ఉప సర్పంచ్ బోధనం రమేష్, మాజీ ఎంపీటీసీ కొమ్ము శరత్, వార్డు మెంబర్ లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నేటి నుండి సీతారాంపూర్'లో
# శ్రీరామగిరి క్షేత్ర బ్రహ్మోత్సవాలు

నేడు సీతారాముల కళ్యాణోత్సవం

**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)** మండలంలోని సీతారాంపూర్ గ్రామం(శ్రీరామగిరి క్షేత్రం)లో వెలసిన శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు నేటి నుంచి వైభవంగా ప్రారంభం కానున్నాయి. శ్రీ సీతారామ సేవా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు ఈ ఆధ్యాత్మిక వేడుకలను నిర్వహించనున్నారు. ఉత్సవాల్లో భాగంగా తొలిరోజైన శుక్రవారం స్వామివారి కళ్యాణోత్సవం, అనంతరం అన్నప్రసాద వితరణ, పల్లకి సేవ నిర్వహిస్తామని ఆలయ ధర్మకర్తలు హరి ప్రసాద్ శర్మ తెలిపారు. రెండవ రోజు శనివారం సామూహిక సత్యనారాయణ వ్రతాలు, ఆదివారం చండీ సప్తశతీ మహాయాగం, పూర్ణాహుతి కార్యక్రమాలు ఉంటాయని పేర్కొన్నారు. ఈ వేడుకలకు శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతీ స్వామి, శ్రీ పూజ్య వెంకటస్వామి మహారాజ్ గారు హాజరై భక్తులకు అనుగ్రహ భాషణం చేయనున్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

# వంట గ్యాస్‌తో సామాన్య ప్రజలకు తప్పని తిప్పలు

- ఎల్పిజి గ్యాస్ బుక్ చేసిన డెలివరీ కాకపోవడంతో ఆందోళన చెందుతున్న ప్రజలు
- పలు హోటలలో కమర్షియల్ గ్యాస్ వాడాల్సి ఉన్న డొమెస్టిక్ గ్యాస్ వాడడంతో ఇబ్బందుల కొరత ఏర్పడుతుందని పలువురు ఆరోపణ
- సివిల్ సప్లై అధికారులు హోటళ్లపై ఎల్పిజి సిలిండర్లు వాడుతున్నారా లేక కమర్షియల్ సిలిండర్లు వాడుతున్నారా ఇలాంటి తనిఖీలు లేకపోవడమే కొత్త కారణం కావచ్చు అంటున్నారు ప్రజలు






**మనోహరాబాద్, మార్చ్ 26 ( ప్రజా జ్యోతి)** మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని ఎల్పిజి గ్యాస్ కొరత ఎక్కువ ఏర్పడుతుంది. గ్యాస్ బుక్ చేసిన సమయానికి రాకుండా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. గతంలో రోజువారీగా ఎల్పిజి గ్యాస్ బుక్ చేయకున్నా ఇంటి ముందర ఉండేది అలాంటి గ్యాస్ వెహికల్ అడ్రస్ లేకుండా పోయిందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వంట గ్యాస్ లేక గృహిణిలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని గ్యాస్ ఏజెన్సీల పై అటు ప్రభుత్వంపై విరుచుకుపడుతున్నారు. పలు హోటలలో ఎల్పిజి వంటగ్యాస్ వాడుతుండడంతో కమర్షియల్ గ్యాస్ వాడకపోవడంతోనే ఇలాంటి ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని మహిళలు గ్యాస్ ఏజెన్సీ లపై ప్రభుత్వాలపై మండిపడుతున్నారు. యుద్ధం పేరుతో సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని రానున్న రోజుల్లో నిత్యవసర సరుకులు కూడా ధరలు పెరిగే అవకాశాలు ఉన్నాయా అనే కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే సామాన్య ప్రజల పై భారం లేకుండా చూడాల్సిన బాధ్యత ఎంత ఉందని గృహిణిలో వేడుకుంటున్నారు. ఇలాగే ధరలు కొనసాగితే రానున్న రోజుల్లో రాజకీయాల నాయకులకు పుట్టగతులు ఉండవని ఉచిత పేరుతో ఓట్లు వేయించుకొని మోసాలకు పాల్పడుతున్న ప్రభుత్వాలను ప్రతిపక్షాలు ఎందుకు ఎండగట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సందేహాలు మొదలవుతున్నాయి.

# రాములోరి లగ్గానికి రారండోయ్

- సీతారాముల కల్యాణానికి ఏర్పాట్లు పూర్తి
సర్వాంగ సుందరంగా ముస్తాబైన ఆలయాలు






**చిన్నకోడూరు, మార్చి 26 (ప్రజా జ్యోతి):** శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని చిన్నకోడూరు మండలంలో నేడు నిర్వహించనున్న శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి సర్వం సిద్ధమైంది. మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లోని శ్రీరామాలయాలు పూలతోరణాలు, విద్యుత్ దీపాలంకరణలు, రంగురంగుల అలంకరణలతో భక్తులను ఆహ్లాదపరుస్తున్నాయి. రాములోరి లగ్గం కోసం ఆలయాలు సర్వాంగ సుందరంగా ముస్తాబై, ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. మండల కేంద్రమైన చిన్నకోడూరు లోని శ్రీ సంతాన వేణుగోపాల స్వామి ఆలయం, మాచాపూర్ లోని రామలింగేశ్వర స్వామి ఆలయం, సలంద్రి రామలింగేశ్వర స్వామి,చంద్లాపూర్ గ్రామంలో శ్రీ లక్ష్మీ రంగనాయక స్వామి ఆలయాలతో పాటు ఆయా గ్రామాలలో సీతారాముల కళ్యాణం జరగనుంది. ఉదయం నుండే ఆలయాలలో ప్రత్యేక పూజలు అర్చనలు అభిషేకాలు నిర్వహించి మంగళ వాయిద్యాల నడుమ శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం నిర్వహించనున్నారు. రామలూరి కళ్యాణాన్ని వీక్షించేందుకు రానున్న భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయాలలో నిర్వాహకులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. కళ్యాణం అనంతరం శ్రీరామ నామాలతో సీతారాముల ఉత్సవ విగ్రహాలను ఆయా గ్రామాల్లోని పురవీధుల్లో ఊరేగించనున్నారు.

**కళ్యాణాన్ని తిలకిస్తే శుభాలు**
**వేద పండితులు చంద్రశేఖర శర్మ**

సీతారాముల కల్యాణాన్ని వీక్షిస్తే శుభాలు జరుగుతాయి. ప్రతి ఏటా కళ్యాణ మహోత్సవానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తారు. ఎవరికి ఇబ్బందులు రాకుండా ప్రత్యేక ఏర్పాట్లను నిర్వహిస్తూ ఎప్పటికప్పుడు ఏర్పాట్ల పనులను సమీక్షిస్తున్నాం. రాముల వారి కళ్యాణం భక్తి పారవశ్యానికి, హిందూ ఆధ్యాత్మిక సాంప్రదాయానికి ప్రతీతి..

# ఇసుక రవాణా కొండ గుట్టలు కొల్లగొట్టింది మీరు

- అభివృద్ధి కోసం పని చేసే నాయకుడు మనోహర్ రెడ్డి
- గతంలో పంచాయతీకి 50 లక్షల అనడం వట్టి బూటకం
- తప్పుడు ప్రొసీడింగులతో మాయ చేశారు
- మా నాయకుడిపై బురద రాజకీయాలు చేయడం మానుకోవాలి
- గతంలో గనులు పంచుకున్న ఘనులు మీరు
- పదేళ్ల పాలనలో ఏం చేశారని విమర్శలు
- సర్పంచు ఏ పార్టీ అని చూడలేదు అభివృద్ధి కోసం నిదులిచ్చాం
- కుళ్ళు రాజకీయాలు చేయని నాయకుడు మా ఎమ్మెల్యే
- కాంగ్రెస్ పార్టీ సీనియర్. నాయకుడు నాగప్ప
- పలు గ్రామాలకు చెందిన సర్పంచులు యువ నాయకులు





**తాండూరు మార్చ్ 26 ప్రజా జ్యోతి :** పదేళ్ల పాలనలో కుళ్ళు కుతంత్ర రాజకీయాలు చేసింది బిఆర్ఎస్ పార్టీకి చెందిన వారేనని మాపైనే విమర్శలు చేయడం తగదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జెన్నె నాగప్ప, పలు గ్రామాలకు చెందిన సర్పంచులు యువ నాయకులు బిఆర్ఎస్ నాయకులను నియచ్చరించారు . గురువారం రోజు తాండూరు మండలం గౌతాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెన్నె నాగప్ప నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం రాజకీయాలను పక్కన పెట్టిన ఏకైక నాయకుడు తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ని గుర్తు చేశారు. మా నాయకుడితో మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డిని పోల్చడం సరికాదన్నారు. కాంగ్రెస్ సర్పంచిగా ఉన్న బిఆర్ఎస్ సర్పంచ్ ఉన్న ఆ గ్రామ అభివృద్దే లక్ష్యంగా నిధులు కేటాయించిన ఘనత మా ఎమ్మెల్యే కే దక్కుతుందని చెప్పారు. అవగాహన లోపంతో సరే నేను నాయకత్వం లేకపోవడం కారణంగానే లేనిపోని విమర్శలకు తెర లేపుతున్నారని చెప్పారు. మీ నాయకుడు డ్రగ్స్ కేసులో జైలుకు వెళ్ళాడు ఆ బాధ్యతలు చేపట్టడానికి ఉరుకులు పరుగులు పెడుతున్నారని బి ఆర్ ఎస్ నాయకులను విమర్శించారు. చంద్రవంచకు చెందిన ఓ నాయకుడు చెప్పిన మాటలు వింటుంటే ఆశ్చర్యం వేస్తుందన్నారు. ఎన్నో ఏండ్లుగా ఎదురు చూస్తున్నా కోటపల్లి అభివృద్ధికి ఇసుక రవాణా చేస్తే తప్పేముందని ప్రశ్నించారు. ఎంతోమందికి సాగునీరు అందించే ప్రాజెక్టు అభివృద్ధి చేయడం మీకు ఇష్టం లేనట్టు ఉందని విమర్శించారు. అంతేకాకుండా గ్రామాలే అభివృద్ధి చెందడం కాదు హైదరాబాద్,తాండూరు రోడ్డు అద్వానంగా మారడంతో ప్రత్యేక నిధులు తీసుకువచ్చి రోడ్డును అభివృద్ధి చేసిన ఘనత తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికే దక్కుతుంది అన్నారు. లేనిపోని విమర్శలు మానుకొని గ్రామాలలో అభివృద్ధి పనులు జరుగుతున్న తీరును చూసి మురిసిపోవలన్నారు. అబద్ధలతో ప్రజలను మోసగించినట్లే కాంగ్రెస్ పార్టీపై బురదజల్లే రాజకీయాలు మానుకోవాలని గుర్తు చేశారు. జిన్గుర్తి గ్రామ అభివృద్ధి కోసం రూ 17లక్షల నిధులు కేటాయిస్తే నిధులే రావడం లేదు అనడం తగదన్నారు. అంతేకాకుండా చెంగోలు గ్రామానికి పది లక్షల 50 వేల నిధులు విడుదల చేస్తే తీర్మానాలు ఇవ్వక వెనక్కి పంపించే పరిస్థితి వచ్చింది అన్నారు. అదేవిధంగా ప్రభుత్వ గని భూమిని పంపకాలు చేసే పనిలో మీ నాయకులు నిమగ్నమైన విషయం మర్చిపోయారని ప్రశ్నించారు. గనుల భూములనే పంపకాలు చేసుకునే ఘనులు మీరని విమర్శించారు. ఎట్టి పరిస్థితిలోనూ ఆ భూమిని కాపాడుతాం అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నర్సయ్య గౌడ్, సర్పంచ్లు సుదర్శన్ రెడ్డి,పటేల్ విజయ్ కుమార్, రాజ్కుమార్,పురుషోత్తం రెడ్డి,చరణ్, సీనియర్ నాయకులు రాజు, మల్ రెడ్డి, రాజు రెడ్డి, జర్నప్ప, ఉదయ్ భాస్కర్ రెడ్డి, రాజ శేఖర్ రెడ్డి, జి రాములు,



## శంకర కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

ప్రజలను విశేష స్పందన సర్పంచ్ కొకట్ రాజేందర్ రెడ్డి

**యాలాల్ (మార్చి 26) ప్రజాజ్యోతి :** మండల పరిధిలోని కొకట్ గ్రామంలో శంకర కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున హాజరై తమ కంటి పరీక్షలు చేయించుకున్నారు. వైద్యులు మొత్తం 66మంది రోగులకు కంటి పరీక్షలు నిర్వహించగా అందులో 16 మందికి శస్త్రచికిత్స అవసరం ఉందని గుర్తించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేయడంతో పాటు, ఆపరేషన్ అవసరమైన రోగులను తదుపరి చికిత్స కోసం ఆసుపత్రికి రిఫర్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొకట్ రాజేందర్ రెడ్డి స్థానిక ప్రజాప్రతినిధులు,నాయకులు మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు. గ్రామ ప్రజలకు ఉపయోగపడే విధంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత నిర్వహించాలని స్థానికులు కోరారు.



## లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులు

అందజేసిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హనుమంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ మార్చ్ 26(ప్రజా జ్యోతి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో పలువురు పేద ప్రజలు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ, చికిత్స ఖర్చులకు సరిపడా ఆర్థిక స్థోమత లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో వారు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి సంప్రదించగా, ఆయన వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం ఆర్థిక సహాయం మంజూరు చేయించారు. బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ మంజూరి పత్రాలు (చెక్కులు) అందజేశారు. దూలపల్లి వాసులు మేఘన డప్పు రూ .30,000/-, జీడిమెట్ల వాసులు వీరమళ్ళ శ్రీ రాములు రూ. 60,000/-, కుత్బుల్లాపూర్ వాసులు సావిత్రి మానెనూర్ రూ. 41,000/-, బహదూర్ పల్లి వాసులు ఆర్. సతీష్ రూ. 55,000/-, దూలపల్లి వాసులు తుడుము రాజ్ కుమార్ రూ.17,500/- ఈ సందర్భంగా హన్మంతన్న మాట్లాడుతూ, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేద ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని, అనారోగ్యం బారిన పడిన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## తాండూరులో టాస్క్ పోర్స్ పోలీస్‌ల దాడులు

- 6 క్వింటాళ్ల కల్తీ అల్లం పట్టివేత
- వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ స్నేహమేహ్రా
- టాస్క్ పోర్స్ పోలీసులు





**తాండూరు మార్చ్ 26 ప్రజా జ్యోతి :** తాండూరు పట్టణం లో టాస్క్ ఫోర్స్ పోలీసులు మెరుపు దాడులు నిర్వహించారు. ఇట్టి దాడులలో 600 కేజీల కల్తీ అల్లం వెల్లుల్లి పేస్ట్‌ను పట్టుకుని అల్లం తరలిస్తున్న వాహనంను స్వాధీనం చేసుకుని అల్లం పేస్టును సీజ్ చేశారు. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ పోలీసుల బృందం మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్రానికి చెందిన నకిలీ అల్లం పేస్టును తయారు చేసే ముఠా తాండూరు ప్రాంతంలో విక్రయిస్తున్నట్లు వచ్చిన నమ్మదగిన సమాచారంతో వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఆదేశాల మేరకు జిల్లా టాస్క్ ఫోర్స్ ఇంచార్జ్ ఇన్స్పెక్టర్ ఎస్ కే అన్వార్ పాషా నేతృత్వంలోని బృందం దాడులు నిర్వహించారు. ఇట్టి దాడులలో భారీ ఎత్తున విక్రయిస్తున్న కల్తీ అల్లం వెల్లుల్లి పేస్ట్ తయారీ ముఠాను పట్టుకున్నట్లు వెల్లడించారు. కల్తీ అల్లం పేస్టును ఇతర ప్రాంతాలలో విక్రయించడం కోసం ఉప యోగించే వాహనం కేఎ 39, 9028 నంబర్ గల వాహనాన్ని కూడా పోలీసులు సీజ్ చేశామని చెప్పారు. కేసు వివరాలపై జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యాలు దెబ్బతినేలా లాభార్జనే ధ్యేయంగా కల్తీ పదార్థాలను విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తాండూరులోని పాత కూరగాయల మార్కెట్ ప్రాంతానికి చెందిన రేపాల శ్రీధర్ (47) అనే వ్యక్తి ఈ కల్తీ అల్లం వెల్లుల్లి పేస్ట్‌ను విక్రయిస్తున్నట్లు వెల్లడించారు. ఇలాంటి ఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా గట్టి నిఘా ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఈ దాడులలో జిల్లా టాస్క్ పర్స్ పోలీసులతో పాటు స్థానిక పోలీసులు పాల్గొన్నారు.

## 20 ఏండ్లుగా మున్సిపల్ ఆస్తి ఎగ్గొట్టిన వ్యాపారులు!







- బడా బాబుల చేతిలో బిసి కాంప్లెక్స్ వ్యాపార సముదాయాలు
- రాజకీయ ప్రోత్భలంతో కొనసాగింపు
- రూ 23 లక్షల 80 వేల ఆస్తి పన్ను బకాయి!

**తాండూరు మార్చ్ 26 ప్రజా జ్యోతి :** వికారాబాద్ జిల్లా తాండూర్ నడిబొడ్డున గల బిసి స్మశాన వాటిక స్థలంలో 20 ఏండ్ల క్రితం నిర్మించిన దుకాణ సముదాలకు మున్సిపల్ శాఖ నుండి ఏవిధమైన అనుమతులు పొందలేదు. అప్పట్లో కొందరు పేద బీసీ వర్గాల జీవనోపాధి కోసం నిర్మించిన దుకాణా సముదాయాలను డబ్బు ఆర్థిక బలంతో కొందరు కుమ్మక్కై బడా బాబులు దుకాణ సముదాలను దక్కించుకున్నారు. అప్పటినుండి ఈ దుకాణ సముదాయాలను ఇతర వ్యాపారస్తులకు అద్దెకు ఇచ్చి సొంత ఆస్తిలా కొనసాగిస్తున్నారు. మున్సిపల్ అనుమతి లేకపోవడంతో దుకాణ సముదాయాలకు మున్సిపల్ శాఖ ద్వారా అనుమతి నంబర్లు కూడా కేటాయించలేని పరిస్థితి దాపూరించింది. దీంతో నెలవారీగా అద్దెను చెల్లిస్తూ కొందరు వ్యాపారస్తులు తమ వ్యాపారాలను దర్జాగా కొనసాగిస్తున్నారు. ఓవైపు నిర్మాణం సమయంలో అనుమతులు తీసుకోలేదు. ఒక్కో దుకాణానికి సుమారు గా రూ 3500 రూపాయలు చెల్లించాల్సిన (టాక్స్) ఆస్తి పన్ను మున్సిపల్ శాఖకు చెల్లించకుండానే ఎగ్గొట్టి వ్యాపారాలను కొనసాగిస్తున్నారు. సుమారు ఏడాదికి ఆస్తి పన్ను 34 దుకాణ సముదాయాలకు రూ 1లక్ష19 వేలు చెల్లించాల్సి ఉంటుంది. ఇలా చూస్తే గత 20 సంవత్సరాలకు ఆస్తి గాను ఆస్తి పన్ను రూ 23 లక్షల 80 వేలు చెల్లించాల్సి ఉండగా ఒక్క పైసా కూడా చెల్లించలేదని మున్సిపల్ శాఖ అధికారులే స్వయంగా చెబుతున్నారు. ఇలా అక్రమంగా నిర్మించిన వ్యాపార సముదాయాలకు అస్తిపన్ను చెల్లించకపోవడంతో నష్టాల ఊబిలో మునిసిపల్ శాఖ పోవడం ఖాయమని పలువురు హెచ్చరిస్తున్నారు.

**ఆస్తి పనులు చెల్లింపుకు నోటీసులు జారీస్తాం**

**మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి :** తాండూరు పట్టణం హైదరాబాద్ రోడ్డు మార్గంలోని బీసీ కాంప్లెక్స్ దుకాణ సముదాయాల ఆస్తిపన్ను బకాయిలపై త్వరలోనే నోటీసులు జారీచేస్తామని మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదాయాన్ని పెంచే విధంగా ఆస్తి పన్ను వసూల్ పై ప్రత్యేక దృష్టి పెట్టామని చెప్పారు. ప్రభుత్వ ఆదాయానికి ఆటంకం కలిగించే ఎంతటి వారైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని చెప్పారు. అదేవిధంగా ఆస్తి పన్ను చెల్లించేందుకు అందరూ సహకారం ఉండాలని కోరారు.

## మట్టిలో మాణిక్యాలను తీయడం ఉపాధ్యాయులకే సాధ్యం



**కొడంగల్ మార్చ్ 26 ప్రజాజ్యోతి :** మట్టిలో ఉన్న మాణిక్యాలను వెలికి తీయడం ఉపాధ్యాయులకు మాత్రమే సాధ్యమవుతుందని కొడంగల్ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ శంకర్ నాయక్ అన్నారు. ఇటీవల వెలువడిన గురుకుల పాఠశాల ఫలితాలలో మున్సిపల్ పరిధిలోని మూడో వార్డు పాత కొడంగల్ తండా ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న 11 మంది విద్యార్థులు గురుకుల పరీక్షలు రాయగా అందులో పది మంది విద్యార్థులు ఎంపిక కావడం ఎంతో హర్షనీయమని అన్నారు. గురువారం మూడో వార్డు పరిధిలోని పాతా కోడంగల్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ నాయక్, ఉపాధ్యాయులు శివ కుమార్‌లు విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడం వల్లనే పదిమంది విద్యార్థులు గురుకుల పాఠశాలకు ఎంపికవడం తో పాత కొడంగల్ తండా కె గర్వకారణమన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ శంకర్ నాయక్ వెంట పలువురు పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## అసంపూర్తిగా మిగిలిన లింక్ రోడ్లను పూర్తి చేయాలి

- అసెంబ్లీలో పిఎసి చైర్మన్ ఆర్కెపూడి గాంధీ





**శేరిలింగంపల్లి, మార్చ్ 26 (ప్రజాజ్యోతి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గంలో అసంపూర్తిగా మిగిలిపోయిన లింక్ రోడ్ల ను పూర్తి చేయాలని ఈ రోజు అసెంబ్లీ లో శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని హైటెక్ సిటీ గౌసియా కేఫ్ నుండి కొత్తగూడా హర్ష టాయోట వరకు 100 ఫీట్ల రోడ్డు, అపర్ణ హిల్ పార్క్ నుండి గంగారాం హనుమాన్ దేవాలయం వద్ద జాతీయ రహదారికి కలిపే లింక్ రోడ్డు, నల్లగండ్ల రత్నదీప్ సూపర్ మార్కెట్ నుండి శేరిలింగంపల్లి జోనల్ ఆఫీస్ వరకు కలిపే లింక్ రోడ్డు, ముంబాయి జాతీయ రహదారి ఎన్ హెచ్ 65 మై హోమ్ జ్యువెల్ నుండి వయా రైల్వే ట్రాక్ మీదుగా జోనల్ కార్యాలయం కు కలిపే ఫ్లై ఓవర్, లింక్ లింక్ రోడ్డు పనులను ప్రథమ ప్రధాన్యతగా గుర్తించి వెంటనే పూర్తి చేయాలని పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ల అసెంబ్లీ వేదికగా మాట్లాడటం జరిగినది. ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ .. శేరిలింగంపల్లి నియోజకవర్గం లో తెలంగాణ రాష్ట్రం లోనే అత్యధిక ప్రజానీకం నివసిస్తున్న ప్రాంతం మరియు అత్యధిక ట్రాఫిక్ ప్రాంతం అని గతంలో నాలుగు ఐదు లింక్ రోడ్లు మంజూరై సగం పనులు పూర్తి అయి ఉన్నవి అని

**కొత్త లింక్ రోడ్ల ఆవశ్యకత :**

1.హైటెక్స్ గౌసియ కేఫ్ నుండి కొత్తగూడా హర్ష టాయోట వరకు 100 ఫీట్ల రోడ్డు పనులు

2అపర్ణా హిల్ పార్క్ నుండి గంగారాం చెరువు వద్ద హనుమాన్ దేవాలయం వద్ద జాతీయ రహదారికి కలిపే లింక్ రోడ్డు పనులు. 3.నల్లగండ్ల రత్న దీప్ సూపర్ మార్కెట్ నుండి శేరిలింగంపల్లి జోనల్ ఆఫీస్ వరకు కలిపే లింక్ రోడ్డు పనులు. 4.ముంబాయి జాతీయ రహదారి(ఎన్నో హెచ్ 65) మై హోమ్ జ్యూవెల్ నుండి వయా రైల్వే ట్రాక్ మీదుగా జోనల్ కార్యాలయం కు కలిపే ఫ్లై ఓవర్, లింక్ రోడ్డు పనులు. మంజూరి అయి సగం పనులు పూర్తి అయినవి అని, వీటిని ప్రథమ ప్రాధాన్యతగా తీసుకొని,ప్రత్యేక శ్రద్ధ పెట్టి పూర్తి చేయాలని,అధికారుల కొరత,భూ సేకరణ అధికారుల కొరత వలన రోడ్లు సగం లో ఆగిపోయినవి అని,అధికారులను నియమించి, ప్రథమ ప్రాధాన్యత గా తీసుకోవాలని, అసంపూర్తిగా మిగిలిపోయిన లింక్ రోడ్ల ను త్వరితగతిన పూర్తి చేసి ట్రాఫిక్ రద్దీని తగ్గించాలని, ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని ముఖ్యమంత్రి కి విన్నవించుకుంటున్నాను అని పిఎసి చైర్మన్ గాంధీ అసెంబ్లీ వేదికగా మాట్లాడటం జరిగినది. ఈ లింక్ రోడ్లు పూర్తి చేయడం వలన ప్రజలకు ట్రాఫిక్ తగ్గి ,సమయం,వాహనాల ఇంధనం తగ్గునని,ప్రజలకు కొంత సాంత్వన చేకూరునని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేసారు

## ఎస్సీ రిజర్వేషన్ సుప్రీం తీర్పుపై బిజెపి నాయకుల హర్షం

అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి స్వీట్లు పంచుకున్న నాయకులు



**అబ్దుల్లాపూర్ మెట్టు మార్చి 26 (ప్రజాజ్యోతి) :** భారతీయ జనతా పార్టీ( బిజెపి) జిహెచ్ఎంసి తొర్రూర్,తుర్కయంజాల్ 53,56 డివిజన్ ల బిజెపి నాయకులు ఎలిమినేటి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఎస్సీ రిజర్వేషన్లపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుపై హర్షం వ్యక్తం చేస్తూ తుర్కయంజాల్ సాగర్ హైవే చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి స్వీట్లు పంచుకున్న బిజెపి నాయకులు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు బచ్చిగళ్ల రమేష్ మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్లపై అత్యున్నత న్యాయ స్థానమైన సుప్రీంకోర్టు చారిత్రత్మాక తీర్పును స్వాగతిస్తున్నామన్నారు. దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీం కోర్ట్ ఆఫ్ ఇండియా ఇటీవల ఇచ్చిన తీర్పులో కాన్స్టిట్యూషన్ షెడ్యూల్ కులాలు ఆర్డర్ నెంబర్ 1950 క్లాజ్ 3 నియమాలను మరోసారి స్పష్టం చేసింది.ఆర్డర్ ప్రకారం షెడ్యూల్ కుల హక్కులు కేవలం హిందూ, సిక్కు, బౌద్ధ మతాలను అనుసరించే వారికి మాత్రమే వర్తిస్తాయి.ఇతర మతాలకు మారిన వ్యక్తులు షెడ్యూల్ కుల రిజర్వేషన్ ప్రయోజనాలు వర్తించమని గౌరవ న్యాయస్థానం పేర్కొంది. మతమార్పిడి ద్వారా లేదా అక్రమ మార్గాల్లో రిజర్వేషన్ లబ్ధి పొందటానికి చేసే ప్రయత్నాలు అర్హులైన దళితులకు నష్టం కలిగిస్తాయని సుప్రీంకోర్టు అభిప్రాయ పడింది. అసలైన లబ్ధిదారులకు రిజర్వేషన్ ప్రయోజనాలు చేరేలా ఈ చారిత్రాత్మక తీర్పు ఇచ్చినందుకు సుప్రీంకోర్టుకు మా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నామన్నారు. మతమార్పిడి ద్వారా మతం మార్చుకునే ఎస్సీలు నిజమైన హిందూమత ఎస్సీలకు అన్యాయం జరుగుతుందని కాబట్టి మతం మారినటువంటి వ్యక్తులకు రిజర్వేషన్ వర్తించదని చెప్పేసి సుప్రీంకోర్టు స్పష్టం చేసిందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలా రైతు సేవా సహకార సంఘం మాజీ వైస్ చైర్మన్ కొత్తరామిరెడ్డి, బిజెపి రాష్ట్ర ఎస్సి మోర్చ నాయకులు కొంద్రు పురుషోత్తం,తూళ్ల నర్సింహా గౌడ్,పలుస శ్రవణ్ కుమార్ గౌడ్, నాయిని సంజీవ రెడ్డి, నందగిరి సురేష్,గుండా కృష్ణ, కంచినాని దాస్, మారగొని విశాల్ గౌడ్, దారా వెంకటేష్, కుంభం శివ, ఖానాపూరం రాము, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

కలెక్టర్ దీపక్ తివారి



**వికారాబాద్ ప్రతినిధి, మార్చి26( ప్రజా జ్యోతి) :** జిల్లాలో జరుగుతున్న సి.సి రోడ్లు, అంగన్వాడీ భవనాలు, ఎస్‌హెచ్‌జీ భవనాలు, స్కూల్ కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులను లక్ష్యాలకు అనుగుణంగా 100 శాతం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్ నుంచి అన్ని మండలాల ఎంపీడీవోలు, ఎంపీవోలు, ఏఈలు, డీఈలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటికే గ్రౌండింగ్ అయిన పనులను త్వరితగతిన పూర్తి చేసి, ఎంబీ రికార్డులను సమర్పించాలని సూచించారు. ముఖ్యంగా కాంపౌండ్ వాల్ పెయింటింగ్, అంగన్వాడీ,ఎస్‌హెచ్‌జీ భవనాల రూఫ్, స్లాబ్ స్థాయిలో ఉన్న పనులను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ముందుగా మంజూరైన పనులను ఆలస్యం లేకుండా పూర్తి చేసి నివేదికలు పంపించాలని పేర్కొన్నారు. ఇంకా గ్రౌండింగ్ కాని పనులను తప్పనిసరిగా ప్రారంభించాలన్నారు. ప్రతి మండలానికి కేటాయించిన లక్ష్యాల ప్రకారం అంగన్వాడీ, గ్రామ పంచాయతీ, ఎస్‌హెచ్‌జీ భవనాల పనులను పూర్తిచేసి ఎంబీ రికార్డులు సమర్పించాలని సూచించారు. అదేవిధంగా గ్రామాల్లో ఇంటి పన్ను వసూళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టి వంద శాతం వసూలు చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్, ట్రైనీ కలెక్టర్ హర్ష చౌదరి, జిల్లా పరిషత్ సీఈఓ సుధీర్, డీఆర్‌డీఓ శ్రీనివాస్, పంచాయతీ రాజ్ ఈఈ ఉమేష్, జిల్లా పంచాయతీ అధికారి జయసుధతో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు గొప్ప వరం బికేఆర్



**కుత్బుల్లాపూర్ మార్చ్(ప్రజా జ్యోతి) :** 26నియోజకవర్గంలోని 294 పోచంపల్లి కొల్తూరి ఐలమ్మ గండి మైసమ్మ 60 గజాలు ఇందిరమ్మ కాలనీ సాజిదా బేగం ,అశోక్ యాదవ్ ,296 ఎస్ దీప గాగిలాపూర్ పరిధికి చెందిన వారు అనారోగ్యంతో నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వీరు కాంగ్రెస్ పార్టీ నాయకులు బి కేర్ ఫౌండేషన్ అధ్యక్షులు బొంగునూరి కిషోర్ రెడ్డి సంప్రదించారు వెంటనే స్పందించిన కిషోర్ రెడ్డి సీఎం సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా 60.000 చెక్కులు ఆర్థిక సాయం మంజూరు చేయించారు ఈ మంజూరు పత్రాలను 294 కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం సహాయనిధి పేదలకు గొప్ప వరమని ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండి ఎలాంటి సమస్య అయినా తన దృష్టికి వస్తే ప్రజలకు అందుబాటులో ఉండి సమస్య పరిష్కారమయ్యే వరకు కృషి చేస్తానని తెలియజేశారుఈ కార్యక్రమంలో 294 డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎ ఆర్ సాదు యాదవ్ నాచారం కృష్ణ మహేష్ ముదిరాజ్ నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రికి అవసరమైన పరికరాల ప్రతిపాదనలు సమర్పించాలి

పెద్దపల్లి,మార్చి–26( ప్రజాజ్యోతి )
రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఆసుపత్రికి అవసరమైన పరికరాల ప్రతిపాదనలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టర్



రామగుండం జనరల్ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అవుట్ పేషెంట్ విభాగాలు, క్రిటికల్ కేర్ సెంటర్, ఎస్ఎన్‌సీయూ, ఎక్స్‌రే, అల్ట్రాసౌండ్, చిన్నపిల్లల విభాగం, ఫిజియోథెరపీ విభాగాలను పరిశీలించారు.ఆసుపత్రిలో అదనంగా ఎక్స్‌రే యంత్రం, అల్ట్రాసౌండ్ ఏర్పాటు చేయాలని సూచించిన కలెక్టర్, ఫిజియోథెరపీ విభాగానికి అవసరమైన సిబ్బంది నియామకం చేపట్టాలని పేర్కొన్నారు. సదరం విభాగంలో చేసిన ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు.నూతన బ్లాక్‌లోని అవుట్ పేషెంట్ గదులను పరిశీలించిన కలెక్టర్, వైద్యులు సమయపాలన పాటిస్తూ రోగులకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు.అనంతరం ఎన్‌టీపీసీ సీఎస్ఆర్ నిధులతో గోదావరిఖనిలో నిర్మించిన ప్రభుత్వ షెడ్యూల్ కులాల బాలికల వసతి గృహాన్ని కలెక్టర్ పరిశీలించారు.ఈ పర్యటనలో వైద్య అధికారులు డాక్టర్ అరుణ, డాక్టర్ కృపాభాయ్, డాక్టర్ రాజు, నర్సింగ్ సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

- 145 MLD వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌ను పరిశీలించిన జిల్లా అధికారుల బృందం

జగిత్యాల ప్రతినిధి, మార్చి 26ప్రజాజ్యోతి:
జిల్లాలో తాగునీటి సరఫరా వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని జిల్లా అధికారుల బృందం పేర్కొంది. గురువారం ఇబ్రహీంపట్నం మండలం డబ్బా గ్రామంలోని మిషన్ భగీరథ (ఆర్‌డబ్ల్యూఎస్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 145 MLD సామర్థ్యం గల వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌ను అధికారులు సందర్శించారు. ఈ సందర్భంగా ప్లాంట్‌లోని ఫిల్టర్ హౌస్, సెడిమెం



టేషన్ ట్యాంకులు, క్లారిఫికేషన్ ప్రక్రియలను అధికారులు నిశితంగా పరిశీలించారు. నీటి శుద్ధి ప్రక్రియలో ఎక్కడా రాజీ పడకుండా అంతర్జాతీయ నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఆదేశించారు. ప్రజలకు అందే తాగునీరు పూర్తి సురక్షితంగా ఉండేలా ప్రతి దశలోనూ నా యుదగ్రామాలు, పట్టణాల్లో నీటి ఎద్దడి రాకుండా క్షేత్రస్థాయి సిబ్బందితో అధికారులు నిరంతరం సమన్వయం చేసుకోవాలి. అనంతరం మిషన్ భగీరథ కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మరమ్మత్తులు, నిరంతర సరఫరాపై దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి ఆర్డీవో నరసింహారావు, ఈఈ జానకి, డీఈ జలంధర్ రెడ్డి, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఇంజనీర్లు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## నిరుపేదలకు ప్రతినెలా ఉచితంగా 10 కిలోల బియ్యం పంపిణీ

ఇల్లంతకుంట మార్చ్ 26(ప్రజా జ్యోతి)
రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల నర్సక్కపేట గ్రామంలో నిరుపేద లకు ఉచితంగా ప్రతి నెల 10 కేజీల బియ్యం పంపిణీ చేస్తున్న గ్రామ సర్పంచ్ భేంద్రం శెంకరమ్మ ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామంలో నీరపేదలకు ప్రతీ ఒక్కరికీ ప్రతి నెల 10 కిలోల జైశ్రీరామ్ బియ్యం ఐదు సంవత్సరాల పాటు అందజేయడం జరుగుతుందన్నారు, నన్ను గెలిపించిన ప్రజల ఋణం తీర్చుక్కుంటునన్నారు నేను చెప్పిన ప్రతి హామి నెరవేర్చుతాన



న్నారు, ఈ బియ్యం పంపిణీ కార్యక్రంలో బిటిఆర్ ఫౌండేషన్ చైర్మన్ బేంద్రం తిరుపతిరెడ్డి గ్రామ ప్రజలు లబ్దిదారులు, గ్రామ పెద్దలు, యువకులు,పలుగోన్నారు.

## తెర్లుమద్ది గ్రామంలో డ్రైనేజీ సమస్యకు తక్షణ పరిష్కారం

ముస్తాబాద్, మార్చి 26 ( ప్రజా జ్యోతి )
:ముస్తాబాద్ మండలం తెర్లుమద్ది గ్రామంలో పలువురు అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా డ్రైనేజీ సమస్యలను పరిష్కరించేందుకు సర్పంచ్ బైతి దుర్గమ్మ, పాలకవర్గం ఆధ్వర్యంలో చర్యలు చేపట్టారు. గ్రామంలోని కొన్ని కాలనీలలో డ్రైనేజీ నీరు రోడ్లపైకి వచ్చి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్న విషయాన్ని గుర్తించిన సర్పంచ్, పాలకవర్గంతో కలిసి వెంటనే



స్పందించారు.తక్షణ చర్యగా ఆరు సిమెంట్ పైపులను ఏర్పాటు చేసి డ్రైనేజీ సమస్యను పరిష్కరించారు. ఈ చర్యతో కాలనీల్లో నిల్వ నీటి సమస్య తగ్గి, ప్రజలకు ఉపశమనం కలిగింది. గ్రామ ప్రజలు సర్పంచ్ మరియు పాలకవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు.

## స్కానింగ్ సెంటర్లు నిబంధనలు పాటించకుంటే కఠిన చర్యలు: జిల్లా వైద్యాధికారి డా. సుజాత

జగిత్యాల ప్రతినిధి, మార్చి 26,(ప్రజాజ్యోతి): జిల్లాలో నిబంధనలు అతిక్రమించే స్కానింగ్ సెంటర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని, ఇప్పటికే పలు సెంటర్లకు హెచ్చరిక నోటీసులు జారీ చేశామని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జి. సుజాత తెలిపారు. గురువారం సాయంత్రం జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో ఆమె అధ్యక్షతన పి.సి. పి.ఎన్.డి.టి చట్టం–1994 జిల్లా అడ్వయిజరీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డా. సుజాత మాట్లాడుతూ.. కమిషనర్, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ ఆదేశాల మేరకు తనిఖీలు ముమ్మరం చేశామని వెల్లడించారు. ప్రతి స్కానింగ్ సెంటర్ ప్రతి నెలా 'Form F' నివేదికను ఆన్‌లైన్ పోర్టల్‌లో పొందుపరచాలి. అలాగే ప్రతి నెల 5వ తేదీలోపు సంబంధిత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో హార్డ్ కాపీలను సమర్పించాలని అన్నారు, గర్భవతిగా పేరు నమోదైనప్పటి నుండే ఆశా కార్యకర్తలు వారి ఇళ్లకు వెళ్లి తగిన కౌన్సిలింగ్ ఇవ్వాలని సీనియర్ గైనకాలజిస్ట్ డాక్టర్ కనకదుర్గ సూచించారు. ప్రస్తుతం జగిత్యాల జిల్లాలో మొత్తం 80 స్కానింగ్ సెంటర్లు




అనుమతి పొంది ఉన్నాయని అధికారులు తెలిపారు. ఈ సమావేశంలో మాతా శిశు సంరక్షణ అధికారి డాక్టర్ జైపాల్ రెడ్డి, సీనియర్ గైనకాలజిస్టులు డాక్టర్ కనకదుర్గ, డాక్టర్ విశ్వభారతి, శిశువైద్య నిపుణులు డాక్టర్ పూర్ణచందర్, స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రామకృష్ణారావు, ఎన్జీఓ సభ్యులు తౌటు రామచంద్రం, కరుణ, హెల్త్ ఎడ్యుకేటర్లు భూమేశ్వర్, శంకర్, రాజేశం, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి: జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

జగిత్యాల ప్రతినిధి,మార్చి 26(ప్రజాజ్యోతి): నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను



లబ్ధిదారులు త్వరితగతిన పూర్తి చేసుకుని గృహప్రవేశం చేయాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సూచించారు. గురువారం ఇబ్రహీంపట్నం మండలం గోధూరు గ్రామంలో నిర్మాణంలో ఉన్న వివిధ దశల ఇందిరమ్మ ఇళ్లను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ప్రభుత్వం ఒక్కో ఇంటికి 5 లక్షల రూపాయల ఆర్థిక సాయం అందజేస్తోందని తెలిపారు. లబ్ధిదారులకు భారంగా మారకుండా ఇటుక, కంకర వంటి నిర్మాణ సామాగ్రి ధరలను నియంత్రించేందుకు ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. కేటాయించిన లక్ష్యాలను (టార్గెట్లను) గడువులోపు పూర్తి చేయాలి. పనులు నెమ్మదిగా ఉన్న చోట వేగం పెంచేలా అధికారులు పర్యవేక్షించాలని, లబ్ధిదారులకు ఆర్థిక ఇబ్బందులు ఉంటే ఐకేపీసంఘాల ద్వారా రుణాలు పొందేలా చర్యలు తీసుకోవాలని, నిర్మాణ దశలను బట్టి బిల్లుల చెల్లింపులు నేరుగా లబ్ధిదారుల ఆధార్ అనుసంధానిత బ్యాంకు ఖాతాల్లోనే జమ చేయబడతాయని అన్నారు, ప్రభుత్వం నిర్దేశించిన కొలతల ప్రకారం, నాణ్యమైన పద్ధతిలో ఇళ్లను నిర్మించుకోవాలని లబ్ధిదారులకు సూచించారు.అనంతరం బేస్మెంట్, స్లాబ్ లెవల్ పనులను పరిశీలించి లబ్ధిదారులతో స్వయంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి ఆర్డీవో నరసింహారావు, ఈఈ పీఆర్ లక్ష్మణ్ రావు, హౌసింగ్ పీడీ ప్రసాద్, తహసీల్దార్, ఎంపీడీవో మరియు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వేములవాడ లో శ్రీరామ నవమి వేడుక.

వేములవాడ,మార్చ్26:ప్రజాజ్యోతి.
వేముల వాడ పట్టణంలో శ్రీరామ నవమి సందర్భంగా శ్రీ రాజ రాజేశ్వర స్వామి ఆలయం లో ప్రతి ఏటా శ్రీరామనవమి ఉత్సవాలు జరుగుతాయి శివాలయంలో వైష్ణవ సంప్రదాయం ప్రకారం ఉత్సవం జరగడం ఒక విశిష్టత ఈ కార్యక్రమానికి తండోపతండాలుగా జనము వస్తారు చాలామంది రాజన్న వద్ద రాజన్న ను భర్త గా స్వీకరించడం చేయించుకున్న వారు కల్యాణంలో పాల్గొని రాజేశ్వరి స్వామిని భర్తగా స్వీకరించి జీవిస్తారు ప్రతి సంవత్సరం వచ్చి ఉత్సవంలో పాల్గొంటారు
తరతరాలుగా వస్తున్న ఆచారం ప్రకారం రోజురోజుకు భక్తుల నమ్మకం పెరుగుతున్నది రాజన్న పేదల దేవుడు అని పేరు ఏళ్ళినాడు కుల మతాలక తీతంగా రాజన్న దర్శించుకునే భక్తుల సంఖ్య ప్రతియేట పెరుగుచున్నది . దానికి అనుబంధంగా ప్రభుత్వం వారు ఆలయాన్ని విస్తరణ పనులు చేపట్టి అభివృద్ధి చేయుచున్నారు శ్రీరామనవమి కార్యక్రమంలో అందరూ పాల్గొని జీవితాన్ని తరింప చేసుకుంటున్నారు.
వేములవాడ రాజన్న దర్శనానికి చుట్టుపక్కల రాష్ట్రాలు చత్తీస్ గడ్ మహారాష్ట్ర నుండి ఎక్కువ ప్రజలు వచ్చి దర్శించుకుంటారు ఈ పుణ్య క్షేత్రంలో చాళుక్యుల కాలం నుండి భగవంతుని ఆశీర్వాదం కొరకు తరతరాలుగా వస్తు స్వామివారి దీవెనలు తీసుకొనుచున్నారు పేదల పెన్నిధి అయిన రాజన్నకు అతి ముఖ్యంఅయినది మూర్తిని సోమేశ్వరస్వామి నగరేశ్వర స్వామి నాగేశ్వర స్వామి వారు ఉన్నారు దేవాలయాల చరిత్రలో అతి ముఖ్యమైన విశేషం ఇక్కడ ఇ న్ని



కోడెమొక్కు శివనామ స్మరణ పాటు హరిహర హరిహర నామస్మరణ చేయు భక్తులు అధికం ఈ దేవాలయంలో
శ్రీ ఆంజనేయ స్వామి బాలరాజేశ్వర స్వామి కాలభైరవ స్వామి దక్షిణామూర్తి శ్రీ సీతారామచంద్రమూర్తి శ్రీకృష్ణమూర్తి శ్రీ అనంత పద్మనాభ స్వామి బాల త్రిపుర సుందరి దేవి మహిషసుర దేవతలు దేవుళ్ళు ఉండడం విశేషం ప్రతి దేవునికి పండుగల రోజులలో విశేష పూజలు జరగడం ఆనవాయితీ ప్రజలందరూ నమ్మకంతో భక్తితో నమ్మినవారికి కొంగు బంగారం గా ఆదుకొను చున్న శ్రీ రాజరాజేశ్వర స్వామి సన్నిధిలో సీతారాముల కళ్యాణవేడుకలుచూసితరించండి

## కొత్త కోర్సులను ప్రారంభించాలి.

- విశ్వవిద్యాలయాన్ని బలోపేతం చేయాలి
- ఏబివిపి కరీంనగర్ జిల్లా కన్వీనర్ పూసాల విష్ణు

కరీంనగర్ టౌన్, మార్చి 26( ప్రజాజ్యోతి )
శాతవాహన విశ్వవిద్యాలయంలో కొత్త కోర్సులను ప్రారంభించి, విశ్వవిద్యాలయాలన్ని బలోపేతం చేయాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కరీంనగర్ ఆధ్వర్యంలో ఉపకులపతి ప్రొఫెసర్ ఉమేష్ కుమార్ కు గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా కన్వీనర్ పూసాల విష్ణు మాట్లాడుతూ శాతవాహన విద్యాలయం 2009లో ఏర్పడి నుంచి కేవలం అరకొర వసతులతో, తక్కువ సంఖ్యలో కోర్సులను ప్రారంభించడం జరిగింది. అప్పటినుండి అనేక దఫాలుగా అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కొత్త కోర్సులను ఏర్పాటు చేయాలి, సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులను రెగ్యులర్ కోర్సులుగా మార్చాలి అని విద్యార్థి సంక్షేమం దృష్ట్యా పోరాటం చేస్తూనే ఉన్నది. ఈ దశలో భాగంగా ఈ విద్యా సంవత్సరంలో ఇంజనీరింగ్ కళాశాల, ఏం.ఫార్మసీ, లా కళాశాల వంటి కోర్సులు తీసుకురావడం పట్ల ప్రస్తుత ఉపకులపతి కృషి అభినందించదగ్గ విషయం. అయితే విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా సైన్స్ విభాగంలో ఎం.ఎస్సీ – జువాలజీ,



జియాలజీ, స్టాటిస్టిక్స్, మైక్రోబయాలజీ, బయోటెక్నాలజీ, ఫిషరీస్ వంటి కోర్సులను: బీఈడీ, ఎంఏ హిందీ, సంస్కృతము, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, పొలిటికల్ సైన్స్, లైబ్రరీ సైన్స్ వంటి కొత్త కోర్సులను ఏర్పాటు చేసి విద్యార్థులకు ఉన్నత విద్యను, పరిశోధన విద్యను అందుబాటులోకి తీసుకురావాలని కోరారు .ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ పూసల విష్ణు, స్టేట్ హాస్టల్స్ కో–కన్వీనర్ నందు, శ్రీనివాస్, మహేష్ పరిశోధక విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ మున్సిపాలిటీలో ముగిసిన తైబజార్, షాపుల బహిరంగ వేలం.

రూ. 21, 11632 లకు తైబజార్ దక్కించుకున్న సామల శివాని.

వేములవాడ,మార్చ్,26:ప్రజాజ్యోతి.
వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో గురువారం పట్టణంలోని తైబజార్ వసూళ్లు మరియు జాతర గ్రౌండ్ వద్ద గల మున్సిపల్ షాపునకు బహిరంగ వేలం పాటలు నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్ మరియు కమీషనర్ సంపత్ కుమార్ పర్యవేక్షణలో ఈ వేలం ప్రక్రియ అత్యంత పారదర్శకంగా జరిపారు. తొలుత తైబజార్ వేలం నిర్వహించగా మొత్తం 8 మంది పోటీదారులు పాల్గొన్నారు. ఇందులో సామల శివాని అత్యధికంగా 21,11,632 రూపాయలకు (ఇరవై ఒక్క లక్షల పదకొండు వేల ఆరు వందల ముప్పై రెండు) పాట పాడి తైబజార్ హక్కులను దక్కించుకున్నారు.



అనంతరం జాతర గ్రౌండ్ వద్ద గల మున్సిపల్ షాపు (షట్టర్) వేలంలో 5 గురు పాల్గొనగా, ఆకారం వినయ్ 2,34,000 రూపాయలకు కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం మున్సిపల్ ఆదాయాన్ని పెంపొందించేందుకు ఈ వేలం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ సంపత్ రెడ్డి, రెవెన్యూ అధికారి మాలతి, ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో సీతారాముల నామకరణ మహోత్సవం

కరీంనగర్ టౌన్,మార్చి 26 (ప్రజాజ్యోతి )
నగరంలోని భగత్ నగర్ హెలిప్యాడ్ గ్రౌండ్ సమీపంలో ఉన్న శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానంలో సీతారామచంద్ర స్వామి వారి



కల్యాణ మహోత్సవ వేడుకలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. గురువారం నిర్వహించిన కార్యక్రమాల్లో భాగంగా సీతమ్మ, శ్రీరాముల వారికి నామకరణ మహోత్సవం, నక్షత్ర హోమం, పసుపు దంచుట, తలంబ్రాలు కలుపుట వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమాల్లో కరీంనగర్ నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ యాదగిరి అపర్ణ, ఆమె భర్త సునీల్ రావు దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి పసుపు దంచి, తలంబ్రాలు కలిపే సేవలో భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. దేవస్థానంలో జరుగుతున్న ఈ వేడుకలకు భక్తులు పెద్ద ఎత్తున హాజరై పూజలు నిర్వహిస్తున్నారు.

## గంభీరావుపేట తహశీల్దార్ కార్యాలయంలో సమాచార హక్కు చట్టంపై పట్టింపు ఏది?

గంభీరావుపేట మార్చి 26 (ప్రజా జ్యోతి):
గంభీరావుపేట మండలంలో సమాచార హక్కు చట్టంపై పట్టింపు లేదని మాల మహానాడు జిల్లా అధికార ప్రతినిధి పిట్ల రఘు గురువారం మాట్లాడుతూ,
గంభీరావుపేట తహసీల్దార్ కార్యాలయంలో పౌరులకు సమాచార హక్కు చట్టాన్ని వినియోగించుకోవడానికి సంప్రదించాల్సిన సమాచార అధికారులు, సహాయ సమాచార అధికారి, అప్పిలేట్ అధికారి పేర్లు , హోదా , ఫోన్ నంబర్ల ను తెలిపే బోర్డు ఖాళీగా ఉంది. అధికారుల నిర్లక్ష్యం వల్ల పౌరులకు శాపంగా మారింది. కార్యాలయ ఆవరణలో ఉన్న సమాచార బోర్డుపై అధికారుల పేర్లు, ఫోన్ నంబర్లు లేకపోవడంప



తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. నిబంధనల ఉల్లంఘన, ఈ సందర్భంగా "సమాచార హక్కు చట్టం–2005 ప్రకారం ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ప్రజా సమాచార అధికారి, సహాయ ప్రజా సమాచార అధికారి మరియు అప్పీలేట్ అధికారుల పేర్లు, వారి ఫోన్ నంబర్లు ప్రజలకు స్పష్టంగా కనిపించేలా ప్రదర్శించాలి. కానీ గంభీరావుపేట తహశీల్దార్ కార్యాలయంలో ఉన్న బోర్డుపై కేవలం హోదాలు మాత్రమే రాసి, పేర్లు మరియు నంబర్లు ఉండాల్సిన చోట ఖాళీగా వదిలేశారు. ఇది అధికారుల బాధ్యతారాహిత్యానికి పరాకాష్ట అని అన్నారు.

## గంగారం గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబిరం

కరీంనగర్ టౌన్,మార్చి 26( ప్రజాజ్యోతి )
కరీంనగర్ జిల్లా వీణవంక మండలం గంగారం గ్రామంలో ఆదర్శ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో స్వర్గీయ శ్రీ కరివేద సదాశివ రెడ్డి స్మారకార్థం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు.




ఈ శిబిరంలో గంగారం గ్రామంతో పాటు పరిసర గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని వైద్యుల సలహాలు పొందారు. ఆదర్శ హాస్పిటల్‌కు చెందిన వైద్యులు, సిబ్బంది శిబిరంలో సేవలు అందించారు.
సుమారు 500 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కరివేద సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ, భవిష్యత్తులో కూడా ఇలాంటి వైద్య శిబిరాలను నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

## బాధితుడికి మొబైల్ ఫోన్ అప్పగింత

గంభీరావుపేట మార్చ్ 26 (ప్రజా జ్యోతి):
గంభీరావు పేట మండల కేంద్రాం దోశలగూడెం కాలనీకి చెందిన మద్దెల అనిల్ కుమార్, గత కొద్ది రోజుల క్రితం తన మొబైల్ ఫోన్



ఎక్కడో పోగొట్టుకుని గంభీరావుపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఎస్సై పి . అనిల్ కుమార్ సీఐఆర్ఎఫ్ ద్వారా తన మొబైల్ ఫోన్ ని గుర్తించి బాధితుడికి గురువారం రోజున మొబైల్ ఫోన్ అప్పగించారు. ఈ సందర్భంగా ఎస్సై పి. అనిల్ కుమార్ మాట్లాడుతూ, ఎవరైనా తమ మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్నట్లయితే సి ఈ ఐ ఆర్ యాప్ ద్వారా సులువుగా గుర్తించవచ్చని ఇట్టి సేవలును వినియోగించి కోగలారని ప్రజలును ఎస్సై కోరారు.

### మార్క్ ఫెడ్ ద్వారా మొక్కజొన్న

# కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

– సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మహా ధర్నా





**చింతకాని మర్చి 26ప్రజా జ్యోతి** మద్దతు ధర ప్రకటించాలిఎటువంటి షరతులు లేకుండా ప్రతి గింజ కొనుగోలు చేయాలి.. ఎమ్మార్వో ఆఫీస్ ఎదుట ధర్నా నిర్వహించి ఎమ్మార్వో బాబ్జి ప్రసాద్ కి మెమోరాండం ఇవ్వడం జరిగింది.ఎమ్మార్వో పై అధికారులకు తెలియపరచి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు మధిర డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు సీనియర్ నాయకులు వత్సవాయి రాములు మద్దిని బసవయ్య రౌతు అప్పారావు మడుపల్లి కిరణ్ తోటకూరి వెంకట నరసయ్య బల్లి వీరయ్య మాదిలేని రవి గడ్డం కోటేశ్వరరావు దేశబైన ఉపేందర్ నక్కన బోయిన శాంతారావు సిపిఎం పార్టీ మండల కమిటీ పార్టీ నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

### దౌర్జన్యంగా దివ్యాంగురాలు

# షాపును ఖాళీ చేయిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

– ఆధార్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కంటే కేశవ గౌడ్





**వేంసూర్ మార్చి 26 ప్రజాజ్యోతి** బ్రతుకు జీవనం కోసం దివ్యాంగురాలైన ఓ నిరుపేద కుటుంబం పండ్ల దుకాణం పెట్టుకొని జీవనం సాగిస్తున్న నేపథ్యంలో ఓ ఇంటి యజమాని ఆ దుకాణాన్ని తొలగించాలని ఇబ్బందులకు గురి చేయటం సరైనది కాదని ఆధార్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు కంటే కేశవ గౌడ్ అన్నారు. గురువారం ఖమ్మం జిల్లా వేంసూరు మండలం మర్లపాడు గ్రామంలో తుంగ లక్ష్మయ్య, విజయలక్ష్మి అనే దివ్యాంగురాలు పండ్ల దుకాణం పెట్టుకొని మర్లపాడులో జీవనం సాగిస్తుంది. గత ఏడేళ్లుగా ప్రభుత్వ రహదారి పక్కన షాపును ఏర్పాటు చేసుకొని కుటుంబాన్ని వెలదీస్తుంది. దీంతో ఆ షాపు పక్కన ఉన్న ఇంటి యజమాని పండ్ల దుకాణాన్ని తొలగించాలని వారిపై దౌర్జన్యం చేయటం సరైనది కాదన్నారు. దివ్యాంగురాలైన ఆమె కుటుంబ పోషణ కోసం రోడ్డుపై షాప్ పెట్టుకుంటే అది చూసి ఓర్వలేక పేద కుటుంబాన్ని ఇలా చేయడం ఆ యజమానికి తగదని పేర్కొన్నారు. రెక్కాడితే డొక్కాడని ఆ కుటుంబానికి అండగా ఉండాల్సిన కొందరు పోలీసు అధికారులు వినతిపత్రం అందించినప్పటికీ కూడా పట్టించుకోకపోవడం దౌర్భాగ్యం అన్నారు. ఇప్పటికైనా దివ్యాంగురాలు కుటుంబాన్ని ఇబ్బందులు పెట్టకుండా అధికారులు న్యాయం చేయాలని కోరారు. లేని పక్షంలో తమ పార్టీ ఆధ్వర్యంలో దివ్యంగురాలు తరపున కలెక్టర్ ను కలిసి యజమానిపై చర్యలు తీసుకునే విధంగా ఉ ంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా నాయకులు కొమ్ము విజయకుమార్ బాధితులు తుంగ.లక్ష్మయ్య తుంగ విజయలక్ష్మి.ఆయన వెంట పలువురు ఆధార్ పార్టీ నాయకులు ఉన్నారు.

# ఇండస్ట్రీ ఇంటర్న్ షిప్ పై అవగాహన సదస్సు



**మధిర ప్రజాజ్యోతి** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ అధ్యక్షతన ఇండస్ట్రీ ఇంటర్న్ షిప్ పై అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు ఇండస్ట్రీ ఇంటర్న్ షిప్ యొక్క ప్రాముఖ్యత, అవసరం, మరియు భవిష్యత్తులో ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ, ప్రస్తుత కాలంలో కేవలం పాఠ్యపుస్తక జ్ఞానం మాత్రమే కాకుండా ప్రాక్టికల్ అనుభవం కూడా ఎంతో అవసరమని తెలిపారు. ఇంటర్న్ షిప్ ద్వారా విద్యార్థులు పరిశ్రమలలో పని చేసే విధానాన్ని ప్రత్యక్షంగా తెలుసుకొని, తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ జి. అరుణ, అధ్యాపకులు డా .ఎస్ ఇందిర,డా పి సుజాత డా. వి .నాగరాజు డా.కె రామకృష్ణ, పి. లక్ష్మీనారాయణ షేక్ .ఇమ్రాన్ కె.వెంకటేష్ పి .శ్రీనివాస్ పి.మాధురి ఎస్ జ్యోతి ఎం.హారిక మరియు అధ్యాపకేతర సిబ్బంది, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# మత్కేపల్లిలో సిసిరోడ్డు నిర్మాణ పనుల శంకుస్థాపన





**చింతకాని మర్చి 26ప్రజాజ్యోతి** ఈరోజు మత్కేపల్లి గ్రామంలో గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పది లక్షల రూపాయలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన మత్కేపల్లి గ్రామ సర్పంచ్ కంచం ద్రౌపది గారు. ఈ సిసి రోడ్డు నిర్మాణము కొరకు నిధులు మంజూరు చేసిన తెలంగాణ రాష్ట్ర ఉ ప ముఖ్యమంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు, మరియు సహకరించిన మత్కేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు, గ్రామ ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంచం కోటేశ్వరరావు, మత్కేపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బందిల నాగార్జున, నర్సింశెట్టి శ్రీనివాసరావు, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బోల్కొండ రామారావు. ఉప సర్పంచ్ పగడాల పుల్లమ్మ, వార్డ్ సభ్యులు వలమల వెంకట్రామయ్య, వలమల నాగేశ్వరరావు, జిల్లపల్లి పెద్ద పుల్లయ్య, కొల్లి నాగేంద్రమ్మ, పగడాల రాంబాయి, సొంపంగుల విజయ్, సొసైటీ మాజీ డైరెక్టర్ వలమల రాముడు, సంకెళ్ళ పాపారావు, తిరుపతి రామ్మూర్తి, గోద వెంకన్న, తిరుపతి సంజీవరావు, బండి అప్పారావు, బండి నారాయణ, వలమల నరేష్,ఆడెపు రామ్మూర్తి, జిల్లపల్లి గోవిందరావు, వెంకటవీరయ్య, జిల్లరావు, సైదులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

### పీఎం శ్రీ జడ్పిహెచ్ఎస్ మడుపల్లి

# విద్యార్థులకు కళ్ళజోళ్ళు అందించిన వైద్య ఆరోగ్యశాఖ



**మధిర ప్రజా జ్యోతి** ప్రభుత్వ వైద్యశాల వైద్య బృందం పీఎం శ్రీ జడ్పిహెచ్ఎస్ మడుపల్లి లో పలు దృష్టిలోపాలున్న విద్యార్థులకు వారి అనుగుణమైన కళ్ళజోళ్లను అందించడం జరిగింది. అక్షయ త్రిపుర, సుసన్న, వర్షిత, అనన్య ,ప్రవల్లిక, మణికంఠ నారాయణ, కుష్బూ, కల్పన తదితరులకు కళ్ళజోళు ్ళ అందించారు. అలాగే 10వ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చక్కటి అవగాహన కల్పించి సంతులిత ఆహారం, నీరు, పీచు పదార్థాలను ఆహారంలో చేర్చుకోవాలని కీలకమైన సూచనలు సూచించారు ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ ప్రేమ్ కుమార్, డాక్టర్ రాగసుధ నర్సుల బృందం తోపాటు పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు బూసా కోటేశ్వరావు ఉ పాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# కిడ్నీ రోగులకు డయాలసిస్ వరం లాంటిది

– సిహెచ్ వినోద్ పాల్, డయాలసిస్ ఇన్చార్జి – డయాలసిస్ సెంటర్లో మెరుగైన వైద్య సేవలు

– ఏరియా హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ సురేష్ నారాయణన్







**సత్తుపల్లి మార్చి26(ప్రజా జ్యోతి)** ఖమ్మం ఉమ్మడి జిల్లాలో మూత్ర పిండాల బాధితులు ఏటా పెరుగుతున్నారు. మధుమేహం, పొగ, మద్యం అధికంగా తాగడం, ఫ్లోరైడ్ నీరు, ఆహార నియమాలు పాటించకపోవడంతో సమస్య లు తలెత్తుతున్నట్లు వైద్యులు చెబుతున్నారు. మూత్ర పిండాల సమస్యలను సకాలంలో గుర్తించక పోవడంతో,డయాలసిస్ వరకు వెళ్తున్నట్లు తెలుస్తోంది. రాళ్ళు, ఇన్ఫెక్షన్లను ముందే గుర్తిస్తే నెఫ్రాలజిస్టులు అందించే చికిత్సలతో బాధితులు బయటపడే అవకాశం ఎక్కువగా ఉంటుంది. కిడ్నీ లు పాడై డయాలసిస్ చేయించుకునేందుకు ఆర్థిక స్థోమత లేక ఇబ్బందులు పడేవారికి సత్తుపల్లి కేంద్రంలోని ప్రభుత్వ డయాలసిస్ సెంటర్ వరంగా మారింది. తెల్లకార్డు ఉంటే చాలు,ఆరోగ్యశ్రీ పథకం కింద సేవలందిస్తున్నారు. 5o5 యూనిట్లతో సెంటర్ లతో సత్తుపల్లి ఏరియా హాస్పిటల్ ఆవరణలో డయాలసిస్ సెంటర్ను 10 యూనిట్లతో ప్రారంభమైంది. సత్తుపల్లి లో 2017 సెప్టెంబర్ 31 నుంచి డయాలసిస్ సేవలు మొదలయ్యాయి. సెంటర్ ప్రారంభించిన నాటి నుంచి వేల మందికి ఆరోగ్యశ్రీ పథకం కింద డయాలసిస్ సేవలు అందిస్తున్నారు. ఇప్పటికే 45 మందికి సేవలు అందిస్తుండగా మరో 30 మందికి సేవలు అందించేందుకు సెంటర్ సిద్దంగా ఉంది.

**ప్రభుత్వాసుపత్రిలోనే సురక్షితం**

ప్రభుత్వాసుపత్రి డయాలసిస్ సెంటర్లో కిడ్నీ బాధితులకు మెరుగైన సేవలు అందిస్తున్నారు. డయాలసిస్ లో వినియోగించే డయాలైజర్ అనే పరికరం అత్యంత ప్రధానమైనది. ఈ పరికరాన్ని ప్రైవేటు సెంటర్లలో నాలుగైదు సార్లు వాడుతారు. కానీ ప్రభుత్వ సెంటర్లో ఒక పేషెంట్ కు ఒకసారి మాత్రమే వినియోగిస్తారు. దీంతో పేషెంట్లు ఇన్ ఫెక్షన్ బారిన పడకుండా ఉండే అవకాశం ఉంది.ఇబ్బందుల్లేకుండా సేవలు కిడ్నీ వ్యాధిగ్రస్తులు ఎంత మంది డయాలసిస్ కోసం. వచ్చినా,సేవలు అం. దిస్తున్నాం. సరిపడా టెక్నీ షియన్లు, వసతులు కల్పిస్తూ ఎలాంటి ఇన్ఫెక్షన్లు రాకుండా చర్యలు చేపడుతున్నాం. ఆరోగ్యశ్రీ ద్వారా దర కాస్తు చేసుకుంటే సేవలందిస్తాం.సి హెచ్ వినోద్ పాల్ , డయాలసిస్ ఇన్చార్జి ఇలాంటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, సమయాన్ని, వ్యయాన్ని కాపాడుకోవచ్చని తెలియజేశారు.

### కరెంటు వైర్లు షిఫ్టింగ్ కి

# నిధులు మంజూరు చేయండి: ఎమ్మెల్యే రాగమయి

– గిరిజన గ్రామాలకు పాస్ బుక్స్ మంజూరు చేయించండి – అసెంబ్లీలో పలు సమస్యలపై ప్రస్తావించిన ఎమ్మెల్యే



**సత్తుపల్లి మార్చి26(ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో క్వశ్చన్ అవర్ సమయంలో వైద్య విధాన పరిషత్ 2026 బిల్లు ప్రవేశపెట్టిన సందర్భంగా సత్తుపల్లి నియోజకవర్గం లో ఉన్న ఆసుపత్రిలో ఉన్న సమస్యలను సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అసెంబ్లీలో ప్రస్తావించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైద్య విధాన పరిషత్ బిల్లు ప్రవేశపెట్టినందుకు తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రికి,అలాగే సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ బిల్లు ప్రవేశ పెట్టడం ద్వారా అత్యధిక రోగులకు మెరుగైన సేవలు చేయటం జరుగుతుందని, నియోజకవర్గంలో మూడు వైద్య విధాన పరిషత్ సిహెచ్సిలు ఉన్నాయని, అందులో మూడు కొత్త బిల్డింగ్స్ నిర్మాణం పూర్తయిందని ఒకటి 100 బెడ్లు,30 బెడ్లు, 50 బెడ్లు లతో తయారై ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయని, కాకపోతే కావాల్సినంత ఇన్ఫ్రస్ట్రక్చర్,స్పెషలిస్ట్ డాక్టర్లు లేరని, దాని వలన ప్రారంభించడానికి ఇబ్బంది పడుతున్నామని, కల్లూరు సిహెచ్సిలో కేడర్ స్ట్రెంత్ అనేది లేదు,ఇప్పుడున్న డాక్టర్స్ కూడా అంతా కాంట్రాక్ట్ బేసిస్,లేదంటే వేరే హాస్పటల్ నుంచి తీసుకు వస్తున్నామని,ఈ విషయాన్ని తమరు గమనించి,అతి త్వరలో మంత్రి గారు మాకు కేడర్ స్ట్రెంత్ ఇచ్చి,అలాగే 100 బెడ్స్ హాస్పిటల్ సిటీ ఎమ్మారై,కూడా ఇస్తే పేషెంట్లకు ఎక్కువ సర్వీస్ ఇవ్వటం జరుగుతుందని, కాబట్టి కొంతమంది డాక్టర్స్ వాళ్ళ డిప్యూటేషన్ మీద వాళ్ల సొంత గ్రామాలకు ఖమ్మం వెళు తున్నారు కాబట్టి, సత్తుపల్లి ఇంటీరియర్ ఏరియా, రూరల్, ట్రైబల్ ఏరియా కలిసి ఉంటుంది, కాబట్టి వారికి ఇన్సెంటివి ఇచ్చి మామూలు ప్లేన్ ఏరియా కంటే కూడా ఇక్కడ పనిచేసే వాళ్లకు ఇన్సెంటివి ఇచ్చి పని చేయించాలని కోరారు. అదేవిధంగా నియోజకవర్గంలో గ్రామాలు, గ్రామపంచాయతీలు, జనాభా పెరిగిందని,పవర్ పోల్స్ మిడ్ పోల్స్ ,ఇంటిపై 11 కేవీ వైర్లు ఉంటున్నాయని, అనేక ప్రమాదాలు కూడా జరిగినాయని ,వాటి షిఫ్టింగ్ కు నిధులు మంజూరు చేయాలని తెలియజేశారు. పెనుబల్లి మండలంలో గల తాళ్లపెంట ఏరియా, బ్రాహ్మల కుంట ఏరియాలలో సర్వేనెంబర్ 365,625లలో సుమారు 2000 ఎకరాలకు తెలంగాణ పాస్ బుక్స్ రావాలని, ఆ భూమిని ఎంజాయ్మెంట్ సర్వే చేసి పాసుబుక్కులు ఇస్తే వారు కూడ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు అర్హులై ,సద్వినియోగం చేసుకుంటారని కోరారు. గ్రామాల్లోని ఉపాధి హామీ పథకం కింద ఫీల్డ్ అసిస్టెంట్ కొరత ఉందని,వారిని నియామకం చేస్తే పనులు సక్రమంగా జరుగుతాయని విజ్ఞప్తి చేశారు.

# భద్రాచలంలో గ్యాస్ కొరతను తీర్చాలి

– సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి

– భద్రాద్రి గ్యాస్ ఏజెన్సీ ఎదుట సిపిఎం ధర్నా



**భద్రాచలం, మార్చి 26 , ప్రజాజ్యోతి** భద్రాచలం పట్టణంలో నెలకొన్న గ్యాస్ కొరతను నిరసిస్తూ సీపీఎం ఆధ్వర్యంలో గురువారం గ్యాస్ ఏజెన్సీ కార్యాలయం ఎదుట భారీ ధర్నా నిర్వహించారు. గ్యాస్ సరఫరాలో జరుగుతున్న జాప్యాన్ని నిరసిస్తూ నాయకులు, వినియోగదారులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి మాట్లాడుతూ.. పట్టణంలో గ్యాస్ కొరత తీవ్రంగా ఉందని, దీనివల్ల సామాన్య ప్రజలతో పాటు హోటల్ నిర్వాహకులు, చిరు వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీరామనవమి ఉత్సవాల నేపథ్యంలో భద్రాచలానికి భక్తుల తాకిడి పెరుగుతుందని, ఈ సమయంలో గ్యాస్ కొరత వల్ల అనేక హోటళ్లు మూతపడే పరిస్థితి వచ్చిందని నర్సారెడ్డి పేర్కొన్నారు. ఇంటికి చుట్టాలు వస్తున్న తరుణంలో గృహ వినియోగదారులకు కూడా సిలిండర్లు అందడం లేదని మండిపడ్డారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం గ్యాస్ కొరత లేదని అబద్ధపు ప్రచారాలు చేస్తోందని, కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితి భిన్నంగా ఉందని విమర్శించారు. 45 రోజులకోసారి మాత్రమే బుకింగ్ చేసుకోవాలని నిబంధనలు పెట్టడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే జోక్యం చేసుకుని భద్రాచలం ప్రాంతానికి అదనపు గ్యాస్ కోటాను కేటాయించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సీపీఎం ఆందోళనతో దిగివచ్చిన భద్రాద్రి గ్యాస్ యాజమాన్యం నాయకులతో చర్చలు జరిపింది. మధ్యాహ్నం నుండి వినియోగదారులకు, హోటల్ యజమానులకు గ్యాస్ సరఫరా చేస్తామని హామీ ఇవ్వడంతో నాయకులు ధర్నాను విరమించారు.ఈ కార్యక్రమంలో సీపీఎం పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు వై. వెంకట్రామారావు, పట్టణ కమిటీ సభ్యులు నకరికంటి నాగరాజు, ఎస్.టి. ఫిరోజ్, ఎస్. భూపేందర్, సీనియర్ నాయకులు ఎం.వి.ఎస్. నారాయణ, ఎస్ఎఫ్ఐ నాయకులు రవీంద్ర, రవి తదితరులు పాల్గొన్నారు.

### రాజ్యసభ సభ్యులు వేం

# నరేందర్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే రాగమయి



**సత్తుపల్లి మార్చి26(ప్రజా జ్యోతి)** రాజ్యసభ సభ్యులుగా ఎన్నికైన వేం నరేందర్ రెడ్డిని, సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మాట్టా రాగమయి దయానంద్ హైదరాబాద్ తాజ్ కృష్ణ హోటల్ లో మర్యాదపూర్వకంగా గురువారం కలిశారు. ఈ సందర్భంగా ఆమె పుష్ప గుచ్చం అందించి, ఆయనను కలిసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

# శ్రీసాయినాథుని మందిరాలలో ప్రత్యేక పూజలు

– అభిషేకాలు, అన్నదానాలలో భారీగా పాల్గొన్న భక్తులు



**అశ్వారావుపేట, మార్చి 26 , ప్రజాజ్యోతి:** మండలంలోని షిర్డీసాయి బాబా మందిరాలలో ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. వినాయక పురం గ్రామంలో ఉన్న షిర్డీసాయిబాబా మందిరంలో ఉదయం నుంచి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అశ్వారావు పేటలోని జంగారెడ్డిగూడెంరోడ్డులో ఉన్న శ్రీ జ్ఞానసాయిబాబా మందిరంలో కొలువుదీరిన సాయినాథునికి మందిర అర్చకులు శుభం దీక్షిత్ ఆధ్వర్యంలో ఉదయం ఐదు గంటలకు బాబా మేలుకొలుపుతో ప్రారంభమైన పూజలు 5గంటల 15 నిమిషాలకు కాకడహారతి 6 గంటలకు బాబాకు పంచామృత అభిషేకాలు నిర్వహించి పూలమాలలతో అలంకరించారు. ప్రత్యేకపూజలు, అష్టోత్తరం జరిపి భక్తులకు దర్శనానికి అనుమతించారు. మధ్యాహ్నహారతి అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈఅన్నదాన కార్యక్రమానికి భక్తులు భారీగా తరలివచ్చారు. రాత్రి 7 గంటలకు పల్లకి సేవచేసి, 8:30గంటలకు బాబాపవళింపు సేవను (శేజ్ హారతి) కొనసాగించారు. ఈ కార్యక్రమంలో శ్రీ షిర్డీసాయి సేవ సమితి సభ్యులు పంబి హరిబాబు, పృథ్వీ, రమాదేవి,రాజేంద్ర,నవీన్, స్వప్న, గౌరీ తదితరులు పాల్గొన్నారు.



### సెంట్రల్ స్టోర్స్ లో

# నూతన పిట్ కమిటీ ఏర్పాటు

– హెచ్ఓడికి పరిచయం చేసిన ఏఐటీయూసీ

**కొత్తగూడెం సింగరేణి, మార్చి 26 – ప్రజాజ్యోతి:** కార్పొరేట్ సెంట్రల్ స్టోర్స్ లో గురువారం రోజున కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్ బ్రాంచ్ కార్యదర్శి ఎస్.వి.రమణమూర్తి ల ఆధ్వర్యంలో నూతన పిట్ కమిటీ



నీ పరిచయం చేశారు. పిట్ కార్యదర్శి గా సూర్యప్రభ, అసిస్టెంట్ పిట్ కార్యదర్శిగా అనిల్ కుమార్,జాయింట్ సెక్రటరీ గా రాజ్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీలు గా వి అమ్మాజీ,ముఖ్య సలహాదారునిగా కె.వెంకట్ ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్ గా మధులత, ప్రీదియతుల్ల, కుమారి, యమునా ను ఎన్నుకున్నట్టు నాయకులు ఒక ప్రకటనలో తెలియజేశారు. కార్మికుల సమస్యల పరిష్కారంలో పిట్ కమిటీలు ముఖ్యపాత్ర పోషిస్తాయి అని, ఉత్పత్తి ఉ త్పాదక సజావుగా జరగడానికి కార్మిక సంఘ నాయకులు ముఖ్యపాత్ర పోషిస్తారని ఈ సందర్భంగా వంగ వెంకట్, రమణమూర్తి తెలిపారు. పిట్ కార్యదర్శి సూర్యప్రభ కు, నూతన పిట్ కమిటీ నాయకులకు ఈ సందర్భంగా సెంట్రల్ స్టోర్స్ కార్మికులు శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా సెంట్రల్ స్టోర్స్ లో గుర్తింపు సంఘం పిట్ కమిటీ ఆధ్వర్యంలో కార్మిక సమస్యలు యాజమాన్యం తో నిరంతరం చర్చిస్తూ పరిష్కరిస్తాం అని పిట్ కమిటీ సభ్యులు తెలియజేయడం జరిగింది.

# భద్రాచలం అభివృద్ధికి రూ.586 కోట్ల నిధులు

మొదటిపేజీ తరువాయి..

భద్రాచలం పట్టణాభివృద్ధిని మూడు దశల్లో అభివృద్ధి చేసేందుకు మాస్టర్ ప్లాన్ సిద్ధం చేశామన్నారు. శుక్రవారం శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలంలోని మిథిలా కళ్యాణ మండపం వేదికగా స్వామివారి కళ్యాణం జరుగుతుంది. అందుకు సంబంధించిన ఏర్పాట్లను మంత్రి తుమ్మల పరిశీలించారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. శ్రీసీతారామచంద్రస్వామి దంపతులకు ప్రభుత్వం తరపున ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలను సీఎం రేవంత్ రెడ్డి సమర్పించనున్నారని తెలిపారు. అందుకు శుక్రవారం భద్రాచలానికి సీఎం రేవంత్ వస్తున్నారన్నారు. ఆయనకు ప్రజల తరపున ఘనంగా స్వాగతం పలుకుతామని చెప్పారు. భద్రాచలం వచ్చే భక్తుల సౌకర్యార్థం జాతీయ రహదారులు, రైల్వే కనెక్టివిటీ, ఎయిర్ పోర్టు ఏర్పాటు దిశగా అడుగులు వడివడిగా పడుతున్నాయన్నారు. పోలవరం ప్రాజెక్టు పూర్తయ్యాక గోదావరిలో నావిగేషన్ సిస్టమ్ ఏర్పాటుకు అవకాశం ఉందని మంత్రి తుమ్మల ఆశాభావం వ్యక్తం చేశారు. వచ్చే ఏడాది జరగనున్న గోదావరి పుష్కరాలను ఘనంగా నిర్వహించేందుకు ఇప్పటి నుంచే పనులు చేపట్టినట్లు చెప్పారు. సీతారాముల కళ్యాణం వీక్షించే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకున్నామన్నారు. అందుకు సంబంధించిన ఏర్పాట్లపై దేవాలయం అధికారులు, సిబ్బందికి మంత్రి తుమ్మల దిశా నిర్దేశర చేశారు.

# మార్కాపురం వద్ద ఘోర బస్సు ప్రమాదం

మొదటిపేజీ తరువాయి..

తెల్లవారు జామున ఆరుగంటల సమయంలో ఈ ఘోరం జరిగింది. ఘటనాస్థలికి పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను మార్కాపురంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. వారిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముంది. బస్సు తెలంగాణలోని జగిత్యాల నుంచి నెల్లూరు జిల్లా కనిగిరికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఘటన జరిగిన సమయంలో బస్సులో 41 మంది ప్రయాణికులు ఉన్నట్లు అధికారులు తెలిపారు. వీరిలో బస్సు వెనుక భాగంలో ఉన్నవారు బయటకు రాలేక మృతిచెందినట్లు తెలుస్తోంది. ముందు భాగంలో ఉన్నవారు ప్రాణాలతో బయటపడ్డారు. మృతుల్లో కనిగిరి, వింజమూరు, ఉదయగిరి ప్రాంతాలకు చెందిన వారు ఉన్నట్లు సమాచారం. ఘటనాస్థలాన్ని మార్కాపురం జేసీ శ్రీనివాసులు, ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పరిశీలించారు. మృతుల వివరాలు.. సీహెచ్ మనోజ్‌కుమార్ (18), వింజమూరు, సీహెచ్ సుజాత (45), వింజమూరు, సీహెచ్ మేఘన (19), వింజమూరు, టి. నరేంద్ర (25), నల్లగొండ్ల, టి. చందన (21), నల్లగొండ్ల, టి. చందు (6), నల్లగొండ్ల , కె. ప్రకాశ్ (17), అయ్యవారిపల్లె, కె.అయ్యన్న (18), (ఎర్రబొట్లపల్లె) వి. గురవయ్య (60), చింతగుంట్ల, కె.అబ్రహం (42), చోడవరం, పి.మహేంద్రరెడ్డి (17), చోడవరం రామచంద్ర ప్రవీణ్ (21), చోడవరం, ఎ.సౌజన్య (22), పెదారికట్ల ఉన్నారు.

# ఇరాన్‌కు మరో ఎదురుదెబ్బ

మొదటిపేజీ తరువాయి..

కొనసాగుతున్నారు. హోర్ముజ్ జలసంధి మూసివేతను ఆయనే పర్యవేక్షిస్తున్నట్టు వార్తలు వస్తున్నాయి. ఇరాన్–అమెరికా మధ్య ఒకవైపు చర్చలు జరుగుతుండగానే మరోవైపు దాడులు కూడా కొనసాగుతున్నాయి. పశ్చిమాసియా దేశాలపై ఇరాన్ దాడులు కొనసాగిస్తోంది. ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడులు చేస్తోంది. తాజాగా ఇజ్రాయెల్‌లోని కెఫర్ ఖాసీం ప్రాంతంలో ఐదుగురు, టెల్ అవీవ్‌లో ఇద్దరు గాయపడ్డారు. ఇజ్రాయెల్ సైనిక నియంత్రణ కేంద్రం, అణు మౌలిక సదుపాయలకు సంబంధించిన పరిశ్రమలపై దాడులు చేశామని ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ ప్రకటన చేసింది.

ఇరాన్ – ఇజ్రాయెల్ దేశాల మధ్య యుద్ధం 27వ రోజుకు చేరుకుంది. ఇరాన్‌తో యుద్ధం విషయంలో అమెరికా వెనకడుగు వేసినా.. ఇజ్రాయెల్ మాత్రం ముందుకు సాగుతోంది. ఈ నేపథ్యంలోనే ఇజ్రాయెల్‌తో పాటు అరబ్ దేశాలపై కూడా ఇరాన్ మిస్సైల్స్, డ్రోన్ల దాడులు చేస్తోంది. గురువారం అబుదాబిపై ఇరాన్ బాలిస్టిక్ మిస్సైల్‌ను ప్రయోగించింది. అబుదాబి ఆ మిస్సైల్‌ను గాల్లోనే పేల్చేసింది. అయితే, మిస్సైల్ తాలూకా శకలాలు మీద పడి ఇద్దరు ప్రాణాలు కోల్పోగా మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. చనిపోయిన వారిలో ఒకరు భారతీయుడు కాగా.. మరొకరిని పాకిస్థాన్‌కు చెందిన వ్యక్తిగా గుర్తించారు. ది అబుదాబి మీడియా ఆఫీస్ ఈ సంఘటపై స్పందించింది. ఈ మేరకు గురువారం ఎక్స్ ఖాతాలో ఓ పోస్టు పెట్టింది. ఆ పోస్టులో.. 'ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ సమర్థవంతంగా బాలిస్టిక్ మిస్సైల్‌ను అడ్డుకుంది. ఈ నేపథ్యంలోనే శకలాలు మీద పడి ఇండియా, పాకిస్థాన్‌కు చెందిన ఇద్దరు వ్యక్తులు చనిపోయారు'అని పేర్కొంది. కాగా, మిడిల్ ఈస్ట్‌లో ఉద్రిక్తతల కారణంగా మృతి చెందిన భారతీయుల సంఖ్య ఏడుకు చేరింది. ఇరాన్ ప్రయోగిస్తున్న మిస్సైల్స్, డ్రోన్లను యూఏఈ ఏయిర్ డిఫెన్స్ సిస్టమ్ సమర్థవంతంగా అడ్డుకుంటోంది. ఇప్పటి వరకు 372 బాలిస్టిక్ మిస్సైల్స్, 15 క్రూయిస్ మిస్సైల్స్, 1,826 యూఈవీలను యూఏఈ ఏయిర్ డిఫెన్స్ సిస్టమ్ ధ్వంసం చేసింది.యుద్ధం విషయంలో వెనక్కు తగ్గిన ట్రంప్ ఇరాన్‌కు తాజాగా హెచ్చరికలు జారీ చేశారు. అమెరికాతో ఒప్పందం విషయంలో మరీ ఆలస్యం చేస్తే పరిస్థితులు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. ఓ వైపు ఒప్పందం కోసం ప్రయత్నిస్తూనే.. బయటకు మరోలా మాట్లాడుతోందని ఇరాన్‌పై ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆలస్యం కాకముందే సీరియస్‌గా వ్యవహరించడం మంచిదని హితవు పలికారు.

# తెరుచుకున్న హర్మూజ్ జలసంధి

మొదటిపేజీ తరువాయి..

భారత్, చైనా, రష్యా, ఇరాక్, పాకిస్తాన్‌లకు సరుకు రవాణాకు అనుమతి లభించింది. అబ్బాస్ అరఘ్చి స్పందన గురించి ముంబైలోని ఇరాన్ కాన్సులేట్ జనరల్ ఒక ప్రకటనలో తెలిపింది. హర్మూజ్ జలసంధిని తెరవాలని ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రెస్ అభ్యర్థించారు. దీని నేపథ్యంలోనే ఇరాన్ ఈ చర్య తీసుకున్నట్లు సమాచారం. మధ్యప్రాచ్యంలో యుద్ధాన్ని ముగించాలని గుటెర్రెస్ అమెరికా, ఇజ్రాయిల్‌లను కోరారు. 'హోర్ముజ్ జలసంధిని మూసివేయడం చమురు, గ్యాస్ రవాణాను స్తంభింపజేస్తోంది.

ఈ ప్రాంతంలో, వెలుపల పౌరులు తీవ్ర నష్టాన్ని చవిచూస్తున్నారు, అభద్రతతో జీవిస్తున్నారు. సంఘర్షణ పరిణామాలను తగ్గించడానికి పోరాటాన్ని ముగించడమే సరైన నిర్ణయం' అని గుటెర్రెస్ ఒక ప్రకటనలో రాశారు. ఇరాన్‌కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి హెచ్చరికలు జారీ చేశారు. ఒప్పందం విషయంలో మరీ ఆలస్యం చేస్తే పరిస్థితులు తీవ్రంగా మారిపోతాయని హెచ్చరించారు. అమెరికాతో ఒప్పందం కోసం ఒకవైపు ప్రయత్నిస్తూనే, బయటకు మరోలా మాట్లాడుతోందని ఇరాన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. మరీ ఆలస్యం కాకముందే సీరియస్‌గా వ్యవహరించడం మంచిదని హితవు పలికారు.

'ఇరాన్ మిలిటరీ పూర్తిగా నాశనమైంది. తిరిగి పుంజుకునే అవకాశం లేదు. దీంతో వారు ఒక ఒప్పందం కోసం మమ్మల్ని వేడుకుంటున్నారు. మరోవైపు మా ప్రతిపాదనలను పరిశీలిస్తున్నామని చెబుతున్నారు. వారు చాలా తప్పు చేస్తున్నారు. మరీ ఆలస్యం కాకముందే వారు ఒక నిర్ణయం తీసుకుంటే మంచిది. ఆలస్యమైతే వెనక్కి తిరిగి చూసే ప్రసక్తే లేదు. పరిస్థితులు తీవ్రంగా ఉంటాయి' అని తన సోషల్ మీడియా వేదిక ట్రూత్ ద్వారా హెచ్చరించారు. అమెరికాతో చర్చల పట్ల ఇరాన్ భిన్నంగా ప్రకటనలు చేస్తోంది (ఎసజీని జా ఇనీన్గౌ÷తిఇబి). ఘర్షణలు ముగించేందుకు చర్చలు జరిపే ఉద్దేశం ఉద్దేశం తమకు లేదని, అమెరికా ప్రతిపాదనలను పరిశీలిస్తున్నామని ఇరాన్ విదేశాంగ మంత్రి వ్యాఖ్యానించారు.

# బాలకృష్ణకు అరుదైన గౌరవం

జీవిత సాఫల్య పురస్కారం అందచేత

న్యూఢిల్లీ,మార్చి26(ప్రజాజ్యోతి): నందమూరి బాలకృష్ణ కెరీర్లో ఆయనకు మరో అరుదైన గౌరవం వచ్చి చేరింది. న్యూఢిల్లీలోని భరత్ మండపంలో అట్టహాసంగా జరిగిన అంతర్జాతీయ ఢిల్లీ చలనచిత్రోత్సవం 2026 వేడుకల్లో బాలకృష్ణను 'భైరవ–రుద్ర' జీవిత సాఫల్య పురస్కారం'తో ఘనంగా సత్కరించారు. సినిమా రంగంలో యాభై ఏళ్ల సుదీర్ఘ ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న బాలకృష్ణ పౌరాణిక పాత్రల్లో తండ్రికి తగ్గ తనయుడిగా మెప్పించడమే కాకుండా, మాస్ ఎంటర్‌టైనర్లతో బాక్సాఫీస్ వద్ద రికార్డులు సృష్టించడం ఆయనకే చెల్లింది. మార్చి 25న జరిగిన ఈ వేడుకలో ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా చేతుల మీదుగా బాలయ్య ఈ అవార్డును అందుకున్నారు. అనిల్ రావిపూడి దర్శకత్వంలో వచ్చిన 'భగవంత్ కేసరి' 71వ జాతీయ చలనచిత్ర పురస్కారాలలో 'ఉత్తమ తెలుగు చిత్రం'గా నిలిచి సంచలనం సృష్టించింది. కళారంగానికి బాలకృష్ణ చేసిన విశేష కృషిని గుర్తిస్తూ 2025లో భారత ప్రభుత్వం దేశ మూడవ అత్యున్నత పౌర పురస్కారం 'పద్మభూషణ్'తో గౌరవించింది. నటుడిగానే కాకుండా సేవా కార్యక్రమాలతో (బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి), రాజకీయ నాయకుడిగా కూడా బాలకృష్ణ తనదైన ముద్ర వేశారు.






# అంబులెన్స్‌లోనే సుఖ ప్రసవం

## రక్తహీనత గర్భిణిని కాపాడిన సిబ్బంది

ఏటూర్ నాగారం మార్చి 26 ప్రజా జ్యోతి: ములుగు జిల్లా, వాజేడు మండలం ప్రాథమిక, ఏరియా ఆసుపత్రుల్లో చేయలేని ప్రసవాన్ని అంబులెన్స్ సిబ్బంది సాహసంగా నిర్వహించి తల్లి, శిశువును సురక్షితంగా కాపాడిన ఘటన ములుగు జిల్లాలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే వాజేడు మండలం దూలాపురం గ్రామానికి చెందిన గిరిజన మహిళ మోడెం సమ్మక్క (30) ఐదో కానుపుతో గర్భిణిగా ఉంది. నవమాసాలు నిండడంతో తీవ్ర పురిటి నొప్పులు రావడంతో స్థానిక ఆశా వర్కర్ సహాయంతో అంబులెన్స్‌కు సమాచారం అందించారు. మొదట వాజేడు ప్రాథమిక ఆసుపత్రికి తరలించగా, ఆమె ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉండటంతో ఏటూరునాగారం



సామాజిక ఆసుపత్రికి రిఫర్ చేశారు. అక్కడ వైద్యులు పరీక్షించగా గర్భిణికి కేవలం 6 శాతం మాత్రమే రక్తం (తీవ్ర రక్తహీనత) ఉండటం, ఉమ్మనీరు కూడా తగ్గిపోవడంతో ములుగు జిల్లా ఆసుపత్రికి తరలించాలని నిర్ణయించారు. ఈ క్రమంలో అంబులెన్స్‌లో తరలిస్తుండగా గోవిందరావుపేట సమీపంలో ఆమెకు పురిటి నొప్పులు తీవ్రంగా పెరిగాయి. పరిస్థితిని అంచనా వేసిన ఈఎంటీ టెక్నీషియన్ శివలింగం ప్రసాద్ వెంటనే చాకచక్యంగా అంబులెన్స్‌లోనే ప్రసవం నిర్వహించారు. ఆర్‌సీపీ డాక్టర్ మౌనిక మార్గదర్శకాల్లో, రక్తహీనతతో బాధపడుతున్న గర్భిణికి సురక్షితంగా సుఖ ప్రసవం జరిపి, ఆరోగ్యవంతమైన మగ శిశువుకు జన్మనిచ్చేలా చేశారు. అనంతరం తల్లి, శిశువుకు అవసరమైన గ్లూకోజ్, మందులు అందించి ములుగు జిల్లా ఆసుపత్రికి తరలించి వైద్యులకు అప్పగించారు. ఈ ఘటనలో అంబులెన్స్ సిబ్బంది ఈఎంటీ శివలింగం ప్రసాద్, పైలట్ యాకూబ్ పాషా, ఆశా వర్కర్ శ్రీదేవి కీలక పాత్ర పోషించారు.తీవ్ర రక్తహీనత, క్లిష్ట పరిస్థితుల్లోనూ ప్రాణాలను కాపాడిన అంబులెన్స్ సిబ్బందిపై స్థానికులు ప్రశంసలు కురిపిస్తున్నారు.












# కళాశాల అభివృద్ధిలో తల్లిదండ్రుల సహకారం అందించాలి

## విద్యార్థుల ప్రవర్తన పై ప్రత్యేక దృష్టి సారించాలి

## డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బి రేణుక

ఏటూర్ నాగారం మార్చి 26 ప్రజా జ్యోతి

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏటూరు నాగారం లో గురువారం పేరెంట్ సమావేశము ( తల్లిదండ్రులు అధ్యాపకుల సమావేశం ) నిర్వహించడం జరిగింది.



ఈ సమావేశమునకు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి. రేణుక అధ్యక్షత వహించి మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులు కళాశాల అభివృద్ధిలో సహకారం అందించాలని, అలాగే పిల్లల ప్రవర్తనను శ్రద్ధతో గమనించాలని తల్లిదండ్రులను కోరారు. అనంతరం విద్యార్థుల పురోభివృద్ధిని, కళాశాల ప్రగతిని గురించి అధ్యాపకులు విద్యార్థుల తల్లిదండ్రులతో చర్చించడం జరిగింది. సమావేశానికి హాజరైన విద్యార్థుల తల్లిదండ్రులతో కళాశాల ప్రచార పోస్టర్లు విడుదల చేయడం జరిగింది. అనంతరం ఈ కళాశాలలో చదువుకొని ప్రభుత్వ టీచర్లుగా ఉద్యోగాలు పొందిన రాజేష్, ఉష ల ను కళాశాల అధ్యాపకులు తల్లిదండ్రులు సన్మానించి వారిని ప్రశంసించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నవీన్, వెంకటయ్య, జ్యోతి, ఫాతిమా, తదితర అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులైన కేశవరావు, దేవేందర్, దయాకర్ నాగలక్ష్మి , శ్రీమతి, సునీత, హుస్సేన్, వాసుదేవ్, సత్యం తదితరులు విద్యార్థులు పాల్గొన్నారు.









Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967